అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి

1

గురువారం 11 మే 2022



ఘనంగా శ్రీలక్ష్మీనర్సింహస్వామి నిత్యకల్యాణం

నవతెలంగాణ-మఠంపల్లి



శ్రీ లక్ష్మీనర్సింహాస్వామి నిత్యకల్యాణం బుధవారం దేవాలయ అర్చకులు తూమాట రామాచార్యులు, పద్మనాభాచార్యులు, లక్ష్మీనరసింహా మూర్తి, ఆంజినే యచార్యులు ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరు విజయ్‌కుమార్, కార్యనిర్వహణాధికారి సిరికొండ నవీన్, అర్చకులు,భక్తులు పాల్గొన్నారు.

ఉష్ణోగ్రతలు

	గరిష్ఠ	కనిష్ఠ
నల్లగొండ	41.0	24.0
సూర్యాపేట	41.2	26.8
యాదాద్రిభువనగిరి	40.2	23.8

పోరాడండి.. సాధించండి.. ప్రజల్లో భాగస్వామ్యం కండి

- మీకోసం ముఖ్యమంత్రికి లేఖ రాస్తా
- సమ్మె అణచివేత అంబేద్కర్ స్ఫూర్తికి విరుద్ధం
- ఎల్లవేళలా అందుబాటులో ఉంటా
- తెలంగాణ ఏర్పడ్డాక జేపీసీ ఏర్పడలేదు
- ఎన్జీవోలు జేపీఎస్‌ల వెన్నంటే ఉండాలి
- ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి



నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

జూనియర్, ఔట్సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులు ఉద్యోగాల క్రమబద్ధీకరణ కోసం చేస్తున్న సమ్మె న్యాయబద్ధమైనది.. ఉద్యోగాల క్రమబద్ధీకరణ జరిగే వరకు పోరాడి, సాధించి ప్రజల్లో భాగస్వామ్యం కావాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. ఉద్యోగాల క్రమబద్ధీకరణ కోసం జేపీఎస్‌లు జిల్లా కలెక్టరేట్ ఎదుట చేస్తున్న సమ్మె బుధవారానికి 13వ రోజుకు చేరుకుంది. ఈ సమ్మెకు ఆయన తన సంపూర్ణ మద్దతును తెలియజేస్తూ ఎల్లవేళలా అందుబాటులో వెన్నంటి ఉంటానని హామీఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడారు. సమ్మె చేసే హక్కు లేదు. మీరు ఉద్యోగంలో వెంటనే చేరాలని అల్టిమేటం జారీ చేయడం సరైనది కాదన్నారు. సమ్మె ప్రజాస్వామిక, రాజ్యాంగ ప్రాథమిక హక్కు. సమ్మెలపై ముఖ్యమంత్రి కేసీఆర్ అణచివేత ధోరణి విడనాడాలన్నారు. అంబేద్కర్ స్ఫూర్తితో పాలన చేస్తూ ఉన్నామని చెబుతూ అంబేద్కర్ రాజ్యాంగ స్ఫూర్తితో దక్కిన సమ్మెహక్కులను అణిచివేత విధానాన్ని అనుసరించడం సరైనది కాదన్నారు. పంచాయతీరాజ్‌శాఖ మంత్రి, మంత్రిమండలిలో భాగస్వామి పూర్తి నిర్ణయం తీసుకునే హక్కు ఉందని తెలిపారు. అది లేకపోతే నేరుగా ముఖ్యమంత్రి దగ్గరికి వెళ్లి జేపీఎస్‌లతో రాయించుకున్న మూడేళ్ల వెట్టి చాకిరి ఒప్పందం పూర్తయిందని, నాలుగవ ఏడుకు మళ్లీ కాగితం ఇచ్చినం అది కూడా పూర్తయిందని, ఇంకా ఎంతకాలం వెట్టి చాకిరీ చేపిస్తాం అనుమతి ఇచ్చి ఉత్తర్వులు జారీ చేపించాలని మంత్రిని డిమాండ్ చేశారు. ఎంతో ఒత్తిడితో సమయానికి మించి పనిచేస్తున్న జేపీఎస్‌లను రెగ్యులర్ చేయకపోవడం విచారకరమన్నారు. సంబంధిత శాఖ మంత్రి అల్టిమేటం జారీ చేసిన ధైర్యంగా సమ్మె చేస్తున్న పంచాయతీ కార్యదర్శులకు తన సంపూర్ణ మద్దతు ఉంటుందని, ఎల్లవేళలా అందుబాటులో వెన్నంటే ఉంటానని తెలిపారు. ఉద్యోగాలను క్రమబద్ధీకరిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వటమే సమ్మెకు పరిష్కారమని పేర్కొన్నారు.

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగాక కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ విధానం ఉండదని ముఖ్యమంత్రి చెప్పినట్లు గుర్తు చేశారు. జరిగే ప్రతి బడ్జెట్ సమావేశంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మూడు లక్షల మంది కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని తాను డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఏది సాధించాలన్న పోరాటమే శరణ్యం.. ఆరాటం చేస్తే ఏది రాదని కొద్దిమందికే న్యాయం జరుగుతుందని, చరిత్రలో పోరాటం ద్వారానే అందరికీ న్యాయం జరిగిందని తెలిపారు. ఎన్జీవోలు జేపీఎస్ లకు తన సంపూర్ణ మద్దతును తెలియజేస్తూ వెన్నంటే ఉండాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఏర్పాటు జరిగాక వ్యక్తులతో తప్ప జేపీసీ ఏర్పడలేదని ఆరోపించారు. ఉద్యోగాలు క్రమబద్ధీకరణ జరిగే వరకు పోరాటం కొనసాగించాలని జేపీఎస్‌లకు పిలుపునిచ్చారు. రాబోయే కాలంలో జరగబోయే ప్రతి పోరాటానికి జూనియర్ పంచాయతీ కార్యదర్శులు నాయకత్వం వహించాలన్నారు.

యూటీఎఫ్ మద్దతు...

జేపీఎస్‌లు చేస్తున్న సమ్మెకు టీఎస్ యూటీఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సంపూర్ణ మద్దతును తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎడ్ల సైదులు, ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ళ వెంకటేశం, జిల్లా కార్యదర్శి నడపరాజు వెంకన్న, ఆడిట్ కమిటీ కన్వీనర్ మురళి, మండల బాధ్యులు కే.సైదులు తదితరులు పాల్గొన్నారు.

ఇమామ్ ఖాన్ సేవలు చిరస్మరణీయం

- మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

ఆర్టీసీ మాజీ ఉద్యోగి, సీపీఐ(ఎం), సీఐటీయూ మాజీ నాయకులు ఇమామ్ ఖాన్ సేవలు చిరస్మరణీయం అని మాజీ ఎమ్మెల్యే, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి పేర్కొన్నారు. ఇమామ్ ఖాన్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం సాయంత్రం మృతి చెందారు. బుధవారం ఇమామ్ ఖాన్ మృతదేహానికి సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డితో కలిసి పూలమాలలు వేసి పార్టీ జెండాను కప్పి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ ఉద్యోగిగా పనిచేస్తున్న క్రమంలో ఇమామ్ ఖాన్ తోటి ఉద్యోగులకు కష్టసుఖాల్లో అండగా ఉండేవారని కొనియాడారు. సీఐటీయూ నాయకులుగా ఆయన సేవలు అభినందనీయం కొనియాడారు. ఇమామ్ ఖాన్ తుది శ్వాస విడిచే వరకు సీపీఐ(ఎం) అభివృద్ధికి అండగా నిలిచారన్నారు. నార్కట్‌పల్లి మండల కేంద్రంలో పార్టీ కార్యాలయం భవన నిర్మాణానికి ఇమామ్ ఖాన్ సేవలందించారని పేర్కొన్నారు. నేటి యువత ఇమామ్‌ఖాన్ సేవలు గుర్తించి ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ హాశం, ఎండీ.సలీం, జిల్లా కమిటీ సభ్యులు ఎస్ఆర్. వెంకటేశ్వర్లు, పుచ్చకాయల నర్సిరెడ్డి, మండల కార్యదర్శి చెరుకు పెద్దులు, మాజీ మండల కార్యదర్శి గాలి నరసింహ, మండల కమిటీ సభ్యులు చింతపల్లి బయన్న, కొప్పు శ్రవణ్, దండు రవి, ఆమనగంటి నరేష్, అర్థం శ్రీను, మంద గోపాల్, ఎస్కే.నన్నేసాబ్, ఆమనగంటి వెంకన్న, యూసుఫ్, మొహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

జేపీఎస్‌ల సమస్యలను వెంటనే పరిష్కరించాలి



- మంత్రిని కలిసిన మాజీ ఎమ్మెల్యే జూలకంటి, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సుధాకర్‌రెడ్డి

నల్లగొండ:జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమస్యలను పరిష్కరించి సమ్మె విరమణ పరిచేయాలని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం ఆయన సీపీఐ(ఎం) నల్లగొండ జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దుతున్న గ్రామపంచాయతీ కార్యదర్శులు వెంటనే క్రమ భర్తీకరించాలని కోరారు. 2019 ఏప్రిల్ నుండి వివిధ గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్నారని నోటిఫికేషన్ ప్రకారం వీరి ప్రోహిబియేషన్ కాలం గత 2022 ఏప్రిల్ నాటికి పూర్తి అయిందని పేర్కొన్నారు. అయినా మరొక సంవత్సరం గడువు పెంచినప్పటికీ ఆ గడువు కూడా 11 ఏప్రిల్ 2023తో పూర్తయిందని తెలిపారు. ఇప్పటికైనా వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కారం చేయాలని కోరారు.

వ్యవసాయ కూలీల ఉద్యమ సూరీడు అంజన్న

- ఉద్యమాలకు ఊపిరి పోసిన అంజన్న
- చౌటుప్పల్‌లో సీపీఐ(ఎం) బలోపేతానికి కీలకపాత్ర
- కడవరకు పేదల కోసమే పోరాటం



నవతెలంగాణ-చౌటుప్పల్

ఉద్యమాలకు పురిటిగడ్డ కమ్యూనిస్టుల కంచుకోట పంతంగిలో జన్మించిన అంజన్న వ్యవసాయ కూలీలకు ఉద్యమ సూర్యునిగా నిలిచి అమరుడై ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచాడు.చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామంలో రొడ్డ సాయన్న-లక్ష్మమ్మ దంపతులకు 1959 అక్టోబర్ 29న నాల్గో సంతానం చిన్న కుమారుడు అంజన్న జన్మించాడు. తండ్రి సాయన్న నిరుపేద దళిత కుటుంబానికి చెందిన వ్యక్తి. సాయన్న సైతం పేద ప్రజల కోసం భూస్వాములు, పెత్తందారులకు వ్యతిరేకంగా నిర్వహించిన పోరాటాల్లో చురుకుగా పాల్గొనేవాడు. చిన్నకుమారుడైన అంజయ్య పెద్ద సోదరుడు లక్ష్మీపతి ఆనాటి అమరజీవి కామ్రేడ్ కందాల రంగారెడ్డి నాయకత్వంలో పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాల్లో పాల్గొన్నారు. అంజన్నను ఉన్నత విద్యావంతున్ని చేయాలనే ఆశయంతో ఎంతో కష్టనష్టాలకోర్చి నల్లగొండలోని హాస్టల్‌లోనే ఉంటూ ఎస్ఎస్‌సీ, ఐటీఐ వరకు అంజన్నను చదివించాడు. విద్యార్థి దశలో ఉన్నప్పుడే విద్యార్థి ఉద్యమాలకు ఆకర్షితుడయ్యాడు. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం అనేక పోరాటాలు నిర్వహించారు. ఐటీఐ పూర్తికాగానే హైదరాబాద్‌లోని ఓ ప్రయివేట్ పరిశ్రమలో ఉద్యోగిగా చేరాడు. కొన్ని సంవత్సరాలు పనిచేశాడు. కానీ అతని మనసు పేద ప్రజలకు జరుగుతున్న అన్యాయంపై ఉండేది. 1982 సంవత్సరంలో రాములమ్మతో వివాహం జరిగింది. అంజయ్యకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. 1987లో ఉద్యోగాన్ని వదిలివేసి గ్రామానికి వచ్చాడు. అప్పటి నుండే ప్రజా ఉద్యమాలే ఊపిరిగా పనిచేశారు. 1992 నుండి 1995 వరకు ఎస్.లింగోటం సింగిల్‌విండో ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టాడు. దీంతో నిత్యం రైతులకు అందుబాటులోఉంటూ అనేక విధాలుగా రైతులకు ఆదుకున్నారు. వందలాది మంది రైతులకు రుణాలు అందించి రైతుల మన్ననలు పొంది, రైతు పక్షపాతిగా ప్రజల గుండెల్లో నిలిచిపోయారు. చౌటుప్పల్ మండల సీపీఐ(ఎం) కార్యదర్శిగా 2000 సంవత్సరం నుండి 2011 వరకు మూడు పర్యాయాలు ఏకధాటిగా పనిచేశారు. ఈ ప్రాంతంలో సీపీఐ(ఎం) బలోపేతం తనదైన ముద్ర వేశారు. కామ్రేడ్ కందాల రంగారెడ్డి స్మారక భవన నిర్మాణంలో ముఖ్య పాత్ర పోషించారు. కుటుంబంతో కార్యాలయంలోనే నివసిస్తూ 24 గంటలు కార్యకర్తలకు అంజన్న అందుబాటులో ఉండేవారు. కార్యకర్తలకు ఏ ఆపద వచ్చినా అంజన్న ఉంటాడనే ధైర్యం ఉండేది. రంగారెడ్డి హత్య అనంతరం జరిగిన గొడవల్లో అంజన్నను బాధ్యున్ని చేస్తూ కేసులు పెట్టారు. రెండుసార్లు జైలు జీవితం గడిపాడు. మొదటిసారి 23 రోజులు, రెండోసారి 15 రోజులు జైలులో ఉన్నాడు. సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యునిగా, వ్యవసాయ కార్మికసంఘం జిల్లా అధ్యక్షునిగా, రాష్ట్ర కమిటీ సభ్యునిగా పదవీ బాధ్యతలు చేపట్టారు. ముఖ్యంగా వ్యవసాయ, ఉపాధిహామీ కూలీలకు వెన్నుదన్నుగా నిలిచాడు. వ్యవసాయ కూలీలను ఏకం చేసి ఉద్యమాలకు ఊపిరిపోశాడు. అనారోగ్యాన్ని సైతం లెక్క చేయకుండా ప్రజల కోసం అంజన్న నిరంతరం తపించేవాడు. ఈ క్రమంలో సంగారెడ్డిలో జరిగిన తెలంగాణ వ్యవసాయ కార్మికసంఘం రాష్ట్ర విస్తృతస్థాయి సమావేశాలకు ఆయన హాజరయ్యాడు. సమావేశం రెండో రోజు గుండెపోటు రావడంతో సమావేశం ప్రాంగణంలోనే అంజన్న కుప్పకూలిపోయారు. ఆసుపత్రికి అంజన్నను తరలించగా 2022, మే 12న తుదిశ్వాస విడిచాడు. ఇప్పటికీ ఈ ప్రాంత ప్రజలు, వ్యవసాయ కూలీలు, గీత కార్మికుల గుండెల్లో అంజన్న చిరస్థాయిగా నిలిచిపోయారు. ఎర్రజెండాను ప్రాణంగా భావించే అంజన్న తన కుమార్తెలకు, కుమారునికి విప్లవ నాయకుల పేర్లు పెట్టాడు. కుమారుని పేరు భగత్‌సింగ్, కుమార్తెల పేర్లు స్వరాజ్యం, విప్లవజ్యోతి పేర్లు పెట్టుకొని ఎర్రజెండాపై మమకారం చాటాడు అంజన్న.

కూలీలకు రోజుకు రూ.600 ఇవ్వాలి



నవతెలంగాణ-మునగాల

ఉపాధిహామీ చట్టంలో క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న వ్యవసాయ కూలీలకు రోజుకు రూ.600 ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని తిమ్మారెడ్డి గూడెం గ్రామంలోని ఉపాధిపని ప్రదేశాన్ని సందర్శించి మాట్లాడారు. వ్యవసాయ కూలీల వలసలను నివారించేందుకు ఉపాధి హామీ చట్టం వచ్చిందన్నారు. ఈ చట్టం కింద అడిగిన ప్రతి ఒక్కరికీ పనులు కల్పించాలని డిమాండ్ చేశారు.మోడీ అధికారంలోకొచ్చిన 8 ఏండ్లలో ఈ చట్టాన్ని నిర్వీర్యం చేసి పేదలను కూలీ పనులకు దూరం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ చట్టం అమలులో అనేక అనేక లోపాలు ఉన్నాయని విమర్శించారు.పని ప్రదేశంలో సౌకర్యాలు అమలు చేయడంలో అధికార యంత్రాంగం విఫలమైందని విమర్శించారు.కూలీలకు పే స్లిప్పు ల ఆధారంగా వేతనం పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. వేసవిలో టెంట్లు, మంచినీటి సౌకర్యం, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని సూచించారు.ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సోమపంగు జానయ్య, జిల్లా కమిటీ సభ్యులు ఆరే రామకృష్ణా రెడ్డి, ఉపాధిమేట్లు, వ్యవసాయ కూలీలు పాల్గొన్నారు.

'పది'లోనూ బాలికలదే హవా



- బాలికల ఉత్తీర్ణత శాతం 90.5
- బాలుర ఉత్తీర్ణత శాతం 88.73
- నల్లగొండ జిల్లా ఉత్తీర్ణత శాతం 89.59
- రాష్ట్రస్థాయిలో జిల్లా 17వ స్థానం
- 39పాఠశాలల్లో నూరు శాతం ఉత్తీర్ణత
- యాదాద్రి భువనగిరి జిల్లా ఉత్తీర్ణత శాతం 80.97
- రాష్ట్రంలో సూర్యాపేట జిల్లాకు 15వ స్థానం

నవతెలంగాణ-నల్లగొండ

రాష్ట్ర ప్రభుత్వం బుధవారం విడుదలచేసిన పదో తరగతి పరీక్షా ఫలితాల్లో బాలికలు సత్తా చాటారు. బాలికలు 90.5శాతం ఉత్తీర్ణత సాధించారు. కాగా, మొత్తం 89.59శాతం ఉత్తీర్ణతతో జిల్లా రాష్ట్రస్థాయిలో 17వ స్థానంలో నిలిచింది. జిల్లాలో 480 ప్రభుత్వ, ప్రైవేటు, రెసిడెన్షియల్ పాఠశాలల నుంచి మొత్తం 19,236మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా, 17,234(89.59 శాతం)మంది ఉత్తీర్ణత సాధించారు. 2002మంది ఫెయిల్ అయ్యారు. 9886 మంది బాలురకు 8772 మంది (88.73శాతం) ఉత్తీర్ణులయ్యారు. పరీక్షలకు 9350 మంది బాలికలు హాజరు కాగా, 8462 మంది (9.5శాతం) మంది ఉత్తీర్ణులయ్యారు. జిల్లాలోని 39 పాఠశాలలు నూరుశాతం ఉత్తీర్ణత సాధించారు . కాగా, ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి, డీఈవో బొల్లారం బిక్షపతి అభినందించారు.

పదవ తరగతి ఫలితాలలో 26వ స్థానంలో యాదాద్రి జిల్లా....

13 నుంచి 26 కు పడిపోయిన ఉత్తీర్ణత శాతం....

భువనగిరి రూరల్:యాదాద్రి భువనగిరి జిల్లాలో పదవ తరగతి ఫలితాల్లో జిల్లా విద్యాశాఖ కార్యాలయం విడుదల చేసిన ఘనంకాల ప్రకారం 8973 మంది విద్యార్థులకు 7265 మంది ఉత్తీర్ణత సాధించగా 80. 97 శాతంగా ఉత్తీర్ణత శాతం నమోదయింది. కాగా 2021- 22 సంవత్సరంలో 9400 మంది విద్యార్థులకు 8799 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా 93.61 శాతంగా నమోదయింది. రాష్ట్రంలో జిల్లా 13వ స్థానంలో నిలిచింది. కాగా 13వ స్థానం నుంచి జిల్లా ఉత్తీర్ణత శాతం 26వ శాతానికి పడిపోవడం గమనార్హం. ఈ సంవత్సరం జిల్లాలో బాలుర్లు 4435 మందికి గాను 34 39 మంది ఉత్తీర్ణత సాధించి 77.54 శాతంగా నమోదయింది. బాలికలు 4538 మంది విద్యార్థులకు గాను 3826 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా 84.31 శాతంగా ఉత్తీర్ణత నమోదయింది. మొత్తంగా పరిశీలిస్తే ఉత్తీర్ణత శాతం 80.97 శాతంగా నమోదు కాగా , గత సంవత్సరం 13వ స్థానంలో ఉన్న జిల్లా 26వ స్థానానికి పడిపోవడం పై విద్యావేత్తల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థులకు స్మార్ట్ క్లాసులు, డిజిటల్ క్లాసులు, స్నాక్స్ అందిస్తూ విద్యార్థులకు పరీక్షల పట్ల భయం పోగొట్టి ఉత్తమ ఫలితాలు సాధించేలా పూర్తిస్థాయిలో కృషి చేయాల్సి ఉంది.

పది ఫలితాల్లో బాలికలదే పైచేయి

గతేడాది కంటే మెరుగైన స్థానం

జిల్లాకేంద్రంలో 47 మంది10 జీపీఏ సాధించిన జయ టాలెంట్‌స్కూల్

సూర్యాపేట:రాష్ట్ర విద్యాశాఖ బుధవారం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాలలో బాలికలదే పైచేయిగా నిలిచింది. గతంలో 16 వ స్థానానికి పరిమితం కాగా ఈ సంవత్సరం మాత్రం రాష్ట్రంలో 15 వ స్థానం సాధించి మెరుగైన ఫలితాలను సాధించింది. ఈ క్రమంలో పదో తరగతి పరీక్షా ఫలితాలలో జిల్లా 89.93శాతంఉత్తీర్ణత సాధించి రాష్ట్ర స్థాయిలో 15వ స్థానంలో నిలిచింది.జిల్లా వ్యాప్తంగా 10వ తరగతి పరీక్షలకు 12,190 మంది విద్యార్థులు హాజరు కాగా 10963 మంది ఉత్తీర్ణత సాధించారు.ఇందులోజిల్లాలో బాలురు 88.8 శాతం ,బాలికలు 91.14శాతం ఉత్తీర్ణత సాధించారు.పదవ తరగతి ఫలితాల్లో జిల్లాలో విద్యార్థులు సాధారణ ఉత్తీర్ణత శాతం సాధించారు.ఈ క్రమంలో జిల్లా కేంద్రంలో పలుపాఠశాలలో 10,10 జీపీఏ సాధించి విజయదుందుభి మోగించాయి.కాగా పట్టణంలోని జయ టాలెంట్ స్కూల్ కు చెందిన 47 మంది విద్యార్థులు 10/10 జి.పి.ఏ సాధించి రికార్డు సృష్టించారు.

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE AT: BHONGIR
E.P.No.22 OF 2019
IN
O.S.No.85 OF 2011

Between :-
M/s. PADMODAYA CHIT FUND PVT. LTD., BHONGIR,
.....Petitioner/Decree Holder
AND
1. G.Venkat Ramana Prasad,S/o. Soma shekar, aged about : 60 years, Occ: Retired Employee, R/O. H.No.1-3-20/3, Kisan Nagar, Bhongir, Yadadri - bhongir Dist.
.....Respondants/Judgement Debtors

Whereas the Decree Holder i.e, M/S. Padmodaya Chit Fund Pvt., Ltd., filed the E.P against all the Judgement Debtors for nonpayment of E.P amount of Rs.10,08,000/- U/S 32 of Chit Fund Act,1982 You are hereby required to appear before the Hon'ble Senior Civil Judge, at Bhongir in person or by Advocate duly on 23-06-2023 at 10:30 A.M, at Hon'ble Senior Civil Judge at Bhongir as to show cause why this appl ication should not be complied with that we may cause for to be done. And also take notice that in default of your appea rance is made on the above mentioned date and time and no counter is filed the case will be disposed off on its merits as exparte.

// By order of the Hon'ble Senior Civil Judge at Bhongir //

డాక్యుమెంట్ పోయినది

నేలంటి ఊర్మిళ భర్త: కోటయ్య, గ్రా॥ రాంనగర్, మిర్యాలగూడకు చెందిన డాక్యుమెంట్ నెం.1021 ఆఫ్ 1975 నెంబర్ గలది పోయినది. వెంకటాద్రిపాలెం నుండి ఇంటికి ఆటోలో వస్తుండగా పోయినది. దొరికినవారు ఈ క్రింది అడ్రస్‌కు అందజేయగలరు. నేలంటి ఊర్మిళ భర్త: కోటయ్య, ఇంటి.నెం. 6-448, రాంనగర్, మిర్యాలగూడ, నల్లగొండ జిల్లా. సెల్: 9394522884.

పదవ తరగతి మెమో పోయినది

నేను అనగా మాలోతు సంధ్య తండ్రి: నెహ్రూ, గ్రామం వెలిశాల సిద్ధి సముద్రం తండా తేది:08.05.2023 సోమవారం రోజున వెలిశాల నుండి తిరుమలగిరికి ఆటోలో ప్రయాణం చేస్తుండగా పదవ తరగతి మెమో పోయినది.ఎవరికైనా కనబడిన లేదా దొరికిన దయచేసి 9542927575 నెంబర్‌కు తెలియజేయగలరు.

పీహెచ్‌సీలో జరుగుతున్న పనులను పరిశీలించిన డీఎంహెచ్ఓ



నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మండలకేంద్రం ప్రాథమికఆరోగ్య కేంద్రంలో జరుగుతున్న పనులను బుధవారం డీఎంహెచ్ఓ కోటాచలం పరిశీలించారు.సబ్‌సెంటర్‌లో ం నిర్వహిస్తున్న వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్యరక్షణ కోసం నిధులు కేటాయించి అభివృద్ధి చేసిందన్నారు. 18నుండి 22 నుండి వారాల గర్భిణీ స్త్రీల లోపాలను గుర్తించి టీపా స్కానింగ్ ద్వారా లోపాలుగుర్తిస్తామన్నారు.ఆరోగ్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని ఆదేశించారు.ప్రభుత్వాస్పత్రుల్లో సహజకాన్పుల సంఖ్య పెంచాలని కోరారు .గర్భిణులకు,చిన్న పిల్లలకు సకాలంలో టీకాలు వేయించాలన్నారు. వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రతి గ్రామంలో ఓఆర్ఎస్‌డిపో ఏర్పాటు చేసి ప్యాకెట్స్ అందుబాటులో ఉంచాలని ఆరోగ్య సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మల్లెలవందన,సీహెచ్ఓ మాలోతు బిచ్చునాయక్, నర్సింహారెడ్డి, రమాదేవి, ఆశావర్కర్స్ పాల్గొన్నారు.

పేదలకు అండగా ఎర్రజెండా



నవతెలంగాణ-పాలకవీడు

పేదప్రజలకు ఎల్లప్పుడు ఎర్రజెండా అండగా ఉంటుందని సీపీఐ(ఎం) మండలకార్యదర్శి అనంత్‌ప్రకాష్ తెలిపారు.మండలంలోని మహంకాళి గూడెంలో సీపీఐ(ఎం), సీఐటీయూ ఆధ్వర్యంలో మేడే వారోత్సవాల్లో భాగంగా ఎర్రజెండాను ఎగురవేసి మాట్లాడారు.కార్మికులకు, కర్షకులకు, యువజన, మహిళా సమస్యలపై నిరంతరం పోరాడేది వామపక్షాలేనని తెలిపారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తూ 42 కార్మిక చట్టాలను నాలుగుకోడ్‌లుగా చేస్తూ కార్మికహక్కులను హరించి వేసిందన్నారు.అమెరికా దేశంలోని చికాగో నగరంలో కార్మికులు పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానమని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ ముశం నర్సింహ, డీవైఎఫ్ఐ మండల అధ్యక్షులు రమేష్, మాలవత్ నాగు, హుస్సేన్, విజయరాజు, చెన్నయ్య, అంకమరావు, సైదులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్‌లో రాష్ట్ర ప్రథమర్యాంకు సాధించిన విద్యార్థికి సన్మానం



నవతెలంగాణ-సూర్యాపేట

ఇంటర్ ఫస్టియర్‌లో రాష్ట్రంలో మొదటి ర్యాంకు సాధించిన సూర్యాపేటకు చెందిన ఏనుగు అభినవి, నందమూరి మేఘనలను బుధవారం జిల్లాకేంద్రంలోని హైదరాబాద్ కాకతీయ హైస్కూల్ యాజమాన్యం అభినందనలు తెలిపి సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కొండా సతీష్ మాట్లాడుతూ హైదరాబాద్ కాకతీయ హైస్కూల్‌లో నాలుగో తరగతి నుండి పదో తరగతి వరకు చదువుకున్న అభినవి ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో 468 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలోనే ప్రథమ స్థానం పొందడం మా పాఠశాలకే గర్వకారణమన్నారు.అలాగే నందమూరి మేఘన ఏడో తరగతి నుండి పదో తరగతి వరకు తమ పాఠశాలలోనే చదువుకొని రాష్ట్రస్థాయిలో 465 మార్కులు సాధించడం అభినందనీయమన్నారు. అలాగే పాఠశాలలో చదువుకున్న ఎనిమిది మంది విద్యార్థులు 450 మార్కులపైగా సాధించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు లక్ష్మణ్‌రావు, కృష్ణ, పూర్ణచందర్, గౌస్,జనార్దన్, మాధవి, అపర్ణ, శైలజ, విద్యార్థుల తల్లిదండ్రులు వీణ, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

పది ఫలితాల్లో జయ ప్రభంజనం

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని జయ పాఠశాల 10వ తరగతి పరీక్షలకు హాజరైన మొత్తం 20 మంది విద్యార్థులు నూటికి నూరు శాతం ఉత్తీర్ణులయ్యారని ఆ పాఠశాల హెచ్ఎం చిలువేరు వేణు బుధవారం తెలిపారు.ఫలితాల్లో ముగ్గురు విద్యార్థులకు 9.8 సిజీపిఏ, ఇద్దరు విద్యార్థులకు 9.7 సిజీపిఏ, ఇద్దరు విద్యార్థులకు 9.5 సిజీపిఏ తో మొత్తం 14 మంది విద్యార్థులు 9 లేదా అంతకంటే ఎక్కువ సిజీపిఏ సాధించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిలువేరు వేణు తెలిపారు.ప్రతిభను కనబరచిన విద్యార్థినీ విద్యార్థులను, కృషి చేసిన అధ్యాపక బృందాని , సహకారం అందించిన తల్లిదండ్రులను పాఠశాల కరస్పాండెంట్ జయవేణుగోపాల్, డైరెక్టర్లు బింగి, జ్యోతి, జిల్లా, పద్మఅభినందించారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ



"ఎస్ఆర్" కు జిల్లాస్థాయి ఫస్ట్ ర్యాంకు



నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

పదవ తరగతి స్టేట్ బోర్డు బుధవారం విడుదల చేసిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ఎస్ఆర్ నల్లగొండ బ్రాంచ్ విద్యార్థులు విజయ దుందుబి మోగించారు. జీపీఏ 10కి 10 వచ్చిన విద్యార్థులు 9 మంది ఉన్నారు. విద్యార్థులు టీ. సాత్విక, ఎస్. నేహా, కే.శ్రేయ, సుశీల్, సంతోష్, లీలా, జాహ్నవి, మేఘన, అదితి ఉత్తమ జీపీఏ సాధించారు. 9.8 ఐదుగురు విద్యార్థులు, 9.7 నలుగురు,9.5 ఐదుగురు, 9.3 ఆరుగురు, 9.2 ఏడుగురు, 9.0 నలుగురు, 9.0 జీపీఏ 40 మంది విద్యార్థులు సాధించి సత్తాచాటారు. ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను ఎస్ఆర్ విద్యా సంస్థల చైర్మెన్ ఎనగందుల వరదారెడ్డి, డైరెక్టర్ సంతోష్‌రెడ్డి, నల్లగొండ జోనల్ ఇన్‌చార్జి శ్రీనివాస్‌రెడ్డి, ప్రిన్సిపాల్ అరుణ్‌కుమార్, ఏఓ సరితారెడ్డితో పాటు అధ్యాపక బృందం అభినందనలు తెలిపారు.

పదవ తరగతిలో న్యూ విజన్ విద్యార్థులు ఫస్ట్

నవతెలంగాణ-నకిరేకల్



2023 పదవ తరగతి ఫలితాల్లో నకిరేకల్ పట్టణంలో స్థానిక న్యూ విజన్ పాఠశాలకు చెందిన ఆర్ .అంజలి 10/10 జీపీఏ సాధించి నకిరేకల్ టౌన్ ఫస్ట్ ర్యాంక్ సాధించిందని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బీ. అశోక్ కుమార్ తెలిపారు. అదే విధంగా ధృవితరెడ్డి 9.8 జీపిఏ, మరో 25 మంది విద్యార్థులకు 9 కి పైగా జీపిఏ సాధించినట్లు తెలిపారు. తమ పాఠశాలలోని మొత్తం 46 మంది విద్యార్థులకు గాను 46 మంది విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణత సాధించారని వివరించారు. నకిరేకల్ టౌన్ ఫస్ట్ సాధించడం ద్వారా అకాడమిక్ , ఫౌండేషన్ లో తామే నెంబర్ వన్ అని మరోసారి న్యూ విజన్ విద్యార్థులు, యాజమాన్యం, ఉపాధ్యాయులు నిరూపించారని తెలిపారు.

పునరావాస చర్యలు వేగవంతం చేయాలి

•జిల్లా కలెక్టర్ టీ. వినయ్ కృష్ణారెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



జిల్లాలో చేపట్టిన నీటి పారుదల ప్రాజెక్టులు, లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలకు సంబంధించి భూ సేకరణ, నష్ట పరిహారం చెల్లింపు, ఆర్ అండ్ ఆర్ కింద పునరావాస చర్యలు వేగ వంతం చేయాలని జిల్లా కలెక్టర్ టీ.వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డిండి ఎత్తి పోతల పథకం కింద చేపట్టిన రిజర్వాయర్‌ల నిర్మాణ భూ నిర్వాసితులు, ఏ.యం.ఆర్.పి.ప్రాజెక్టుల సంబందించి భూసేకరణ, నిర్వాసితులకు చెల్లింపు, పునరావాస చర్యలు ప్రగతిపై అదనపు కలెక్టర్ భాస్కర్‌రావుతో కలిసి భూ సేకరణ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్‌లు, ఇరి గేషన్, రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించి ప్రాజెక్టుల వారీగా సమీక్షించారు. డిండి ఎత్తి పోతల పథకం కింద నిర్మాణం చేస్తున్న సింగరాజుపల్లి, గొట్టి ముక్కల, కిష్ట రాయినిపల్లి, శివన్న గూడెం, చింతపల్లి బ్యాలెన్సింగ్ రి,డిండి మెయిన్ కెనాల్, ఏఎంఆర్‌పీ కింద ఉదయ సముద్రం లిఫ్ట్ ఇరిగేషన్, డిండి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్, పెండ్లి పాకల రిజర్వాయర్ నిర్వాసితులకు భూ సేకరణ నష్ట పరిహారం చెల్లింపు, అయిటి పాముల లిఫ్ట్ ఇరిగేషన్ పనులు పెద్ద గట్టు, కంభాల పల్లి, పోగిళ్ల లిఫ్ట్ ఇరిగేషన్ పనుల పై సమీక్షించారు. కిష్ట రాయినిపల్లి రిజర్వాయర్ కింద ముంపుకు గురయ్యే నాంపల్లి మండలం లక్ష్మణ పురం, చింతపల్లి మండలం ఈదుల గండి గ్రామాల నిర్వాసితులకు చింతపల్లి భూ కేటాయింపు చేసి అర్ అండ్ ఆర్ పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. శివన్న గూడెం రిజర్వాయర్ నిర్వాసిత గ్రామాలకు సంబందించి పునరావాస ప్రక్రియ పై కూడా కలెక్టర్ సమీక్షించారు. అయిటి పాముల కెనాల్ పనులకు మార్కింగ్ పూర్తి చేసి పనులు మొదలు పెట్టినట్లు అధికారులు తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు, ఎల్‌ఏ, అర్ అండ్ అర్ యూనిట్ 1 ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ రోహిత్ సింగ్, దేవర కొండ ఆర్‌డీఓ గోపి రాంనాయక్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఉపాధికూలీల సమస్యలను పరిష్కరించాలి

•వ్యకాస జిల్లా ప్రధాన కార్యదర్శి నారీ ఐలయ్య

నవతెలంగాణ-నల్లగొండ

ఉపాధి హామీలో పనిచేసిన కార్మికులకు సంవత్సరాల తరబడి వేతనాలు రాకపోవడం వలన ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నారీ ఐలయ్య తెలిపారు. బుధవారం తిప్పర్తి మండలంలోని మామిడాల, గోదావరి గూడెం గ్రామాలలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్మికులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ డబ్బులను బడ్జెట్‌లో కుదించడం మూలంగా చేసిన పనులకు సంవత్సరాల తరబడి వేతనాలు రావడం లేదని వెంటనే వేతన బకాయిలు చెల్లించాలని మోడీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రోజురోజుకు నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరగడం వలన వ్యవసాయ పేదలపై ఆర్థిక బారాలు పడుతున్నాయని, దీని మూలంగా పేదల బ్రతుకులు గడవడం ఇబ్బందిగా మారిపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఉపాధి కార్మికుల దిన కూలి 600 రూపాయలకు పెంచాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీలు పనిచేస్తున్న కార్మికులకు ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారంగా 272 రూపాయలు ఎక్కడ కూడా పడడం లేదని 100 రూపాయలకు మించి రావడం లేదని తెలిపారు. కనీస సౌకర్యాలు



కల్పించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. కొత్తగా రెండు పూటలా పనిచేయాలని అలాగే రెండుసార్లు ఫోటోలు తీయాలని విధానం తీసుకురావడం మూలంగా ఎక్కువసేపు పని అయిపోయిన అడవుల్లోనే గడపాల్సిన పరిస్థితి ఏర్పడిందని దీని ఫలితంగా కూలీలు ఎండలో ఇబ్బందులు పడుతున్నారని వెంటనే ఈ విధానం తీసివేయాలని డిమాండ్ చేశారు. ఉపాధిని కార్మికులకు దూరం చేయాలని ఉద్దేశంతోటే కేంద్ర ప్రభుత్వం కొత్త కొత్త విధానాలు తీసుకొచ్చి కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే పెండింగులో ఉన్న బకాయిలు చెల్లించకపోతే ప్రభుత్వ కార్యాలయాలను ముట్టడిస్తామని ప్రజాప్రతినిధులను ఎక్కడికక్కడ నిలేసి పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు మన్నే బిక్షం, గండమల్ల రాములు, ఫీల్డ్ అసిస్టెంట్ బుల్లెద్దు పరశు రాములు, శ్రీనివాసు, వ్యవసాయ కార్మిక సంఘం సంఘం మామిడాల గ్రామ అధ్యక్షులు గజ్జి లింగయ్య, కార్యదర్శి కల్లేపల్లి మాధవి, గోదావరి గూడెం గ్రామ అధ్యక్షులు గోదా రవీందర్ రెడ్డి, కార్యదర్శి నేలపట్ల మంగమ్మ, సంఘ నాయకులు కోడల సైదుబాబు, మునుగోడు లక్ష్మి, వైద్యపు రమేష్, సావిత్రమ్మ, బంటు సైదులు, దాచే బిక్షం, శ్రీనివాస్ రెడ్డి, బంగారక్క కవిత, బొల్లెద్దు నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎంవీఆర్ విజయకేతనం



నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

జిల్లా కేంద్రంలోని ఎంవీఆర్ విద్యాసంస్థల విద్యార్థులు పది పరీక్షలలో ఉత్తమ జిపిఎస్ సాధించి విజయ కేతనం ఎగరవేశారు. పాఠశాల విద్యార్థులు బి. సంపత్, బి. రేణు శ్రీ, కే. ఉజ్వల లు 10 జీపీఏ సాధించి సత్తా చాటారు. అదేవిధంగా 9 జిపిఎస్ సాధించిన విద్యార్థులు 46 మంది విద్యార్థులకు పైగా ఉన్నారు. తమ పాఠశాలలోని విద్యార్థులు 100 ఉత్తీర్ణత సాధించినట్లు విద్యాసంస్థల చైర్మన్ కొలనుపాక రవికుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ జీపీఏను సాధించిన విద్యార్థులను అభినందించారు.

ఏకలవ్య అగ్రస్థానం



నవతెలంగాణ-నల్లగొండ

రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ప్రకటించిన ఎస్ఎస్‌సీ 2022-23 ఫలితాలలో ఏకలవ్య స్కూల్‌కు చెందిన ఆరుగురు విద్యార్థులు 10/10 జిపిఏ సాధించి అగ్రస్థానంలో నిలిచారు. అదే విధంగా 9.8 జిపిఏ 20 మంది విద్యార్థులు, 9.7 జిపిఏ 13 మంది, 9.5 జిపిఏ 9 మంది, 9.3 జిపిఏ 12 మంది, 1925 మంది, 9.0 జిపిఏ 13 మంది విద్యార్థులు సాధించి నల్లగొండ పట్టణంలో ఏకలవ్య స్కూల్‌ను అగ్రగామిగా నిలిచింది. ఉత్తమ గ్రేడ్లు సాధించిన విద్యార్థులను, తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను బోధనేతర సిబ్బందిని పాఠాల చైర్మెన్ అలుగుబెల్లి కరుణాకర్‌రెడ్డి, మారం శ్రీనివాస్‌రెడ్డి అభినందించారు.

లిటిల్ ఫ్లవర్ విద్యార్థుల విజయ డాంకా

నవతెలంగాణ-మిర్యాలగూడ



పదో తరగతి పరీక్ష ఫలితాల్లో స్థానిక హౌసింగ్ బోర్డులోని లిటిల్ ఫ్లవర్ స్కూల్ విద్యార్థులు విజయ ఢంకా మోగించారు. నూరు శాతం ఉత్తీర్ణతతో పట్టణంలోనే ప్రథమ స్థానం పొందారు. డీ. సాయి ప్రదీప 10 జీపీఏ, పి. లక్ష్మీ చక్ర అఖిల 9.8, జీ. సంజన రాజ్, 9.7, ఏ. సత్యప్రియ, 9.5, ఏ. ప్రతీక, వి. వెన్నెల, చీదళ్ళ ఫణి కుమార్, జి. సాత్విక్‌లు అత్యుత్తమ ఫలితాలు సాధించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.కె జయరాజన్ తెలిపారు. విస్తృత మైన ప్రణాళికతో, బోధనా సిబ్బంది సహకారం తో మొదటి నుండి అవిశ్రాంతంగా శ్రమించడం వలన ఈ ఫలితాలు దక్కినట్లు పేర్కొన్నారు. విద్యార్థులు అందరూ బాగా చదివి నూరు శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఆయనతోపాటు ఉపాధ్యాయులు వెంకట్ రెడ్డి, అబ్దుల్ ఖలిం, వినోద్ చంద్రన్,వై. ప్రసాద్, జి. రాంబాబు, ఎం. అనిల్ కుమార్, ఎం. నవీన్ కుమార్, ఎండీ. జహంగీర్, ఎండీ. అజహరుద్దీన్, రమేష్, మధు నాయర్, రవి కుమార్, ఉదయ్ కిరణ్‌లు అభినందించారు.

పది ఫలితాలలో ఎస్పీఆర్ విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-నకిరేకల్



పదవ తరగతి పరీక్ష ఫలితాలలో ఎస్పిఆర్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారని పాఠశాల కరస్పాండెంట్ బి కన్నయ్య గౌడ్ తెలిపారు. పాఠశాల చెందిన కొండ సాయి ఉదితి 9.8 జీపీఏ,జీ. శివమణి, సిహెచ్ .లోకేష్, కే.గోపీనాథ్, ఎం.వినూత్న, ఎస్.శ్రీ సాయి ఉజ్వల్, టీ.లాస్య, ఏ .సాయి రిషిత్, కే.సుచిర్ రెడ్డి 9.5 జిపిఏ సాధించారని తెలిపారు. మరో 23 మంది విద్యార్థులు 9 జిపిఏ సాధించారని తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను పాఠశాల చైర్మన్ అలుగుబిల్లి కరుణాకర్ రెడ్డి, విజినరీ శ్రీపతి రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ సుందరి శివరామకృష్ణ, ఉపాధ్యాయులు అభినందించారు.


సందీప్ విద్యార్థుల ప్రభంజనం

నవతెలంగాణ-నల్లగొండ



నల్లగొండ పట్టణంలోని దేవరకొండ రోడ్డులో గల సందీప్ పాఠశాల విద్యార్థులు రాష్ట్ర ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాలలో ప్రభంజనం సృష్టించారు. పదవ తరగతి ఫలితాలలో వీ. శివమణి, డీ.మణికంద 10/10 జిపిఏ సాధించారు. జిపిఏ9.0 పైన 22 మంది విద్యార్థులు విద్యార్థులు సాధించారు. 54/35 విద్యార్థులు పది ఫలితాలలో నల్గొండ పట్టణంలో సాందీష్ స్కూల్ ఉత్తమ ప్రతిభ కనబరిచింది. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను, వారికి ఉపాధ్యాయులను సాందీప్ పాఠశాల కరస్పాండె గానూతుల సత్యనారాయణరెడ్డి అభినందించారు.

పదిలో 'ఎస్పీఆర్' ప్రభంజనం



నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

తెలంగాణ ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన పదవ తరగతి పరీక్షల్లో నల్లగొండ పట్టణంలోని ఎస్ పి ఆర్ పాఠశాల విద్యార్థులు ప్రభంజనాన్ని సృష్టించారు. ఇద్దరు విద్యార్థులు రాచకొండ సహస్ర, గడగోని కావ్య శ్రీ లు 10 జీపీఎస్ సాధించి తమ సత్తా చాటారు. 9.8 10 మందికి, 9.7 14 మందికి, 9.5 9 మందికి, 9.3 5 మందికి 9.2 7 గురికి అదేవిధంగా 8 మంది విద్యార్థులు 9 జిపిఎస్ సాధించారు. 9 జిపిఏకి పైగా 55 మంది విద్యార్థులు సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఎన్. రామ్ రెడ్డి, పాఠశాల చైర్మన్ డాక్టర్. హిమవంత్ రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్లు కే. వరప్రసాద్ ఎం. ఆంథోనీ లు ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించారు.

మొదటి బ్యాచ్‌లోనే లోటస్ విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-మిర్యాలగూడ



పదో తరగతి ఫలితాల్లో పట్టణంలోని వాసవి నగర్‌లో ఉన్న లోటస్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. పాఠశాలకు చెందిన కే.సంజన రెడ్డి 10/10 జిపిఎస్ సాధించారు. నలుగురు విద్యార్థులు 9.8 జీపీఏ, ఒక్కరు 9.7 జీపీఏ, 9.5 జీపీఏ మరో ఇద్దరు తోపాటు అనేకమంది విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారని చైర్మెన్ బొడ్డుపల్లి వరప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటి బ్యాచ్‌లోనే విద్యార్థులు ప్రతిభ కనబరిచారని తెలిపారు. కేవలం మంచి విద్యను అందించాలనే ఉద్దేశంతో లోటస్ స్కూల్ స్థాపించామని, మంచి విద్యను బోధించటంలో అనుభవం ఉన్న ఉపాధ్యాయులను ఏర్పాటుచేసి విద్యార్థుల భవిష్యత్తుకు పునాదులు వేయడంలో తన వంతు సహకారం చేశానన్నారు.

10 ఫలితాల్లో ప్రేరణ హంగామా



నవతెలంగాణ-నల్లగొండ

2022-23 ఎస్ఎస్సీ ఫలితాల్లో నల్లగొండ పట్టణంలోని దేవరకొండ రోడ్డు ప్రేరణ స్కూల్ విద్యార్థులు 10 జీపీఏ కే.మనస్విని, స్టేట్ సెకండ్ 9.8 జీపీఏ సమీరా, సిహెచ్. మనస్విని, ఆర్.నాగ తేజ, పీ.శ్రావ్యశ్రీ, 9 పైన 44 మంది విద్యార్థులు అత్యధిక జీపీఏలు సాధించి 10 ఫలితాల్లో విజయకేతనం ఎగరవేసింది. అత్యుత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను, ఉపాధ్యాయులను పాఠశాల కరస్పాండెంట్ ఏ.విష్ణువర్ధన్ రెడ్డి అభినందించారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు, విద్యార్థులను అభినందించారు.

పది ఫలితాల్లో నార్కట్‌పల్లి ప్రభంజనం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



పదవ తరగతి ఫలితాల్లో నార్కట్‌పల్లి మండల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. బుధవారం విడుదలైన ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలలో 90.63 శాతం ఉత్తీర్ణత సాధించారనీ మండల విద్యాధికారి కు కూట్ల నరసింహ పేర్కొన్నారు. నార్కట్ పల్లి మండలంలో 2022-23 విద్యా సంవత్సరంలో 10వ తరగతి పరీక్షలకు ప్రభుత్వ పాఠశాలల నుండి 186 బాలురు 145 బాలికలు మొత్తం 331 విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 168 బాలురు 132 బాలికలు మొత్తం 300 మంది విద్యార్థులు ఉత్తీర్ణైనారు ఇందులో ప్రభుత్వ పాఠశాలలో 90.63 శాతం ఉత్తీర్ణత సాధించారు. అత్యధిక జీపీఏ 9.5 ఇద్దరు విద్యార్థులు సాధించారు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నెమ్మాని, విద్యార్థి బి.మనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నార్కట్‌పల్లి విద్యార్థిని జి.అక్షయ ఉన్నారు. ప్రైవేటు పాఠశాలలో 96 బాలురు 70 బాలికలు మొత్తం 166 విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 88 బాలురు 69 బాలికలు మొత్తం 157 మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనారు. ప్రైవేట్ పాఠశాలలో94.58శాతం ఉత్తీర్ణత సాధించారు. ఇందులో 9.8 జీపీఏ ఏ.తేజస్విని ఎస్‌పీఆర్ పాఠశాల విద్యార్థిని సాధించారు. మండలంలో మొత్తం 282 బాలురు 215 బాలికలు మొత్తం 497 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 256 బాలురు 201 బాలికలు మొత్తం 457 మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనారు మండలం మొత్తం 91.95శాతం ఉత్తీర్ణత సాధించారు. ప్రభుత్వ పాఠశాలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అక్కినపల్లి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బి వెల్లంల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తొండలవాయి పాఠశాలలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించాయని ఆయన పేర్కొన్నారు.

పది ఫలితాల్లో ఎస్పీఆర్ ప్రభంజనం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ప్రకటించిన పదవ తరగతి ఫలితాల్లో నార్కట్‌పల్లి మండల కేంద్రంలో ఉన్న ఎస్పీఆర్ 100శాతం ఫలితాలతో 9.8 జిపిఏతో ప్రభంజనం సృష్టించింది. పదో తరగతి ఫలితాల్లో మండలంలోనే ఆ పాఠశాల విద్యార్థిని అద్దంకి తేజస్వేని 9.8 జీపీఏతో ప్రథమ స్థానంలో నిలిచింది. అదేవిధంగా అదే పాఠశాలకు చెందిన పల్లె ఉదయ్ సాయి 9.7 జిపిఏతో మండల స్థాయిలో రెండవ స్థానాన్ని సాధించారని ఆ పాఠశాల ప్రిన్సిపల్ కే. శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. పాఠశాల విద్యార్థులు100శాతం ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. ఉత్తమఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులను పాఠశాలచైర్మన్ ఏ. కరుణాకర్‌రెడ్డి, ఫౌండర్ శ్రీపతిరెడ్డి డైరక్టర్లు ఏ.విష్ణుమూర్తి, జి. ఉపేందర్‌రెడ్డి, జి.ఉమామహేశ్వర్ అధ్యాపక బృందం అభినందనలు తెలియచేశారు.



పదవ తరగతి పరీక్షల్లో అక్షర విద్యార్థుల ప్రభంజనం

నవతెలంగాణ-నల్లగొండ

నల్లగొండ పట్టణంలోని అక్షర హై స్కూల్ విద్యార్థులు 10/10 ఇద్దరు విద్యార్థులు, 9 పాయింట్స్ పైన సాధించిన 20 మంది విద్యార్థులు మార్కులతో 100 ఉత్తీర్ణత సాధించారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం బుధవారం అభినందించింది. తదనంతరం స్వీట్స్ తినిపించి, బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మెన్ కక్కిరేని లక్ష్మీనారాయణ, అకడమిక్ డైరెక్టర్ పోలోజు నాగేందర్ మాట్లాడుతూ ఇంత మంచి రిజల్ట్ వచ్చేందుకు కృషిచేసిన పాఠశాల ఉపాధ్యాయులకు, విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. అలాగే ఎస్ఎస్సి అనే కాకుండా పోటి పరీక్షల్లో కూడా ఐఐటీ, నీట్ వంటి జాతీయ పోటీ పరీక్షల్లో కూడా విద్యార్థులు ముందంజలో ఉన్నారని, నల్లగొండ విద్యారంగంలో ఒక అధ్యాయంగా అక్షర విద్యాసంస్థలు దూసుకుపోతున్నాయన్నారు. తమ మీద అపార నమ్మకంతో సహకరిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

వీఓఏల సమ్మెను పరిష్కరించాలి

•ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డికి సీఐటీయూ ఆధ్వర్యంలో వినతి

నవతెలంగాణ-నల్లగొండ



ఐకేపీ, వీఓఏల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం గత 24 రోజులుగా సమ్మె చేస్తున్న వారి సమస్యలు పరిష్కరించి సమ్మెను విరమింప చేయడానికి నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి జోక్యం చేసుకోవాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ కోరారు. సంఘం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు బుధవారం జిల్లా కేంద్రంలో నల్లగొండ ఎమ్మెల్యేకు ఆయన నివాసంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 18 వేల మంది ఐకేపీ, వీఓఏలు లక్షలాదిమంది మహిళలని సామాజిక ఆర్థిక రంగాల్లో ముందుకు తీసుకుపోవడంలో కీలకమైన పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. వీరికి రూ.3,900 వేతనం మాత్రమే ఇవ్వడం వలన పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలతో కుటుంబ పోషణ భారమై అర్ధాకలితో బతుకుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే కనీస వేతన చట్టం 1948 ప్రకారం 26 వేల కనీస వేతనం ఇవ్వాలని సమ్మె చేస్తున్నారని ప్రభుత్వం జోక్యం చేసుకొని సమ్మెను పరిష్కరించాలని కోరారు. ఐకేపీ, వీఓఏల డిమాండ్ లు పరిష్కారం అయ్యేంతవరకు సమ్మె కొనసాగుతుందని ప్రభుత్వం ఇంకా నిర్లక్ష్యం చేస్తే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, తిప్పర్తి, నల్లగొండ మండల కన్వీనర్లు భీమగాని గణేష్, పోలే సత్యనారాయణ, నాయకులు అద్దంకి నరసింహ, ఐకెపి వీవోఏ ఉద్యోగుల సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు ఎల్క కోటిరెడ్డి, లెంకల వసంత, నాయకులు మంత్రాల మంగమ్మ నాగరాజు, పీ.మల్లయ్య, రుమాన, సామ్రాజ్యం, సంధ్య రమణ, అనిత, నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థుల ప్రభంజనం

నవతెలంగాణ-మిర్యాలగూడ



శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. పదవ తరగతి ఫలితాల్లో 13 మంది 10 జీపీఏ సాధించి పట్టణంలోని అగ్రస్థామి సంస్థగా నిలిచారు. పాఠశాల చెందిన బి సంజయ్ కుమార్, బి. హాసిని, సిహెచ్ అక్షయ, జి వైష్ణవి, కే స్ఫూర్తి, ఎల్. పావని చౌహాన్, ఎండి ఆభేదా ఆయేషా, ఎన్ నిహారిక, పి. చందు శ్రీ సోహ, వి. సాయి తరుణ్ రెడ్డి, వి వైష్ణవి 10 జిపిఎస్ సాధించారని ఆ పాఠశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ శ్రీవిద్య తెలిపారు. వీరితో పాటు 18 మంది 9.8 జీపీఏ, అనేకమంది మంచి ఫలితాలు సాధించాలని చెప్పారు ప్రతిభ కనబరిచిన విద్యార్థులను వారితో పాటు బీజీఎం సుధాకర్ కోఆర్డినేటర్ ఉమేష్, ఆర్ ఐ సుజిత, ప్రిన్సిపాల్ శ్రీనివాస్ చారి, డీన్ సత్యనారాయణ, సతీష్ బ్రాంచి ఇన్చార్జి మంగిరెడ్డి, కమలాకర్‌లు అభినందించారు.

పది ఫలితాల్లో కాకతీయ విద్యార్థుల విజయ దుందుభి


నవతెలంగాణ-మిర్యాలగూడ



పదో తరగతి ఫలితాల్లో కాకతీయ పాఠశాల విద్యార్థులు విజయదుందుభి ఎగరవేశారు. పాఠశాల చెందిన నలుగురు విద్యార్థులు 10 జిపిఎస్ సాధించి టౌన్ ఫస్ట్‌గా నిలిచారు. కే.మిథున్‌రెడ్డి, కే. హర్షిత, ఆయేషా సిద్దికా, వి.హర్షిత 10 జిపిఎస్ సాధించారని, 12 మంది 9.8 జిపిఏ, 23 మంది 9.7 జిపిఏ, 13 మంది 9.5 జిపిఏ, 12 మంది 9.3 జిపిఏ, ఏడుగురు 9.2 జిపిఏ, 9 మంది 9.0 జిపిఎస్ సాధించారని, 80 మంది విద్యార్థులు 9.0 కు పైగా జి.పి.ఏ పైగా సాధించారని తెలిపారు. గణితంలో 59 మంది 10 జిపిఏ, సైన్స్ లో 47 మంది, సోషల్ లో 25 మంది, ఇంగ్లీషులో 45 మంది, తెలుగులో 58 మంది, హిందీలో 60 మంది 10 జీపీఏ సాధించారని డైరెక్టర్ చిదిల్ల వెంకట్ తెలిపారు. అత్యుత్తమ ఫలితాలతో పట్టణంలో నెంబర్ వన్ గా నిలిచినట్లు చెప్పారు ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఆయనతోపాటు ప్రిన్సిపాల్ సతీష్ అభినందించారు.

10 ఫలితాలలో ది మాస్టర్ స్కూల్ విజయదుందుభి

నవతెలంగాణ-నల్లగొండ




నలగొండ పట్టణంలోని హైదరాబాదు రోడ్డులో గల స్థానిక రాఘవేంద్ర) కాలనీ 'ది మాస్టర్స్ హైస్కూల్ విద్యార్థులు బుధవారం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి పరీక్షా ఫలితాలలో విజయ విజయ దుందుభి మోగించి చరిత్రను తిరగార . ఫలితాలలో డీ. రూప, సీహెచ్.విఖత 10/10 జిపిఏ సాధించగా, 9.8 జిపిఏలనును పీ. ప్రణవ. 9-7 జిపిఏలను సీహెచ్.గీతిక సారించగా 9.0 అంతకు మంచి 16 మంది విద్యార్థులు సాధించారు. ఉత్తమ ఫలితాలను సాదించిన విద్యార్థులను పాఠశాల ప్రెసిడెంట్ పి. జూన్‌రెడ్డి, కరస్పాండెంట్, ఎండి. ఫయాజ్. వైస్ ప్రెసిడెంట్ ఏ.వెంకటేశ్వర్లు, ప్రిన్సిపల్ ప్రభాకర్‌లు అభినందించారు. అదేవిధింగా ఉత్తకు ఫలితాలకు కృషిచేసిన పాఠశాల ఉపాధ్యాయిన్ని తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

పదిలో 'న్యూస్' స్కూల్ ప్రభంజనం

నవతెలంగాణ-నల్లగొండ



పదవతరగతి పరీక్ష ఫలితాల్లో పట్టణంలోని యాటకన్నారెడ్డి కాలనీలో గల న్యూస్ పాఠశాల విద్యార్థులు 10వ తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచారని పాఠశాల కరస్పాండెంట్ గంట్ల అనంతరెడ్డి తెలిపారు. పాఠశాలకు చెందిన ఐదుగురు విద్యార్థులు ఎం. భవిత, సిహెచ్. నేహలత, ఎం. అశోక్, ఆర్. చరణ్ తేజ్, వీ.రాహుల్ 10జీపీఏపీ సాధించారని తెలిపారు. దీనికి తమ ఉపాధ్యాయుల నిరంతర కృషి కారణమని తెలిపారు. ట్రస్మా గౌరవ అధ్యక్షులు వంచాల ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ న్యూస్ పాఠశాల యాజమాన్యం ప్రతి విద్యార్థి పట్ల తీసుకునే శ్రద్ధ. యాజమాన్యం ఎల్లవేళ్లతో ప్రతి విద్యార్థి, తల్లిదండ్రులకు అందుబాటులో ఉంటూ ఉత్తమ ఫలితాలు కృషి చేస్తున్నారన్నారు. పట్టణంలో అగ్రగామిగా నిలిచారు. 9.0 జీపీఏ పైన 34 మంది, 8.0 జీపీఏ పైన 18 మంది, 7.0 జీపీఏపీ పైన ఇద్దరితో పాటు 100శాతం ఫలితాలు సాధించింది. జిల్లాలోనే నంబర్ వన్గాఫలితాలు సాధించిన విద్యార్థులును అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ గంట్ల అనంతరెడ్డి, అధ్యక్షులు యానాల ప్రభాకర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు అజీజ్ ప్రిన్సిపాల్స్ గండ్ల పద్మ, అలుగుచెల్లి తిరుమల్ రెడ్డి, అలుగుచెల్లి స్పందన, ఫాతిమా, హార్వత్‌రెడ్డి కార్తిక్‌రెడ్డి, జగన్మోహన్‌రెడ్డి, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



మండలంలో పది ఫలితాలలో బాలికలదే పైచేయి

నవతెలంగాణ-పెన్‌పహాడ్

బుధవారం విడుదల చేసిన పది ఫలితాలలో బాలికలు ప్రథమ శ్రేణులలో నిలిచారు.మండలంలోని ఆయా పాఠశాలల్లో మొత్తం 289 మంది విద్యార్థులు పరీక్షలకు హజరవ్వగా 228 మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు మండల విద్యాధికారి ఎస్.రవి తెలిపారు.మండలంలోని సింగారెడ్డిపాలెంకు చెంది దోసపహడ్ గ్రామంలో నిర్వహిస్తున్న మహాత్మాజ్యోతిరావుపూలే తెలంగాణ బీసీ రెసిడెన్షియల్ పాఠశాలలో సీహెచ్ సంగీత, బొంత హరికలు 9.7 గ్రేడ్ పాయింట్లతో మండలంలో మొదటి స్థానంలో నిలిచారన్నారు.ఈ సందర్భంగా ఆయన వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులను, ఉపాధ్యాయులను, విద్యార్థులను అభినందించారు.



వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శిగా సన్ని

నవతెలంగాణ-నేరేడుచర్ల

నేరేడుచర్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన కార్యదర్శిగా టి.సన్ని బుధవారం బాధ్యతలు చేపట్టారు.ఇప్పటివరకు ఖమ్మం జిల్లా బూర్గంపాడు వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో గ్రేడ్ -3 అధికారిగా పని చేశారు.పదోన్నతిపై గ్రేడ్-2 కార్యదర్శిగా నేరేడుచర్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు న్యాయం జరిగేలా కృషి చేస్తానన్నారు.





టెన్త్ ఫలితాల్లో 'గ్రీన్‌వుడ్' విద్యార్థులకు రాష్ట్ర ర్యాంకులు

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పదో తరగతి పరీక్షా ఫలితాల్లో స్థానిక గ్రీన్‌వుడ్ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించినట్లు ఆ పాఠశాల కరస్పాండెంట్ తుమ్మ లూర్దు సరిత మర్రెడ్డి బుధవారం తెలిపారు.కే ప్రశాంత్ 10 /10 జీపీఏ, ఎం.జస్వంత్ 10 జీపీపీ, ఎస్.శ్రీనిజ 10 జీపీఏ, జాహ్నవి 10 జీపీఏ, నందిని 10 జీపీఏ, టీ లిఖిత 10 జీపీఏ పాయింట్లు సాధించారన్నారు.అన్ని విభాగాలలో విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించడానికి కృషి చేసిన అధ్యాపక బృందాన్ని, విద్యార్థులను, తల్లిదండ్రులను ప్రధానోపాధ్యాయులు లూర్దు మర్రెడ్డి బొకేలతో అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం ప్రిన్సిపాల్ రాజారెడ్డి, కరస్పాండెంట్ ఏవో కృష్ణారావు, ఉపాధ్యాయులు కృష్ణకుమారి, నసీమా, జ్యోతిబాబు, విజయభాస్కర్, దీప్తి, రామ్మోహన్, కోటేశ్వర్‌రావు, వెంకన్న, సరిత, తదితరులు పాల్గొన్నారు.

అద్భుత ఫలితాలు సాధించిన 'కృష్ణవేణి'పాఠశాల విద్యార్థులు

నవతెలంగాణ-హుజూర్‌నగర్



పట్టణంలోని కృష్ణవేణి పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారని ఆ పాఠశాల కరస్పాండెంట్ తుమ్మ మర్రెడ్డి బుధవారం తెలిపారు. పి.నవీన్10 జీపీఏ, ఎస్‌కె.జమీల్ 9.8 జీపీఏ పియంట్లు సాధించా రన్నారు.సీహెచ్. 9.7, పి.ఆశ్రిత, కె.కావ్యశ్రీ, ప్రత్యూషలు 9.7జీపీఏ పాయి ంట్లు సాధించా రన్నారు.ఉత్తమ ఫలితాలు రావడానికి కృషి చేసిన పాఠశాల అధ్యాపకులను విద్యార్థులను ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకబృందం, వైస్‌ప్రిన్సిపాల్ మారయ్యబాబు, దిల్షద్, కొమ్ము నాగేశ్వరరావు, కవిత, రాధ, సంధ్యారాణి, వెంకటరామయ్య, తదితరులు పాల్గొన్నారు.



ఇంటర్ ఫలితాలలో ఉషశ్రీ కళాశాల ప్రభంజనం


నవతెలంగాణ-తిరుమలగిరి

మంగళవారం ప్రకటించిన తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల్లో మండల కేంద్రంలోని ఉషశ్రీ ఒకేషనల్ కళాశాల విద్యార్థులు మండల ర్యాంకు సాధించి సత్తా చాటారని ఆ కళాశాల ప్రిన్సిపాల్ పాలబిందెల శ్రీనివాస్ తెలిపారు.ఎంపీహెచ్‌డబ్ల్యూఎఫ్ గ్రూపులో జీ.మౌనిక 964 మార్కులు సాధించి మండలంలో మొదటి ర్యాంకు సాధించిందన్నారు.అదేవిధంగా జీ. మమత 904,హిమబిందు 843, లింగమల్లు 759మార్కులు సాధించారన్నారు.మొదటి సంవత్సరం విద్యార్థులు ఎంఎల్‌టీ గ్రూపులో భాగ్యశ్రీ 461, పూజిత 442, విద్యావాణి 433, వెన్నెల 410 మార్కులు సాధించి రికార్డు సృష్టించారని తెలిపారు.ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కళాశాల యాజమాన్యం అభినందించింది.

ఎస్సెస్సీ ఫలితాల్లో 84.17శాతం ఉత్తీర్ణత

నవతెలంగాణ-ఆత్మకూర్‌ఎస్

ఆత్మకూరుఎస్ మండలంలో పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచారు బుధవారం విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాలు ఆత్మకూరు మండలంలో మొత్తం 9.5 ర్యాంకులను మండల కేంద్రంలోని గురుకుల పాఠశాల ముగ్గురు విద్యార్థులు సాధించారు. మండలంలో 19 పాఠశాలలు ఒక ప్రైవేట్ పాఠశాలలుండగా 436 విద్యార్థులు పరీక్షలు రాశారు.367 మంది ఉత్తీర్ణత సాధించారు.84.17శాతం ఉత్తీర్ణత సాధించారు. మండలంలో ఇస్తాలపురం, ఆత్మకూర్‌ఎస్ పీజీఎఫ్ పాఠశాల, నెమ్మికల్ జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలు 100శాతం ఉత్తీర్ణత సాధించాయి.కేజీబీవీ పాఠశాల 59.34శాతం ఉత్తీర్ణత సాధించారు.మండలకేంద్రంలో ని మహాత్మాగాంధీ గురుకుల పాఠశాల విద్యార్థులు వినయ్‌కుమార్, శివ, మహేందర్ 9.5మార్కులు సాధించారు.



పదిలో మండల టాప్ నాగార్జున ఉన్నత పాఠశాల

నవతెలంగాణ-నూతనకల్

మండలకేంద్రానికి చెందిన నాగార్జున ఉన్నత పాఠశాల విద్యార్థులు పది ఫలితాలలో మండల టాపుగా నిలిచారు బుధవారం విడుదలైన పదవ తరగతి ఫలితాలలో మండలంలోనే అత్యుత్తమ గ్రేడ్ పాయింట్లు సాధించడంతోపాటు నూటికి నూరు శాతం ఫలితాలు సాధించి మరోసారి ప్రభంజనాన్ని సృష్టించారు.10 గ్రేడ్ పాయింట్లకు గాను వేల్పుల గౌతమ్ 9.8, ఈగ యోగిత 9.3, జాటోత్ రాజేష్ 9.3, జటంగి ముఖేష్ 9.3, మహమ్మద్ సన 9.2, ఎలుగుబల్లి వర్షిత 9.2, సయ్యద్ తహసేన్ 9.0, ఉప్పుల సురేష్ 9.0 అత్యధిక గ్రేడ్ పాయింట్ లు సాధించారు. ఇంతటి విజయాన్ని సాధించిన విద్యార్థిని విద్యార్థులకు సహకరించిన ఉపాధ్యాయ బృందానికి పాఠశాల కరస్పాండెంట్ మారగాని వెంకట్‌గౌడ్ అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు మారగాని విజయలక్ష్మి ఉపాధ్యాయులు గుర్రం యాదగిరి గౌడ్, రమేష్, సందీప్, వీరన్నసాయిరాం,యశ్వంత్, రాజేశ్వరి, శ్రీలత, ప్రియాంక ,మాధవి విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమఫలితాలు సాధించిన 'శ్రీ చైతన్యటెక్నో' విద్యార్థులు



నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని శ్రీ చైతన్య టెక్నో పాఠశాల విద్యార్థులు పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించినట్లు ఆపాఠశాల ప్రిన్సిపాల్ పోసాని వెంకటరమణ తెలిపారు పాఠశాలలో మొత్తం 41 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 41 మంది ఉత్తీనులైనారన్నారు 100శాతం ఫలితాలు వచ్చాయన్నారు తమ పాఠశాల విద్యార్థి మీసాల సృజనా కీర్తికి 10/10 గ్రేడ్ పాయింట్లు,అదేవిధంగా శ్రీశాంత్ నాయక్ 10/10 గ్రేడ్ పాయింట్లు వచ్చాయన్నారు.వీరితోపాటు మరో ఎనిమిది మందికి 9.8 గ్రేడ్ పాయింట్లు,మరో ఐదుగురికి 9.7 ,ఒకరికి 9.0,మిగతా వారికి 8.0 ఫలితాలు వచ్చాయన్నారు.ఉత్తమ ఫలితాలు సాధించడానికి కృషి చేసిన అధ్యాపకబృందాన్ని ఆయన అభినందించారు.

రైతులు ధాన్యాన్ని ఆరబెట్టాలి

- డీఆర్‌డీఏ పీడీ కిరణ్‌కుమార్



నవతెలంగాణ-చివ్వెంల

రైతులు ధాన్యాన్ని తేమ శాతం 17 లోపు వచ్చేదాకా అరబెట్టుకుని తీసుకురావాలని డీఆర్‌డీఏ పీడీ కిరణ్‌కుమార్ తెలిపారు.బుధవారం మండలంలోని మొగ్గయ్యగూడెం(పీపీసీ) ధాన్యం కొనుగోలుకేంద్రాన్ని ఆయన సందర్శించి రైతులతో మాట్లాడారు. రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని నిర్వాహకులకు సూచించారు.ధాన్యం శుభ్రం చేసుకోవాలని, బిల్లులు త్వరగా పెట్టాలని అదేశించారు.ఆయన వెంట ఎంపీటీసీ కోడి బంధ్లయ్య, భీమ్లాతండా సర్పంచ్ ధరావత్ హముడా, మండల సమాఖ్య అధ్యక్షురాలు తూముల జయలక్ష్మి, ఏపీఎం రాంబాబు, రైతులు పాల్గొన్నారు.

పచ్చిమట్టల పెంటయ్య స్ఫూర్తితో ఉద్యమించాలి



నవతెలంగాణ-సూర్యాపేట

నిజాయితీ గల నాయకుడు, కార్మిక నాయకుడు పచ్చి మట్టల పెంటయ్య స్ఫూర్తితో కార్మికులను ఐక్య పర్చి కార్మిక సమస్యలపై నిరంతరం పోరాడినప్పుడే పెంటయ్య ఆశయాలు సాధించిన వాళ్ళం అవుతామని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు.పెంటయ్య రెండవ వర్ధంతి సందర్భంగా బుధవారం స్థానిక కార్యాలయంలో సీఐటీయూ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా నెమ్మాది మాట్లాడుతూ హమాలీ వృత్తితో సూర్యాపేటకు వచ్చిన పెంటయ్య సీఐటీయూ సూర్యాపేట తాలూకా అధ్యక్షుడుగా,సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శిగా పని చేశారన్నారు.2000లో జరిగిన సుందరయ్యనగర్ ఇండ్ల స్థలాలు పోరాటంలో పోలీసులు దెబ్బలు కొట్టి నిర్బంధాలు పెట్టి అక్రమంగా కేసులు పెట్టిన బెదరకుండా పేదలకు ఇంటి స్థలాలు వచ్చేంత వరకూ పోరాడిన వ్యక్తి పెంటయ్య అని ఆయన కొనియాడారు.నీతికి నిజయితీకి మారు పేరు గా నిరంతరం కార్మికులతో సంభంధాలు పెట్టుకొని పని చేశారని ఆయన పేర్కొన్నారు.జిల్లాలో సీఐటీయూ నిర్మాణం లో ఆయన పాత్ర గొప్పదని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎం రాంబాబు, సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోటగోపి,ఎల్ఐసీ యూనియన్ అధ్యక్షుడు ప్రభాకర్, సీఐటీయూ టౌన్ కన్వీనర్ మామిడి సుందరయ్య, జిల్లా కమిటీ సభ్యులు సాయికుమార్, వెలుపుల వెంకన్న, మడ్డి అంజిబాబు, చాంద్‌పాషా, మచ్చ సంజీవ తదితరులు పాల్గొన్నారు.అనంతరం వ్యవసాయ మార్కెట్‌లో హమాలీలు పెంటయ్య వర్ధంతి సభను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బద్రు, ఉపేందర్, రాఘవులు, శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

టెన్త్ ఫలితాలలో మండల పాఠశాలల ప్రభంజనం



నవతెలంగాణ-తిరుమలగిరి

బుధవారం ప్రకటించిన తెలంగాణ రాష్ట్ర ఎస్సెస్సీ పరీక్షాఫలితాల్లో భాగంగా మండలకేంద్రంలోని ఇంగ్లీస్‌మీడియం పాఠశాలలతో పాటు గవర్నమెంట్ పాఠశాలల విద్యార్థులు ప్రతిభ చూపించారు. మండల కేంద్రంలోని మాంటిస్సోరి ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో 55 మంది విద్యార్థులకు 53 మంది విద్యార్థులు ఉత్తీర్ణులు కాగా ఇద్దరు విద్యార్థులు ఫెయిలయ్యారు.ఉత్తీర్ణులైన వారిలో టీ. మణిదీప్ 9.8/10, కే.సాయి తేజ 10/10 గ్రేడ్ పాయింట్లతో మండల ర్యాంకు సాధించారు.ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రిన్సిపాల్ విపిన్‌కుమార్ ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర మోడల్ స్కూల్ నందు 87 మంది విద్యార్థులకు 83 మంది విద్యార్థులు ఉత్తీర్ణులు కాగా నలుగురు విద్యార్థులు ఫెయిలయ్యారు.ఉత్తీర్ణులైన వారిలో 9.7/ గ్రేడ్ పాయింట్లతో ముగ్గురు విద్యార్థినులు డి. శృతి, ఎన్.నందిని, కే.అక్షిత ప్రతిభ కనబరిచారు వీరికి పాఠశాల ప్రిన్సిపాల్ వేముల బాలరాజు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.అదేవిధంగా వశిష్ట ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 29 మంది విద్యార్థులకు 28 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు.వీరిలో 9.7/10 పాయింట్లతో కే.కరుణాకర్, అక్షర ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 27 మంది విద్యార్థులకు 26 విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు వీరిలో ఇద్దరు విద్యార్థినులు టి. దివ్యశ్రీ, కే.సింధుజ 9.5 జీపీఏ పాయింట్లతో ఉత్తీర్ణత సాధించారు. కృష్ణవేణి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో 29 మంది విద్యార్థులకు 28 మంది విద్యార్థులు ఉత్తీర్ణులు కాగా ఆర్. రోహిత్ 9.5/10 గ్రేడ్ పాయింట్లతో ప్రతిభ చాటారు, ఫాతిమా ఇంగ్లీష్ మీడియం స్కూల్లో 27 మంది విద్యార్థులకు 27 మంది విద్యార్థులు ఉత్తీర్ణులు కాగా 9.7 పాయింట్లతో దారం వివేకానంద ప్రతిభ చాటారు.జెడ్పీహెచ్ఎస్ తిరుమలగిరిలో 90 మంది విద్యార్థులకు 66 మంది విద్యార్థులు ఉత్తీర్ణులు కాగా 9.3 గ్రేడ్ పాయింట్లతో జి. రాజేందర్, కస్తూర్బాగాంధీ పాఠశాలలో 30 మంది విద్యార్థినులకు 21 మంది విద్యార్థినులు ఉత్తీర్ణులు కాగా 8 గ్రేడ్ పాయింట్లతో జి. మమత ప్రతిభ కనబరిచారు.అదేవిధంగా మండలవ్యాప్తంగా గవర్నమెంట్ పాఠశాలలలో తొండ హైస్కూల్‌లో 10 మంది విద్యార్థులకు 8 మంది, తాటిపాముల హైస్కూల్లో 30 మంది విద్యార్థులకు 25 మంది, వెలిశాల హైస్కూల్లో 22 విద్యార్థులకు 22 మంది, గుండెపురి హైస్కూల్లో 08 మంది విద్యార్థులకు 06, జలాలపురం హైస్కూల్‌లో 32 మంది విద్యార్థులకు 28 మంది ఉత్తీర్ణత సాధించారు.మండలస్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అశోక్‌రెడ్డి, సృజన్‌రెడ్డి, బాలరాజు, నగేష్, కొండ వీరయ్య, సుస్మిత తదితర పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వారి విద్యార్థులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

జూనియర్ పంచాయతీ కార్యదర్శుల రెగ్యులర్ చేయాలని బహిరంగ లేఖ

నవతెలంగాణ-హుజూర్‌నగర్

తెలంగాణ రాష్ట్రంలో 13 రోజులుగా సమ్మె చేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులను వెంటనే రెగ్యులర్ చేయాలని కోరుతూ నల్లగొండ ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సీఎం కేసీఆర్‌కు బహిరంగ లేక రాశారు. ఆ లేక ప్రతిని బుధవారం విడుదల చేశారు.పంచాయతీ కార్యదర్శుల సమ్మెతో గ్రామాలలో అభివృద్ధి అడుగంటి పోయిందన్నారు.2018 నూతన పంచాయతీ రాజ్ చట్టం మేరకు గ్రామాల అభివృద్ధి కోసం మూడు సంవత్సరాల ప్రొబేషనరీ పీరియడ్‌తో 2019 ఏప్రిల్ 12న 935 5 మంది పంచాయతీ కార్యదర్శులను ప్రభుత్వం నియమించి వారి చేత 100 రూపాయల బాండ్ పేపర్‌పై సంతకాలు తీసుకొని ఉద్యోగాలలో నియమించారన్నారు వారి మూడేండ్ల ప్రొబేషనరీ పిరియడ్ 2002 ఏప్రిల్ 11న పూర్తయ్యిందన్నారు. వీరిని రెగ్యులర్ చేయకపోగా వీరి ప్రొబేషనరీ పీరియడ్‌ను మరో ఏడాది కాలం ప్రభుత్వం పొడిగించిందన్నారు.పొడిగించిన ప్రొబేషనరీ పీరియడ్ కూడా 2023 ఏప్రిల్ 11తో పూర్తయ్యిందన్నారు.అయినప్పటికీ వీరిని రెగ్యులర్ చేయకపోవడం అన్యాయమన్నారు.గ్రామపంచాయతీ పరిధిలో 56 రకాల విధులు 42 కు పైగా రికార్డు బాధ్యతలను ప్రభుత్వం వీరిచే చేయిస్తుందన్నారు. పనిఒత్తిడి తట్టుకోక ఇప్పటికే కొంతమంది చనిపోగా 44 మంది అనారోగ్య కారణాలతో చనిపోయారని,1500 మంది ఉద్యోగాలు మానివేశారన్నారు.

స్టేట్ ఫస్ట్ ర్యాంక్‌తో పినాకిల్ ద కంప్లీట్ స్కూల్ విద్యార్థి



నేరేడుచర్ల :బుధవారం ప్రకటించిన పదో తరగతి పరీక్ష ఫలితాల్లో నేరేడుచర్ల పట్టణానికి చెందిన పినాకిల్ ది కంప్లీట్ స్కూల్ ఇంగ్లీష్ మీడియంకు చెందిన గండె. సంజన తండ్రి రామకృష్ణ 10 జీపీఏ సాధించినట్లు పినాకిల్ స్కూల్ విద్యా సంస్థల చైర్మెన్ ఎస్.కె మదర్ తెలిపారు.ఈ సందర్భంగా 10 జీపీఏ పాయింట్లు సాధించిన సంజనను ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం,పుర ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు.

కంటివెలుగు శిబిరంలో తనిఖీ

మఠంపల్లి:మండలంలోని చౌటపల్లిలో జరుగుతున్న కంటివెలుగు శిబిరాన్ని బుధవారం జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ పి.వెంకటరమణ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటివెలుగు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని సూచించారు. రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో డాక్టర్ సుధాకర్ నాయక్, డాక్టర్ శ్రావ్యసీహెచ్ ఓ రాంకిషన్, కోఆర్డినేటర్ బెల్లంకొండ శ్రీనివాసరావు, సరిత,ఎస్.హరీష్, పూజ,సైదమ్మ, ప్రియాంక, ఆశాలు అరుణ, రజని, మాధవి, లింగమ్మ, ఉమతదితరులు పాల్గొన్నారు.

జేపీఎస్‌లపై బెదిరింపులకు దిగడం సరికాదు

నవతెలంగాణ-గరిడేపల్లి

మండలకేంద్రంలోని ఎంఎస్ భవనంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు శాంతియుతంగా సమ్మె చేస్తుండగా ప్రభుత్వం ఈనెల 9వ తేదీ సాయంత్రం లోపు విధుల్లో జాయిన్ కావాలని లేని యెడల విధులను తొలగిస్తామని బెదిరించడం సరికాదని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఎస్‌కె.యాకుబ్ అన్నారు.బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ 11 రోజులుగా శాంతియుతంగా నిరవధిక దీక్ష చేస్తున్న వారి సమస్యల్ని విని పరిష్కరించాల్సిన ప్రభుత్వం వారిపై బెదిరింపులకు దిగడం సరికాదన్నారు.నాలుగేండ్ల కాలాన్ని పూర్తి చేసుకున్నారని, ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారమే ఈరోజు వారు రెగ్యులర్ చేయాలని కోరుతున్నారని అదేవిధంగా విధుల్లో ఉంటూ మరణించిన కుటుంబాలను ఆదుకోవాలని కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో దోసపాటిసుధాకర్, సైదులు, వెంకన్న, రామ్‌గౌడ్, బొమ్మకంటి వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.





ఎస్సెస్సీ ఫలితాలలో 47 మంది జయస్కూల్ విద్యార్థులకు 10 జీపీఏ పాయింట్లు

నవతెలంగాణ-సూర్యాపేట

జయ పాఠశాల నుండి 10వ తరగతి పరీక్షలకు హాజరైన మొత్తం 283 మంది విద్యార్థులలో 47 మంది విద్యార్థులు 10 జీపీఏ పాయింట్లు సాధించారని ఆ పాఠశాల కరస్పాండెంట్ జయవేణుగోపాల్ బుధవారం తెలిపారు.41 మంది 9.8, 27 మంది 9.7 సిజీపిఎ, 31 మంది 9.5 లతో మొత్తం 217 మంది విద్యార్థులు 9 లేదా అంతకంటే ఎక్కువ సీజీపీఏ సాధించారన్నారు.10 జీపీఏ సాధించిన విద్యార్థుల్లో ఎ.జయశ్రీ, బి.భవ్యశ్రీ, బి. శ్రీమాన్విత, బి.రిషిక, సీహెచ్.హన్సితశ్రీ, డి.సాయిశ్రీ, డి.సహస్ర, డి.హసిత, జి.మౌనిక, జి.తేజ శ్రీ, జి.రక్షిత, జె.అక్షిత, జె.కీర్తన, కె. ప్రజ్ఞ శ్రీ, కె.దివ్యశ్రీ, కె.చార్మిక, కె.కీర్తి, ఎల్.భువన, ఎం.స్ఫూర్తి, పి.నందిని, పి.రిషిక, ఎస్.నక్షత్ర, టి.హర్షిత, వై.లహరి, ఎ.హీరానంద్, బి. రాజ్‌కుమార్, బి.విష్ణువర్ధన్, బి.బాల రోహిత్, బి.వరుణ్‌తేజ, బి.అచ్యుత్, బి.నవనీత్, సి.హెచ్.విఖ్యాత్‌రెడ్డి, ఇ.దర్షిల్ నందన్‌రెడ్డి, .మణిదీప్, జి.సాయిచరణ్‌రెడ్డి, జి.నిఖిల్,జి.వరుణ్, కె.శశివదన్, కె. ఉజ్వన్,ఎం.శ్రీచరణ్, ఎం.శ్రీసాయిబ్రహ్మం,ఎం.యశ్వంత్‌గుప్త, ఎన్.ఇశాంత్, బి.సాయినైతిక్‌తేజ, పి.అమిత్ సూర్య, వి.చైతన్యశర్మ, వై.సాయి చరణ్ ఉన్నారన్నారు.ఉత్తమఫలితాలు సాధించిన విద్యార్థులను కరస్పా ండెంట్‌తో పాటు డైరెక్టర్లు బింగిజ్యోతి, జెల్లా పద్మ అభినందించారు.

టెన్త్‌ఫలితాల్లో విజయఢంకా మోగించిన 'మేరీమదర్'విద్యార్థులు

నవతెలంగాణ-తుంగతుర్తి



ఎస్సెస్సీ పరీక్షాఫలితాల్లో మండలకేంద్రంలోని మేరీ మదర్ పాఠశాల విద్యార్థులు ప్రథమ ద్వితీయ స్థానాలతో విజయఢంకా మోగించారని ఆ పాఠశాల ప్రిన్సిపాల్ మేరీ విజ్జి బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులను అభినందించి ఇదే ప్రేరణతో రాబోయే కాలంలో ఇంకా మంచిగా చదివి భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు.గుజ్జ సంజన మండలంలో 9.8 జీపీఏ పాయింట్లు సాధించి మండల ప్రథమస్థానంలో నిలువగా, 9.7 జీపీఏతో షేక్ అర్షియా ద్వితీయ స్థానం సాధించినట్టు తెలిపారు. ఈ మేరకు మొత్తం 27 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 26 మంది పాసై 96.3శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. ఈ మేరకు పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించారు.

పది ఫలితాల్లో నారాయణ ఉన్నత పాఠశాల ప్రభంజనం

నవతెలంగాణ-సూర్యాపేట



పదవ తరగతి పరీక్ష ఫలితాలలో స్థానిక నారాయణ ఉన్నత పాఠశాల విద్యార్థుల ప్రభంజనం సృష్టించారు.పరీక్షకు హాజరైన 46 మంది విద్యార్థుల్లో 46 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు.ఈ సందర్భంగా 10 జీపీఏ సాధించిన విద్యార్థిని మందాడి అక్షయను పాఠశాల యాజమాన్యం అభినందించింది.అదేవిధంగా నారాయణ విద్యాసంస్థ 100శాతం ఉత్తీర్ణతతో పట్టణంలో నెంబర్‌వన్‌గా నిలిచిందని పాయింట్లు సాధించిన విద్యార్థులను పాఠశాల ఆర్ఐ గుత్తికొండ రమేష్‌రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ పుష్పలత, ఉపాధ్యాయులు అభినందించారు. ఫలితాలకు సహకరించిన విద్యార్థుల తల్లిదండ్రులకు ఈ సందర్భంగా వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



సత్తా చాటిన 'సిటీ టాలెంట్' విద్యార్థులు

నవతెలంగాణ-సూర్యాపేట

బుధవారం వెలువడిన 10 వ తరగతి పరీక్షా ఫలితాలలో స్థానిక సిటీటాలెంట్ స్కూలు విద్యార్థులు 7 మంది10/10 జి.పి.ఏ సాధించారని పాఠశాల కరస్పాండెంట్ ఆర్.ప్రకాశ్‌రెడ్డి తెలిపారు.10 జీపీఏ సాధించిన వారిలో మేఘన, లక్ష్మీ సంతోషి, రోజాశ్రీ, సాయిహ్రిషిత, ఆర్బాజ్, చందన్, సాయిచరణ్ ఉన్నారని చెప్పారు. 9.8 జీపీఏను ఐదుగురు విద్యార్థులు సాధించగా 13 మంది 9.7, 9.4 నుండి 9.0 జీపీఏ వరకు 78 మంది విద్యార్థులు సాధించారని వివరించారు.ఫలితాలు సాధించిన విద్యార్థులను ఆయన అభినందించారు.

పది ఫలితాల్లో రాణించిన తేజ విద్యాలయం

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణ పరిధిలోని తేజ విద్యాలయ పాఠశాల బుధవారం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాలలో వల్లూరిపల్లి శ్రీవర్ష 10 జీపిఎ , 27 మంది విద్యార్థులు 9 గ్రేడు పైగా సాధించి ఉత్తమ ఫలితాలు సాధించారని తేజ విద్యాలయాల డైరెక్టర్ సోమిరెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా 48 మంది పదవ తరగతి పరీక్షలు రాయగా 100శాతం ఉత్తీర్ణులయ్యారని తెలిపారు.ఉత్తమ ఫలితాలు సాధించినందుకు విద్యార్థులను ఉపాధ్యాయులను అభినందించారు.

పదో తరగతి ఫలితాల్లో 10సాధించిన తునికిపాటి హరిణి

నవతెలంగాణ-నేరేడుచర్ల



బుధవారం ప్రకటించిన పదవ తరగతి పరీక్షా ఫలితాలలో సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలకేంద్రంలోని శ్రీవాణి ఇంగ్లీష్ మీడియం పాఠశాలకు చెందిన తునికిపాటి.హరిణి 10జీపీఏతో స్టేట్ మొదటి ర్యాంకును సాధించింది.10 జీపీఏను సాధించిన హరిణిని పాఠశాల కరస్పాండెంట్ కొణతం సీతారాంరెడ్డి, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు, పట్టణ ప్రముఖులు అభినందనలు తెలిపారు.

బాలలకు హక్కులపై అవగాహన

నవతెలంగాణ -ఆలేరురూరల్

మండలంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో జిల్లా వాచ్ఆర్సీ నాయకులు మమత ఆధ్వర్యంలో బాలలకు వారి హక్కుల పై అవగాహనా కార్యక్రమం బుధవారం నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సి డబ్ల్యూ సి చైర్ పర్సన్ జయశ్రీ, స్థానిక ఎంపీడీవో జ్ఞాన ప్రకాష్ రావు హాజరై మాట్లాడుతూ పాఠశాలలో గ్రామాలలో కమిటీలు చేసి బాలలకు వారి పౌర హక్కుల పై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో బాలల పరిరక్షణ జిల్లా అధికారి సైదులు ,హెచ్ఆర్సి కోఆర్డినేటర్ బత్తిని అంతిచ్చుక రూ, టీఎస్ కోఆర్డినేటర్ నాగేశ్వర్, జిల్లా లీడర్ సురేష్, సూపర్వైజర్లు ఆండాలు ,తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించిన న్యూలిటిల్ ఫ్లవర్ హై స్కూల్

నవతెలంగాణ - భువనగిరి

భువనగిరి పట్టణంలోని న్యూ లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ మీనా నగర్ 100% ఫలితాలు సాధించిన ఏకైక పాఠశాలగా నిలిచింది. ఉత్తమ ఫలితాలు సాధించిన న్యూ లిటిల్ ఫ్లవర్ స్కూలు విద్యార్థులు రిదా ఫాతిమా 9.8, సుమీరన్ కుమారి 8.7, మాదాసు భవ్య 8.2 షాహిస్తా మాహిన్ 8.2, మరియు ఇతర విద్యార్థినీ విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ మాదాసు సతీష్, ప్రిన్సిపల్ సల్మా సిద్దిఖీ ఉపాధ్యాయులు కుంట సంతోష్, శ్రీనివాసులు రాజు, విజయ, జయ శ్రీ ,సరిత ,ఉమా ,స్వప్న లను అభినందించారు కరెస్పాండెంట్ అభినందించారు.

పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ

నవతెలంగాణ -భువనగిరిరూరల్

ప్రొబేషన్ కాలం ముగిసినందున జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేసి, సమ్మెను వెంటనే విరమింపజేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆ పార్టీ ఆధ్వర్యంలో ఎంపీడీఓ జి.నరేందర్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నర్సింహ ఆయన మాట్లాడుతూ కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ వ్యవస్థ ఉంకూడదన్న కేసీఆర్ వారి



చౌటుప్పల్

నాలుగేళ్ళ ప్రొబేషన్ గడువు పూర్తయినప్పటికీ రెగ్యులరైజ్ చేయకపోవడం బాధాకరమన్నారు.న్యాయమైన డిమాండ్లపై సానుకూలంగా స్పందించి పరిష్కరించి సమ్మెను విరమింపచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోఆ పార్టీ మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ, మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఏదునూరి మల్లేష్ , కొండ అశోక్, కొండమడుగు నాగమణి, మండల కమిటీ సభ్యులు సిలివేరు ఎల్లయ్య, ఎల్లంల


భువనగిరిరూరల్

వెంకటేష్ , కొండపురం యాదగిరి, మండల నాయకులు కూకుట్ల కృష్ణ లు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో సూపరింటెండెంట్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు కోట రామచంద్రారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా జూనియర్ పంచాయతీ కార్యదర్శులను వెంటనే రెగ్యులరైజ్ చేస్తూ జీవోను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు మంచాల మధు పార్టీ సభ్యులు బుగ్గల లక్ష్మయ్య, దాసరి రాజు, డివైఎఫ్ఐ నాయకులు కుతాటి అశోక్ నాయకులు బుగ్గ బిక్షపతి పాల్గొన్నారు

చౌటుప్పల్: పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలని డిమాండ్‌చేస్తూ సీపీఐ(ఎం) మండల, మున్సిపాలిటీ కమిటీల ఆధ్వర్యంలో బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల, మున్సిపల్ కార్యదర్శులు గంగదేవి సైదులు, బండారు నర్సింహా మాట్లాడారు. 13 రోజుల నుండి తమ న్యాయమైన డిమాండ్ల కోసం పంచాయతీ కార్యదర్శులు సమ్మె చేస్తున్నారని తెలిపారు. పంచాయతీ


భూదాన్‌పోచంపల్లి

కార్యదర్శులను వెంటనే రెగ్యులర్ చేసి, విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎమ్‌డి.పాషా, బూర్గు కృష్ణారెడ్డి, నాయకులు బత్తుల దాసు, చెన్నబోయిన వెంకటేశం, యాట బాలరాజు, బొజ్జ బాలయ్య, బోయ యాదయ్య, కొంతం శ్రీనివాస్‌రెడ్డి, సిలివేరు పెంటయ్య, ఎమ్‌డి.జానీ పాల్గొన్నారు.

వలిగొండ : పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలని కోరుతూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో బుధవారం స్థానిక వలిగొండ ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో గీతారెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కార్యదర్శి సిర్పంగి స్వామి మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే సమ్మెపై స్పందించి చర్చలు జరపాలని వారి డిమాండ్లను పరిష్కారం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శివర్గ సభ్యులు కల్యారి రామచందర్,వలిగొండ పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహ,పట్టణ సహాయ కార్యదర్శి ధ్యానబోయిన యాదగిరి,నాయకులు రేకల లక్ష్మీనారాయణ, దండం నర్సిరెడ్డి,తండా వెంకటేష్,జరుగుమల్ల శ్రీకాంత్,చేగురి మల్లయ్య, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు

కల్యాణ లక్ష్మి చెక్కు అందజేత

నవతెలంగాణ -ఆలేరురూరల్.

మండలంలోని కొల్లూరు గ్రామంలో ఆండాలుకు మంజూరైన కల్యాణ లక్ష్మి చెక్కును గ్రామ సర్పంచ్ కోటగిరి జయమ్మ, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు జనగాం వెంకట పాపిరెడ్డి బుధవారం అందజేశారు .ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గాజుల లావణ్య వెంకటేష్ ,మండల యూత్ అధ్యక్షుడు ఐలి కృష్ణ ,మాజీ వైస్ ఎంపీపీ కోరి కొప్పుల కిష్టయ్య ఉప సర్పంచ్ మహేందర్, ఉపాధ్యక్షులు మధు ,పాల సెంటర్ డైరెక్టర్ దార సురేష్ ,నాయకులు గాజుల చంద్రయ్య, యాదగిరి వీఆర్‌ఏ బొమ్మల శ్రీను సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

చలి వేంద్రం ప్రారంభం

నవతెలంగాణ -భువనగిరి

భువనగిరి పట్టణంలోని జగదేవ్ పూర్ చౌరస్తా వద్ద మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం పక్కన భవన నిర్మాణ కార్మికుల అడ్డా వద్ద జిల్లా కార్మిక శాఖ ఆధ్వర్యంలో కార్మికుల కోసం ఏర్పాటు చేసిన చలి వేంద్రాన్ని బుధవారం జిల్లా కార్మిక శాఖ అధికారి మొహమ్మద్ మొయిజ్ ఉద్దీన్ ప్రారంభించారు. ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ కార్మిక శాఖ అధికారి మొహమ్మద్ మొయిజ్ ఉద్దీన్‌ను అభినందించి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కార్మిక శాఖ సిబ్బంది నరేష్, కుమార స్వామి మరియు ఏఐటీయూసీ నాయకులు కొలిపాక బాలు, శ్రీనివాస్, గోపి, నాగరాజు, శేఖర్, రాజు , వలి, రాములు, కృష్ణ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

సృజన హైస్కూల్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ -భువనగిరి

పట్టణ పట్టణంలోని సృజన హైస్కూల్లో 2011 - 12 పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం స్థానిక ఎస్ఎల్ఎన్ఎస్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈకార్యక్రమంలో దాసరి మధు మాదాసు శివ రషీద్ శ్రీకాంత్ సుధగాని వెంకటేష్, రోజా ,గచ్చూ లోకేష్,పార్వతి కుమార్, వనం ప్రణయ్,పవన్ కళ్యాణ్, శబరి, సోనియా, సాయి లక్ష్మి ,మౌనిక, లావణ్య, ఆఫ్రీన్ పాల్గొన్నారు.

రైతాంగాన్ని ఆదుకోవాలని ధర్నా

నవతెలంగాణ -భువనగిరిరూరల్

ఇటీవల కురిసిన అకాల వర్షాలతో వడగళ్ల వాన తో నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మామిడాల బిక్షపతి ,జిల్లా అధ్యక్షులు కళ్లెపు అడవయ్య, నాయకులు ఇక్కిరి సహదేవ్, సోమయ్య, మామిడాల బాల మల్లేష్, నేరేడు స్వామి, అంజిరెడ్డి, కోలా సోములు , మారుజోడు సిద్దేశ్వర్, ధారా బాస్కర్ , ఎలగందుల సిద్దులు, మాలోతు మోతిలాల్, బూషే శ్రీశైలం, టంగుటూరు సర్పంచ్ కట్ట సమరసింహారెడ్డి, గడ్డం నాగరాజు, వడ్లకొండ నాగరాజు పాల్గొన్నారు.

కమలమ్మకు నివాళులర్పించిన ఎమ్మెల్యే పైళ్ల

నవతెలంగాణ -వలిగొండ రూరల్



మండలంలోని దాసిరెడ్డి గూడెం బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కొమురెల్లి సంజీవరెడ్డి తల్లి కొమురెల్లి కమలమ్మ మంగళవారం రాత్రి మృతిచెందింది. బుధవారం ఉదయం దాసిరెడ్డిగూడెం వారి స్వగృహంలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ సుర్కంటి వెంకట్ రెడ్డి,మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సదస్సును జయప్రదం చేయాలని కరపత్రాలు విడుదల

నవతెలంగాణ-చౌటుప్పల్

రొడ్డ అంజయ్య వర్ధంతి సందర్భంగా నిర్వహిస్తున్న సదస్సును జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మికసంఘం మండల ప్రధానకార్యదర్శి బొజ్జ బాలయ్య పిలుపునిచ్చారు. బుధవారం పట్టణకేంద్రంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో జాతీయ గ్రామీణ ఉపాధిహామీ చట్టం-సవాళ్లు అనే అంశంపై నిర్వహిస్తున్న సదస్సు కరపత్రాలను ఆ సంఘం నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బాలయ్య మాట్లాడుతూ ఈ నెల 12న మండలకేంద్రంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో ఉదయం 11 గంటలకు సదస్సు నిర్వహించనున్నట్టు తెలిపారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక చట్టాన్ని నిర్వీర్యం చేయాలని కుట్ర చేస్తుందని, దీనికి నిరసనగా అంజయ్య ప్రథమ వర్ధంతి సందర్భంగా సదస్సు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఆర్.వెంకటరాములు, రాష్ట్ర కార్యదర్శి నారి అయిలయ్య ఉపాధ్యక్షులు ములకలపల్లి రాములు, జిల్లా నాయకులు హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీఎంపీఎస్ జిల్లా గౌరవ అధ్యక్షులు బండారు నర్సింహా, డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె మధుకృష్ణ, నాయకులు బోయ యాదయ్య, మానె సాలయ్య, యాట బాలరాజు, కొంతం శ్రీనివాస్‌రెడ్డి, సిలివేరు పెంటయ్య, బోరెం శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.



ఉపాధి హామీలో రోజు కూలి రూ. 600 ఇవ్వాలి

- వ్యకాస జిల్లా అధ్యక్షుడు యాదగిరి

నవ తెలంగాణ -మోత్కూర్

ఉపాధి హామీ కూలీలకు రోజు కూలి రూ.600 ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం యాదాద్రి జిల్లా అధ్యక్షుడు బొల్లు యాదగిరి డిమాండ్ చేశారు. ఆ సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం మోత్కూర్ మండలం పొడిచేడు గ్రామంలో ఉపాధి కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యావసర సరుకుల ధరలు రోజురోజుకు పెరుగుతున్నాయని, దీంతో ప్రస్తుతం ఇస్తున్న కూలి డబ్బులు కుటుంబాలను పోషించుకోవడానికి సరిపోనందున కేంద్ర ప్రభుత్వం రోజు కూలి రూ. 600లకు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి మెతుకు అంజయ్య, కప్ప విజయ, బండ వనజ, బండ ముత్తమ్మ, బండ సత్తమ్మ, బండ పద్మ, బండ పార్వతమ్మ బండ శోభ, బండ కల్పన, బండ సంధ్య, గూడిపూరి ఎల్లమ్మ, కంభంపాటి సైదమ్మ, లింగమ్మ, నర్సమ్మ, మల్లమ్మ, మాతమ్మ, నాగమ్మ, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.



సంక్షేమ పథకాలకు ఆకర్షితులే బీఆర్ఎస్‌లో చేరికలు

- డీసీసీబీ చైర్మెన్ గొంగిడిమహేందర్ రెడ్డి

నవతెలంగాణ -యాదగిరిగుట్ట

తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ప్రతిపక్షాలకు చెందిన నాయకులు కార్యకర్తలు బీఆర్ఎస్‌లోకి వలస వస్తున్నారని డీసీసీబీచైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని కాచారం గ్రామానికి చెందిన బీబీనగర్ లక్ష్మణ్ ,రామ్ నాయకత్వంలో 200 మంది కాంగ్రెస్‌కు రాజీనామా చేసి గొంగిడి సమక్షంలో బీఆర్ఎస్ కండువా కప్పుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి ముఖ్యమంత్రి కేసీఆర్ సంక్షేమ ఫలాలు అందాయన్నారు.రాబోయే ఎన్నికల్లో తెలంగాణ గడ్డపై మళ్లీ బీఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయం అన్నారు.దేశంలో కూడా రైతు ప్రభంజనంతో బిఆర్ఎస్ ముందుకు వెళ్తుందని తెలిపారు.యాదాద్రి టెంపుల్‌ని ఆధ్యాత్మికంగా తీర్చిదిద్దిన ఘనత కేసీఆర్ కి దక్కుతుందన్నారు.రాబోయే ఎన్నికల్లో ఆలేరులో గులాబీ జెండా ఎగిరేసేందుకు కార్యకర్తలు కార్యోన్ముఖులై ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు కర్రే వెంకటయ్య ,మార్కెట్ కమిటీ చైర్మెన్ గడ్డమీద రవీందర్ గౌడ్, జెడ్పిటిసి తోటకూరి అనురాధ ,పిఏసిఎస్ చైర్మెన్ఇమ్మడి రామిరెడ్డి రైతు సమన్వయ సమితి సభ్యులు మిట్ట వెంకటయ్య , బీసీసెల్ అధ్యక్షులు కావిడేమహేందర్ కాచారం సర్పంచ్ కె అరుణఅశోక్ రెడ్డి ,మాజీ సర్పంచ్ నరహరి ,ఉపసర్పంచ్ పుట్ట శ్రీనివాస్ ,బిఆర్ఎస్ నాయకులు బుచ్చిరెడ్డి ,సలిం, బాల్రెడ్డి ,ఇప్ప శీను దాడిగేశోభ తదితరులు పాల్గొన్నారు.



మోత్కూరు మండలంలో ఎస్ఎస్ సీలో 74.22శాతం ఉత్తీర్ణత

నవతెలంగాణ -మోత్కూరు

మండలంలో పదవ తరగతి ఫలితాల్లో విద్యార్థులు 74.22 శాతం ఉత్తీర్ణత సాధించారని ఎంఈవో వి.శ్రీధర్ తెలిపారు. మండలంలో ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలకు చెందిన 481 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 357 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించాలని తెలిపారు. సెయింట్ ఆన్స్ పాఠశాలకు చెందిన జీబా 9.7 జిపిఏతో మండలంలో మొదటి ర్యాంకు సాధించగా, జి.సంధ్య 9.5 జిపిఏతో రెండో ర్యాంకు సాధించింది. మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మోత్కూర్ ఉన్నత పాఠశాల విద్యార్థిని పత్తి ఉదయశ్రీ 9.2 జీపీఏ, దాచారం పాఠశాల విద్యార్థిని ఎం. సంతోష 9.2 జీపీఏ, బాలుర గురుకుల పాఠశాల విద్యార్థి నితిన్ కుమార్ 9.3జీపీఏ, పాటిమట్ల పాఠశాల విద్యార్థి ఎస్. మహేష్ 9.0జీపీఏ సాధించారు. మండల టాపర్లుగా నిలిచిన సెయింట్ ఆన్స్ స్కూల్ విద్యార్థులను ఆ పాఠశాల ప్రిన్సిపాల్ పసల మరియన్న, కరెస్పాండంట్ పసల విజయ, ఉపాధ్యాయ బృందం అభినందించారు.



ఇంటర్మీడియట్‌లో ప్రభుత్వ కళాశాలలో పెరిగిన ఉత్తీర్ణతా శాతం

నవతెలంగాణ- ఆలేరుటౌన్

ఇంటర్మీడియట్ ఫలితాలలో ప్రభుత్వ ఇంటర్మీడియట్ కళాశాల విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెరిగింది. ఆర్ పి ఆర్ పి కళాశాలలో 63 మంది విద్యార్థులకు గాను 51 మంది ఉత్తీర్ణత సాధించగా, 12 మంది ఫెయిల్ అయ్యారు. 80 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఆర్‌పీఆర్‌పీపి .కళాశాల ప్రిన్సిపాల్ శీలం సునీత విలేకరులకు తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ద్వితీయ సంవత్సరంలో 1000 మార్కులకు గాను డి శ్రీధర్ ఎలెం,డిటీ 922, ఎస్.లావణ్య సీఎస్ , 933 , ఎస్ మణికంఠ ఈటి 808, ఆర్. రాఘవేంద్ర ఎంపీసీ 856, జె .గౌతమి 687,డి.వరుణ్ నాయక్,హెచ్ఎసి 780 మార్కులతో ఉత్తీర్ణత సాధించారు. మొదటి సంవత్సరంలో ఎం. నందిని ఎల్ఎం, అండ్, డిటి 500 మార్కులకు గాను, 458, ఏ వెంకటేశం సిఎస్ 450, ప్రకృతి రాజా ఇటి, 378, ఎం సోనీ,బైపిసి 375 , వి పూజ ఎంపీసీ 346 , ఎస్ కవిత సీఈసీ 381 మార్కులు సాధించారు. తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ కళాశాలలో 95 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీ విభాగం లో 1000 మార్కులకు గాను , జి గీతాంజలి 961, టీ చందన 953,ఎస్కే సాదియా హుస్సేన్, 946 మార్కులు సాధించగా , బైపీసీ విభాగంలో 1000 మార్కులకు గాను , కె శృతి 960, యు రమ్య 945, ఫస్ట్ ఇయర్లో 470 మార్కులకు గాను , బి శ్రీవాణి 458, బి . రేణుక 457, కే కావ్య 454,మార్కులు సాధించారు.బైపీసీ విభాగంలో 440 గాను,ఎస్ మిత్ర 4 23, పి పావని 407, ఉత్తీర్ణత సాధించారు. విద్యార్థులను కళాశాల అధ్యాపకులు, తల్లిదండ్రులు అభినందించారు. ఆలేరు పట్టణానికి చెందిన తరిగొప్పుల. శ్రావిక ఎంపీసీ విభాగంలో 470 మార్కుల గాను, 465 మార్కులు సాధించి శ్రీ చైతన్య కళాశాలలో ఫస్ట్ టాపర్‌గా విజయ దంకా మోగించి ఆలేరు పట్టణానికి కీర్తి ప్రతిష్టలు తెచ్చినందుకు శ్రీ రామకృష్ణ విద్యాలయం కరస్పాండెంట్ బండిరాజుల శంకర్, తల్లిదండ్రులు తరిగొప్పుల రమేష్ ,త్రివేణి తో పాటు పలువురు హర్షం వ్యక్తం చేశారు. అభినందించారు.



పదవ తరగతి ఫలితాల్లో మాంటిసోరి హై స్కూల్ ప్రభంజనం

నవతెలంగాణ- భువనగిరి రూరల్

పదవ తరగతి ఫలితాల్లో యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రానికి చెందిన మాంటిసోరి హై స్కూల్ విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించి ప్రభంజనం సృష్టించినట్లు పాఠశాల కరస్పాండెంట్ వైవి శ్రీనివాస్ రావు, పాఠశాల ప్రిన్సిపాల్ వై పావని తెలిపారు. పదవ తరగతి విద్యార్థులలో సోబియా 9.7 ర్యాంకు, వైష్ణవి 9.7 ర్యాంక్, విజయేందర్ 9.7 ర్యాంకులు సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాధారణ విద్యార్థులతో కార్పొరేట్ స్థాయి ఫలితాలు సాధించడం పట్ల గర్వంగా ఉందని, ఉత్తమ ఫలితాలు సాధించడానికి కృషి చేసిన ఉపాధ్యాయుల బృందం , విద్యార్థులు తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించారు.



జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచిన ఏకశిలా విద్యార్థులు

నవతెలంగాణ -ఆలేరుటౌన్

ఆలేర్ పట్టణంలోని ఏకశిలా విద్యాలయానికి చెందిన విద్యార్థులు యాదాద్రి భువనగిరి జిల్లాలోనే అత్యుత్తమ మార్కులు సాధించి విజేతలుగా నిలిచారని పాఠశాల సెక్రటరీ సి ఉపేందర్ రెడ్డి,డైరెక్టర్ సాయి నికేతన్ రెడ్డి, ప్రిన్సిపాల్ సి ఇందిరా మండల కేంద్రంలో బుధవారం విలేకరులకు తెలియజేశారు. పదవ తరగతి పరీక్షల ఫలితాలు వెలువడిన నేపథ్యంలో, మండల కేంద్రంలో పాఠశాల ఆవరణలో వారు మాట్లాడుతూ స్టేట్ టాప్ గ్రేడ్ 10 జిపిఏ, సాధించి స్టేట్ ర్యాంకర్లుగా నిలిచారని తెలియజేశారు. ఐదుగురు విద్యార్థులు 9.8 జిపిఏగా , 9.7 జిపిఏగా ఇద్దరు విద్యార్థులు, నిల్చారన్నారు. 10.0 ఏగా ఈఇ.విద్యాసాగర్ ,ఆర్. నందిని ,డి. అక్షిత, 9.8 జిపిఏగా జి. శ్రీకర్, ఎన్ వర్ధన్, జి. లక్ష్మీ నిహారిక, ఎస్.శ్రావణి, శ్యామ్సుమోహర్, 9.7 ఎండి అబ్దుల్ రబ్, బి.ఐశ్వర్య, 9.5 సాధించిన యేలుగల సాహిత్ రాజ్ తోపాటు ఉత్తీర్ణులైన ఇతర విద్యార్థులను పాఠశాల సెక్రెటరీ సి ఉపేందర్ రెడ్డి, సి సాయికేతన్ రెడ్డి, ప్రిన్సిపాల్ సి. ఇందిర అభినందించారు. ప్రథమ ద్వితీయ తృతీయ శ్రేణి అత్యుత్తమ గ్రేడ్లు సాధించిన విద్యార్థులకు మెమెంటోలు అందజేసి సత్కరించారు.





పదోతరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన ఎస్ఆర్‌కేవీ

నవతెలంగాణ -ఆలేరుటౌన్

ప్రభుత్వం ఈ రోజు ప్రకటించిన ఎస్ఎస్సి పరీక్షా ఫలితాల్లో ఆలేరు పట్టణంలోని శ్రీ రామకృష్ణ విద్యాలయం ఎప్పటిమాదిరిగానే ఉత్తమ ఫలితాలు సాధించింది. పాఠశాలకు చెందిన వంటేరు నందిత 9.8 జిపిఎ, రేగోటి సాయితేజ,9.5 జిపిఎ, జెట్ట దినేశ్ 9.5 జిపిఎ, సకినాల సంజన 9.2 జిపిఎ, మామిడాల మహాలక్ష్మి 9.2 జిపిఎ, మంగళపెల్లి రోహిణి 9.0 జిపిఏ సాధించి తమ ప్రతిభను చాటారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ బండిరాజుల శంకర్, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

పదోతరగతి పరీక్షల్లో ఆర్‌పీఆర్‌పికి ఉత్తమ ఫలితాలు

నవతెలంగాణ -ఆలేరుటౌన్

ప్రభుత్వం ప్రకటించిన పదోతరగతి పరీక్షా ఫలితాల్లో పట్టణంలోని సోషల్ వెల్ఫేర్ ఆర్ పి ఆర్ పి పాఠశాల విద్యార్థులు ఎప్పటిమాదిరిగానే ఉత్తమ ఫలితాలు సాధించారు. సిహెచ్ స్పందన 10జీపీఏ ఇ.శ్రావణి 10/10, కే ధరణి 10జీపీఏ సాధించారు. 76 మంది విద్యార్థులకు గాను 72 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవ్వగా నలుగురు విద్యార్థులు ఆబ్సెంట్ అయినట్లు ఆర్ పి ఆర్ పి ప్రిన్సిపాల్ శీలం సునీత తెలిపారు. 95 శాతంవిద్యార్థులు తీర్ణత సాధించినట్లు చెప్పారు. పాఠశాలకు చెందిన ఉపాధ్యాయ బృందం ని, ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను సునీత అభినందించారు.



పదో తరగతి ఫలితాలలో క్రిష్ణవేణి విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ- రామన్నపేట

పదోతరగతి పరీక్షా ఫలితాలలో మండల కేంద్రంలోని క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు మెరుగైన ప్రతిభను చాటారు. కనుతాల సాయిశ్రీ 10 జీపీఏ సాధించి అగ్రస్థానంలో నిలిచిందన్నారు. గుర్రం నిఖిల్ 9.7, మాల్గా స్పందన 9.5, ముక్కాముల మణిచరణ్ 9.5, కోడి అక్షయ్ 9.5, బోయపల్లి చరణ్ 9.0 సాధించారన్నారు. ఈ విద్యా సంవత్సరం కూడా 100 శాతం ఫలితాలు సాధించినట్లు పాఠశాల కరెస్పాండంట్ గంగుల నరేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ జె వి ఎన్ ఎస్ మణి ఈ సందర్భంగా తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను వారు అభినందించారు. విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచేలా ప్రోత్సహించిన ఉపాధ్యాయులను వారు అభినందించారు.



త్రినిటీ విద్యార్థుల ప్రభంజనం

నవతెలంగాణ-చౌటుప్పల్



చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని త్రినిటీ పాఠశాల విద్యార్థులు పదో తరగతి పరీక్ష ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించి ప్రభంజనం చాటారు. డి.అక్షిత, ఎం.దీపశ్రీ, వై.చరణ్‌తేజ్‌లు 10 జీపీఏ సాధించారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను త్రినిటీ విద్యాసంస్థల డైరెక్టర్ అండ్ ప్రిన్సిపాల్ ఉజ్జిని మంజుల, చైర్మెన్ కేవీటీ.కృష్ణారావు పూలబొకేలతో అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు రూ.25వేల నగదు,పురస్కారాలు అందజేస్తామని పేర్కొన్నారు.



అత్యుత్తమ ఫలితాలు సాధించిన గురుకుల బాలికల పాఠశాల విద్యార్థినులు

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర గురుకుల బాలికల పాఠశాల విద్యార్థినులు పదో తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించారు. పరీక్షలకు 82 మంది విద్యార్థినులు హాజరుకాగా అందులో ఏడుగురు విద్యార్థులు 10 జీపీఏ సాధించారు. సాధించిన వారిలో బి.అఖిల, పి.శిరీష, ప్రణవి, ప్రవళిక, శ్రీవల్లి, ప్రశాంతి, సుష్మిత ఉన్నారు. వంద శాతం ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపాల్ సరోజిని తెలిపారు. 10 జీపీఏ సాధించిన విద్యార్థినులను పూలబొకేలతో అభినందించారు.



శ్రీ గాయత్రి విద్యార్థుల విజయకేతనం

నవతెలంగాణ-చౌటుప్పల్



పట్టణకేంద్రంలోని శ్రీ గాయత్రి హైస్కూల్ విద్యార్థులు పదో తరగతి పరీక్ష ఫలితాల్లో అత్యుత్తమ మార్కులు సాధించి విజయకేతనం ఎగురవేశారు. ఎస్.భవానీ 9.8, సాయికుమార్ 9.8, వై.హర్షిత 9.5, ఎస్.రాహుల్ 9.0, పి.నిశాంత్ 9.0 జీపీఏ సాధించారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను శ్రీ గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ బండారు మయూర్‌రెడ్డి, కరస్పాండెంట్ భీమిడి సుభాశ్‌రెడ్డిలు అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కె.అంజనేయులు, త్రిశాలాదేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పదోతరగతి ఫలితాల్లో ఇండియా మిషన్ హైస్కూల్ హవా

నవతెలంగాణ -భువనగిరిరూరల్

పదవ తరగతి ఫలితాల్లో యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రానికి చెందిన ఇండియా మిషన్ హై స్కూల్ ఫలితాలలో ఉత్తమ ర్యాంకులు సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ రేవా ఎస్ జుడా తెలిపారు. సిహెచ్ యామిని 9.5 ర్యాంక్, ఎం అలేఖ్య 9.3 ర్యాంక్, కె భవ్య 9.3 ర్యాంకులు సాధించినట్లు, ఫలితాలలో విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తమ ఫలితాలు సాధించడానికి కృషి చేసిన ఉపాధ్యాయుల బృందానికి, విద్యార్థులు తల్లిదండ్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఆయన అభినందించారు.



పల్లె రవికుమార్ అభినందించిన బిక్షమయ్య గౌడ్

నవతెలంగాణ- ఆలేరుటౌన్

గీత కార్మిక కార్పొరేషన్ చైర్మెన్ పల్లె రవికుమార్ గౌడ్‌ని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయగా, హైదరాబాదులో బుధవారం పదవీ ప్రమాణ స్వీకారోత్సవానికి మంత్రులు గంగుల కమలాకర్, విరసనోల శ్రీనివాస్ గౌడ్, గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డిలతో కలిసి ఆలేరు మాజీ శాసనసభ్యులు బూడిద భిక్షమయ్య గౌడ్ హాజరై అభినందించారు. గీత కార్మిక కార్పొరేషన్‌చైర్మెన్ పల్లె రవికుమార్ అభినందించిన వారిలో తుంగతుర్తి శాసనసభ్యులు గాదారి కిషోర్, జిల్లా పరిషత్ చైర్మెన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి ఉన్నారు.



ఎన్ఎస్‌యూఐ మండల కోఆర్డినేటర్‌గా కొండగడుపుల ప్రవీణ్

నవతెలంగాణ-తుంగతుర్తి



మండలపరిధిలోని వెంపటి గ్రామానికి చెందిన కొండగడుపుల ప్రవీణ్‌కుమార్‌ను ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరివెంకట్ ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షుడు కందుకూరి అంబేద్కర్ తుంగతుర్తి మండల కోఆర్డినేటర్‌గా నియమించారు.ఈ సందర్భంగా బుధవారం ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల పక్షాన క్షేత్రస్థాయిలో సేవల నదిస్తున్న ఎన్ఎస్‌యూఐ నాయకులను గుర్తించి మండల కోఆర్డినేటర్‌గా తనకు బాధ్యతలు అప్పగించారు.సంఘం బలోపేతానికి కృషి చేస్తానన్నారు.తన ఎన్నికకు సహకరించిన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్నయాదవ్‌కు జిల్లా, మండలనాయకులతో పాటు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

మండలస్థాయి క్రీడాపోటీల నిర్వహణకు సన్నాహక సమావేశం

నవతెలంగాణ-నేరేడుచర్ల

ఈనెల 15 నుండి 17వ తేదీ వరకు జరగబోయే చీఫ్ మినిస్టర్ కప్-2023 మండల స్థాయి క్రీడాపోటీల నిర్వహణ కోసం, నేరేడుచర్ల మండల పరిషత్ కార్యాలయంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో క్రీడలను రామాపురం గురుకుల పాఠశాలలో నిర్వహించాలని నిర్ణయించారు.ఈ సమావేశంలో జెడ్పీటీసీ రాపోలు నర్సయ్య, ఎంపీడీఓ శంకరయ్య, తహసీల్దార్ సరిత, మండల విద్యాధికారి చత్రునాయక్,ఎస్సై నవీన్, నేరేడుచర్ల పురపాలక సంఘం మేనేజర్ అశోక్‌రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నాటుసారా తరలిస్తున్న వ్యక్తి పట్టివేత

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలపరిధిలోని పెద్దగారకుంటతండా నుండి దూపహడ్ మీదుగా నాటుసారా తరలిస్తుండగా బుధవారం తెల్లవారుజామున 10 లీటర్ల సారా తరలిస్తున్న లాలు అనే వ్యక్తిని అరెస్టు చేసినట్టు సూర్యాపేట జిల్లా టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ ఏలే శ్రీనివాస్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో తండాలలో నాటుసారా తయారు చేస్తున్నారు. గ్రామాలలో అమ్ముతున్న వారిపైన చట్టపరమైన చర్యలు ఉంటాయని ,తండాల్లో గ్రామాల్లో సారా తయారీదారుల గురించి, అమ్ముతున్న వారి గురించి తమకు సమాచారం అందించాలని కోరారు.

సుంకరి వీరన్న మృతికి పలువురు నేతల సంతాపం

నాగారం: మండల పరిధిలోని శాంతినగర్ గ్రామానికి చెందిన సుంకరి వీరన్న మంగళవారం గుండెపోటుతో బాధపడుతూ మృతి చెందాడు.అతని పార్థివ దేహానికి వైస్ఎంపీపీ గుంటకండ్ల మణిమాల పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం అతని కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5 వేల ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గుంత కండ్ల రామచంద్రారెడ్డి మండల్ నాయకులు కూరం వెంకన్న,బడేసాబ్, డాక్టర్ చారి,సర్పంచులు కుంటపల్లి సుధాకర్,నాగుల్ మీరా తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో పాడి గేదె మృతి

నవతెలంగాణ-అర్వపల్లి

మండలంలోని కొమ్మాల గ్రామ శివారులోని గ్రామానికి చెందిన పాడిరైతు బడుగుల సోమయ్యకు చెందిన పాడిగేదె విద్యుత్ షాక్ తో బుధవారం మృతి చెందింది.మృతి చెందిన పాడిగేదె విలువ రూ.80 వేలు ఉంటుందని పాడిరైతు లింగయ్య బోరున విలపించారు.ఇటీవల వీచిన ఈదురుగాలులకు విద్యుత్ స్తంభం కూలడం,మరమ్మతులు చేయకపోవడం, విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో ప్రమాదం జరిగింది.

రైతులు భూసార పరీక్షలు చేయించాలి

పెన్‌పహాడ్ :రైతులు భూసార పరీక్షలు చేయించాలని గడ్డిపల్లి కేవికే మృత్తిక శాస్త్రవేత్త ఏ.కిరణ్ తెలిపారు. మండల పరిధిలోని మాచారం గ్రామంలోని వీరబోయిన సోమయ్య క్షేత్రంలో భూసార పరీక్షకి మట్టి నమూనా సేకరణపై రైతులకు అవగాహన కల్పించి మాట్లాడుతూ భూసార పరీక్షలకు మే నెల పూర్తి అనుకూల సమయమన్నారు.భూసార పరీక్షలు చేయించుకునే రైతులు తమ పొలాల్లో మట్టిని సేకరించి అందిస్తే ఇరవైరోజుల్లో వారికి ఫలితాలు అందజేయడంతో పాటు భూసార ఆరోగ్య కార్డు అందిస్తామన్నారు.భూసార పరీక్షల ద్వారా వచ్చిన ఫలితాల ద్వారా ఏయే పంటలు వేసుకోవాలి, ఎంత మోతాదులో ఎరువులు వాడాలనే విషయం స్పష్టంగా తెలుస్తుందని వివరించారు.ఈ కార్యక్రమంలో సస్యరక్షణ శాస్త్రవేత్త డి.ఆదర్శ్, రైతులు బొల్కసైదులు, వీరబోయిన జానయ్య, నాగమ్మ శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అండగా ఎర్రజెండా

అనంతగిరి: పేదల కష్టాలకు,కన్నీళ్లకు అండగా ఎర్రజెండా ఉంటుందని సీపీఐ మండల కార్యదర్శి రాపోలు సూర్యానారాయణ అన్నారు. మేడే జెండా ఆవిష్కరణ సందర్భంగా గొండ్రియాల గ్రామంలో ఎర్రజెండా ఎగరవేసి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి కబీర్ సాబ్, లక్ష్మణరావు ,మల్లెపల్లి కోటయ్య, జుట్టు కొండ వీరయ్య, వెంకటేశ్వర్లు, వెంకటయ్య కొండ బాల పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

'డబుల్' ఇండ్ల ఎంపికలో అవకతవకలపై సమగ్ర విచారణ జరిపించాలి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

మోతే మండలం రావిపహాడ్ గ్రామంలో ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్దిదారుల ఎంపికలో జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ జరిపాలని ఆ గ్రామస్తులు డిమాండ్ చేశారు.ఈవిషయమై బుధవారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడారు.అనర్హులను తొలగించడంతో పాటు అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ కేటాయించాలని డిమాండ్ చేశారు.అర్హులైన వారికి కాకుండా వ్యవసాయ భూములు ,ఇండ్ల స్థలాలు, ఆర్థికంగా ఉన్నవారికి ప్రభుత్వ నిబంధన ప్రకారం ఇండ్లు కేటాయించొద్దన్న నిబంధనలు ఉన్నప్పటికీ ఆ నిబంధనలను తుంగలోకి తొక్కి అధికారులు, రాజకీయ నాయకులు కుమ్మక్కై డబల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్దిదారుల ఎంపిక లో అనర్హులకు చోటు కల్పించారని ఆరోపించారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టరేట్ ఏవో శ్రీదేవికి అందజేశారు.ఈ కార్యక్రమంలో రావిపహాడ్ గ్రామస్తులు వెలుగు మధు, చేగువేరా, గోపగాని లక్ష్మయ్య, సంద్ర మధు, ఇట్టమల్ల మాణిక్యమ్మ,కల్లెపెల్లి సుగుణమ్మ ,పెరుమళ్ళ నాగమణి, ఐతరజుజానమ్మ, గోపగని సతీష్, గోపగని లింగయ్య , మోత్కూరి వెంకటాచారి, అక్కిన పెల్లి సోమాచారి, అక్కినపెల్లి సైద చారి, పొద పంగి దుర్గమ్మ, పప్పుల సృజన, పొడపంగి అలివేల, పడిదల ఎల్లమ్మ, పిల్లుట్ల ఉప్పమ్మ, పగిళ్ల భద్రమ్మ, బుల్లెట్ ఎల్లమ్మ, దేవదానం, పొడపంగి ప్రభాకర్, కుచం గోపయ్య, బాపనపల్లి నాగయ్య, పొడపంగి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



సీఎం కప్ ఆటల పోటీలను విజయవంతం చేయాలి

● ఎంపీపీ ధరావత్ కుమారిబాబునాయక్

నవతెలంగాణ-చివ్వెంల



సీఎం కప్ ఆటల పోటీలను విజయవంతం చేయాలని ఎంపీపీ ధరావత్ కుమారిబాబునాయక్ పిలుపు నిచ్చారు.బుధవారం మండల కేంద్రంలోని ఎంపీపీ కార్యాలయంలో ఎంపీపీ ధరావత్ కుమారి బాబు నాయక్ అధ్యక్షతన జరిగిన సన్నాహక సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం చివ్వెంల మండల స్థాయి సీఎం కప్ ఆటల పోటీలు 15.05.2023 న సోమవారంజెడ్పీహెచ్ఎస్ చివ్వెంలలో కబడ్డీ, వాలీబాల్, ఖోఖో,అథ్లెటిక్స్ నిర్వహించనున్నట్టు తెలిపారు. క్రీడలలో పాల్గొనదలచిన వారు 15 సం. ల నుండి 36 ఏండ్ల మధ్య వయస్కులై ఉండాలన్నారు. మండల పరిధిలోని ఏదైనా గ్రామానికి చెందినవారై టీం లుగా ఏర్పడి రావాలని తెలిపారు. ఆటలలో పాల్గొనదలచిన వారు 15.05.2023న ఉదయం 09.00 వరకు జెడ్పీహెచ్ఎస్ చివ్వెంల పాఠశాలలో రిపోర్ట్ చేయాలని లేదా చివ్వెంల పీడీ రేణుక (9491659713) ని ముందస్తుగా సంప్రదించాలన్నారు.ఈ సమావేశంలో ఎంపీడీఓ లక్ష్మీ, ఎంఈఓ గోపాల్‌రావు, పీడీలు రేణుక, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని స్థానిక 34 వ వార్డులో నల్లగొండ ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అభివృద్ధి నిధులు 5 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణపనులకు మాజీ సర్పంచ్ పారా సీతయ్య, వార్డు కౌన్సిలర్ గంధం యాదగిరి శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంపీ ఉత్తమ్ నిధులతో పట్టణంలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ గంధంయాదగిరి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఆవుదొడ్డి ధనమూర్తి, కుడుముల లక్ష్మీనారాయణ,కాంపాటి శ్రీను,కాంపాటి. పుల్లయ్య, కర్ల ఆనంద్ బాబు,ఏర్పుల యాకుబ్, కాంపాటి రమేష్, సైదులు, వంశీ,రాము, పిడమర్తి మధు పాల్గొన్నారు.



జీపీలను ఆకస్మికంగా తనిఖీ చేసిన స్పెషల్ ఆఫీసర్

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మండల స్పెషల్ ఆఫీసర్ జి.అనసూయ మండలంలోబుధవారం తాటిపాముల,గుండెపురి గ్రామ పంచాయతీలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.తాటిపాముల గ్రామంలో అంగన్వాడీసెంటర్లతో పాటు నర్సరీ, గుండెపురి గ్రామంలో ఐకెపి కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా కొనుగోలు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏపీఎం సైదులు, ప్రతాప్,అంగన్వాడీ టీచర్లు, ఐకెపి సెంటర్ నిర్వాహకులు,రైతులు పాల్గొన్నారు.

పది ఫలితాలలో మెరిసిన బీసీ గురుకుల పాఠశాల విద్యార్థులు

నవతెలంగాణ-నేరేడుచర్ల

బుధవారం ప్రకటించిన పదవ తరగతి పరీక్షా ఫలితాలలో నేరేడుచర్ల మండలం రామాపురంలో బీసీ గురుకుల పాఠశాలకు చెందిన దగ్గుపాటి జగదీష్,10/10 జీపీఏ,కీతా అరవింద్ 10/10 జీపీఏతో స్టేట్ ర్యాంకును సాధించారని పాఠశాల ప్రిన్సిపాల్ బి వెంకటప్పయ్య. తెలిపారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మొత్తం 78 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని, ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు, పెద్దల సహకారంతో,ఉన్నత ఫలితాలు సాధించామని తెలిపారు.

శుభాకాంక్షలు

నవతెలంగాణ-మోతె

తెలంగాణ రాష్ట్ర గీత కార్మిక సహకార సంఘం ఆర్థిక సంస్థ కార్పొరేషన్‌చైర్మెన్‌గా ఇటీవల పల్లె రవికుమార్‌గౌడ్ పదవి బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా కోదాడ నియోజకవర్గ గౌడ జనహక్కుల పోరాట సమితి అధ్యక్షులు కారింగుల శ్రీనివాస్‌గౌడ్,వర్కింగ్ ప్రెసిడెంట్ చౌగోని శ్రీనివాస్‌గౌడ్ ఆయన్ను కలిసి బుధవారం శుభాకాంక్షలు తెలిపారు

అవినీతి చేసిన దోషులను కఠినంగా శిక్షించాలి

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

దళితబంధు పథకంలో అవినీతి చేసిన దోషులను కఠినంగా శిక్షించాలని ఎంఎస్పీ ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి కందుకూరి సోమన్న మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ వద్ద మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మహాజన సోషలిస్టు పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ఎంఎస్పీ సూర్యాపేట జిల్లా ఇన్‌చార్జి యాతాకుల రాజన్న మాదిగ అధ్యక్షతన దళిత బంధు పథకంలో అవినీతిపై జిల్లా కలెక్టరేట్ ఆఫీస్ నందు నిరసన దీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో దళితబంధు పథకం ద్వారా దళితుల్ని ఆదుకోవడం కోసం వారి జీవితాల్లో మార్పు కోసం దళిత బంధు పథకం ఏర్పాటు చేస్తే దళితులకు ఇవ్వాల్సిన 10 లక్షలు ఇవ్వకుండా కొంతమంది ప్రజా ప్రతినిధులు కమీషన్ల పేరుతో అవినీతి చేస్తున్నారని సాక్షాత్తు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించారే కానీ కానీ ఇంతవరకు వారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు.అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టరేట్ ఏవో శ్రీదేవికి అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ జిల్లా ఇన్‌చార్జి యాతాకుల రాజన్నమాదిగ, ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి బొజ్జ సైదులుమాదిగ,ఎంఎస్పీ కోదాడ నియోజకవర్గ ఇన్‌చార్జి ఏపూరి రాజుమాదిగ, నాయకులు, కందుకూరి శ్రీనివాసమాదిగ, బొడ్డు విజయ్‌కుమార్ మాదిగ,పుట్టల మల్లేష్ మాదిగ, చింత వినయ్‌బాబు మాదిగ,తాటిపాముల నవీన్‌మాదిగ, మిర్యాల చిన్నిమాదిగ, పందిటి నవీన్‌కుమార్,ఇరుగు వెంకన్న, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ కోతలతో ఇబ్బందులు

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని శ్రీనివాస్‌నగర్, భవానినగర్, బంజరాకాలనీ, టీచర్స్ కాలనీ,శ్రీమన్నారాయణ కాలనీల్లో మంగళవారం రాత్రి కరెంటు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు.విపరీతమైన ఎండలకు తట్టుకోలేక పట్టణవాసులు అనేక ఇబ్బందులు పడుతున్నారు.ఒక వైపు ఉక్కపోత మరో వైపు దోమల బెడదతో నిద్ర లేక పెద్దలు, పిల్లలు తీవ్ర అసహనానికి గురయ్యారు.పొద్దస్తమానం పనిచేసే శ్రామికులు కంటి నిండా నిద్ర పోదామంటే విద్యుత్తు లేకపోవడంతో ఇబ్బందులు పడాల్సిన దుస్థితి ఏర్పడిందని వాపోతున్నారు. ఈవల కాలంలో ఇష్టానుసారం సరఫరా నిలిచిపోతుంది. విద్యుత్ సరఫరా నిలిచిపోయిన విషయం విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకెళ్లి నా పట్టించుకోలేదని వారు వాపోయారు. వేసవిలో రాత్రి పూట విద్యుత్ కోతలు లేకుండా చూడాలని వారు కోరుతున్నారు.

కోదాడ మండలం ప్రభుత్వ పాఠశాలల ఉత్తీర్ణత 73 శాతం

నవతెలంగాణ కోదాడరూరల్

తెలంగాణ ఎస్సెస్సీ బోర్డు బుధవారం ప్రకటించిన పదో తరగతి పరీక్షా ఫలితాలో మండలం ప్రభుత్వ పాఠశాలలు 73 శాతం ఫలితాలు సాధించినట్టు మండల విద్యాధికారి సలీమ్ షరీఫ్ ఒక ప్రకటన లో పేర్కొన్నారు. మండలంలో మొత్తం 18 పాఠశాలలు (ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాల లతో కలుపుకొని) ఉండగా మొత్తం 702 మంది ఇందులో బాలురు 254 మంది,బాలికలు 448 మంది మంది పరీక్షకు హాజరు కాగా 509 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఇందులో 213 మంది బాలురు,413 మందిబాలికలు ఉత్తీర్ణులైనట్టు తెలిపారు. బాలికల ఉన్నత పాఠశాల నుండి నక్క అక్షర 9.8 ,కొండ రమ్య9.8,మైనార్టీ గురుకుల నుండి బిద్వారాక రాణి 9.8 గ్రేడ్ తో టాపర్ గా నిలిచారని తెలిపారు.పాఠశాల లో మైనార్టీ గురుకుల పాఠశాల 99 శాతం ఫలితాల్లో మండలం లో ప్రథమ స్థానం, 97 శాతం ఫలితాలతో సిసిరెడ్డి ద్వితీయ స్థానం, కొమరబండ,గుడిబండ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లు 94 శాతం ఫలితాల తో తృతీయ స్థానంలో నిలిచాయన్నారు.మొత్తం మీద ఫలితాలు సంతృప్తి కరంగా ఉన్నాయని తెలిపారు.



నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే వేముల

నవతెలంగాణ -రామన్నపేట

మండల కేంద్రంలోని జెపి ఫంక్షన్ హాల్లో, మల్లికార్జున ఫంక్షన్ హాల్ లో జరిగిన శివరాజ్ శివరాజ్ కూతురు, గొలుసుల రాజు కుమార్తె వివాహ వేడుకలకు బుధవారం నల్గొండ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి, స్థానిక మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారి వెంట నాయకులు జిల్లా వెంకటేష్, గోదాసు పృథ్వీరాజ్, ఎండి అక్రమ్, మోటే రమేష్, గొలుసుల ప్రసాద్, ఉపేందర్, వైద్యం సాయి, శ్రీకాంత్, తదితరులు ఉన్నారు.

వాసవి దేవి మందిర నిర్మాణానికి శంకుస్థాపన

నవతెలంగాణ- ఆలేరు టౌన్

మండల కేంద్రంలో బుధవారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో, శివాలయం ఆవరణలో, శ్రీ వాసవి దేవి ఆలయ నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కమిటీ కన్వీనర్ సముద్రాల సత్యం, కో కన్వీనర్ పసుపునూరి వీరేశం, సభ్యులు ఐత వెంకటేష్, పొద్దుటూరు ఉపేందర్, సముద్రాల శ్రీనివాస్, సముద్రాల సత్యం,ఐడియా శ్రీనివాస్, సముద్రాల కుమార్,సొల్లేటి ప్రకాష్, జి. అంజయ్య,గంప కృష్ణ,రవీందర్, ఎం వెంకటేష్, ఎం చంద్రమౌళి, సముద్రల రవి, ఇతర ఆహ్వానితులు పాల్గొన్నారు.



అవినీతి కేసీఆర్ ప్రభుత్వాన్ని దళితులే ఓట్లతో కూల్చివేస్తారు

నవ తెలంగాణ -భువనగిరి రూరల్

దళిత బంధు పథకం లబ్దిదారుల నుండి 3 లక్షల రూపాయల లంచం తీసుకున్న ఎమ్మెల్యేల చిట్టా తన దగ్గర ఉన్నప్పటికీ ఆ చిట్టాను బయపెట్టకుండా అవినీతిని ప్రోత్సహిస్తున్న కేసీఆర్ ప్రభుత్వాన్ని దళితులే ఓట్ల ద్వారా కూల్చివేస్తారని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్ మాదిగ, జిల్లా అధ్యక్షుడు దుబ్బ రామకృష్ణ మాదిగ హెచ్చరించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయం ముందు దళిత బంధువులు అవినీతికి పాల్పడ్డ ఎమ్మెల్యేల చిట్టా బయటపెట్టాలని ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్ పిఎస్ నాయకులు కోట రాంచందర్, చిన్నగల నరేందర్, కోట ఉపేందర్, గూడెపు మధు, కోళ్ల జహంగీర్, అన్నంపెళ్లి సతీష్, సుంచు ప్రేమ్ మాదిగ, నరేష్ , సరస్వతి , ముత్యాల లింగస్వామి మాదిగ, వంశీ పాల్గొన్నారు.



వేముల మల్లయ్య మరణం కాంగ్రెస్‌కు తీరని లోటు

నవతెలంగాణ -వలిగొండరూరల్

మండల పరిధిలోని పులిగిల్ల గ్రామ మాజీ సర్పంచ్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు వేముల మల్లయ్య మంగళవారం రాత్రి మృతిచెందాడు. బుధవారం ఆ పార్టీ శాఖ అధ్యక్షులు బుగ్గ వెంకటేశం మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గోలిగూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు కంచి రాములు, నాయకులు పాశం స్వామి, పల్లం భాస్కర్ , బుగ్గ బీరప్ప, ఫైళ్ల నర్సిరెడ్డి, పల్లెర్ల యాదయ్య గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికుడు నర్సింహ కుటుంబాన్ని ఆదుకోవాలి



- భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గొరిగె సోములు

నవతెలంగాణ- రామన్నపేట

భవన నిర్మాణ కార్మికులు ఎర్రోళ్ళ నర్సింహ్మ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు గొరిగె సోములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని వెల్లంకి గ్రామంలో అకస్మాత్తుగా మృతి చెందిన ఎర్రోళ్ళ నర్సింహ్మ భౌతిక కాయంపై సిఐటియు ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వృత్తిపై ఆధారపడి జీవనం సాగిస్తు మరణించిన భవన నిర్మాణ కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని అన్నారు. భవన నిర్మాణ కార్మికులకు ఆరోగ్య భద్రత కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష కార్యదర్శులు వంగాల మారయ్య, జంపాల మహేష్, నరసింహ, జింక కుమార్ పాల్గొన్నారు.

ఉపాధి హామీ పని చేసిన వికలాంగులకు వెంటనే డబ్బులు చెల్లించాలి

- ఎన్‌పీఆర్‌డీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు స్వరూపంగా ప్రకాష్ వనం ఉపేందర్

నవతెలంగాణ -భువనగిరి రూరల్



ఉపాధి హామీలో పనిచేసిన వికలాంగులకు వెంటనే డబ్బులు చెల్లించాలని ఎన్‌పీఆర్‌డీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సురుపంగా ప్రకాష్, వనం ఉపేందర్ డిమాండ్ చేశారు . బుధవారం కలెక్టరేట్ ఎదుట నిర్వహించిన ధర్నాలో వారు మాట్లాడారు. ఉపాధిహామీలో సాధారణ కూలీలకు కేటాయించిన పనులను వికలాంగులకు కేటాయిస్తే వారు ఎలా చేస్తారని, అష్ట కష్టాలకు ఓర్చి సాధారణ కూలీలకు కేటాయించిన పనిని కూడా వికలాంగులు పూర్తి చేస్తే నెల రోజులు గడుస్తున్నా వారికి ఇంతవరకు డబ్బులు ఇవ్వని పరిస్థితుల్లో ప్రభుత్వాలు ఉండడం చాలా బాధాకరమనారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మహిళా విభాగం జిల్లా కన్వీనర్ కొత్త లలిత, భువనగిరి మండల అధ్యక్షులు కేతావత్ మురళి నాయక్ , దోర్నాల పారిజాత, జట్టంగి కొమరయ్య, వెంగళ రాఘవులు, రచ్చ శ్రీను, కే బాలరాజ్, ఏ గోపాల్, గంటల రాంరెడ్డి, టి శంకరయ్య ఇంద్రాల యాదయ్యలు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులకు పరిహారమివ్వాలి



- వైఎస్సార్ టీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి నరేష్

నవతెలంగాణ-ఆలేరురూరల్

ఇటీవల కురిసిన వర్షాలకు తడిసిన వడ్లు మొలకెత్తాయని, నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని వైఎస్సార్‌టీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి గ్యార నరేష్ అన్నారు. బుధవారం మండలంలోని దిలావర్పూర్ గ్రామంలో ఐకేపీ సెంటర్ దగ్గర ధర్నా నిర్వహించి మాట్లాడారు. రాష్ట్రంలో అకాల వర్షాలకు పంట నష్టపోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరకు ప్రభుత్వం కొనుగోలు చేయాలన్నారు. కొనుగోలు చేసిన 48 గంటల్లోగా అకౌంట్లో డబ్బులు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ముదుగుల రాజుకుమార్ ,గంపల రంజిత్, రాగల్ల విజయ్, ప్రవీణ్ ,శ్రీధర్ ,సురేందర్, శ్రీరాములు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనానికి హాజరు కావాలి

నవతెలంగాణ- ఆలేరు రూరల్

మండలంలోని శ్రీనివాస్ పురం గ్రామంలో బీఆర్ఎస్ గ్రామశాఖ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆ పార్టీ మండల అధ్యక్షుడు గంగుల శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ ఈనెల 13న కొల్లూరు గ్రామంలోని కేసీఆర్ ఫంక్షన్ హాల్ లో జరిగే ఆత్మీయ సమ్మేళనానికి గ్రామం నుండి కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి మామిడాల అంజయ్య ,యువజన విభాగ అధ్యక్షులు మామిడాల భాను, సర్పంచులు వడ్ల నవ్య శోభన్ బాబు ,కోటగిరి పండరి గ్రామ శాఖ అధ్యక్షులు అంజయ్య, నాయకులు రవి ,సత్యనారాయణ, మధు, నరసమ్మ, చంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

రేషన్ డీలర్ల భర్తీకి నోటిఫికేషన్

నవతెలంగాణ- రామన్నపేట

ఖాళీగా ఉన్న చౌక ధరల దుకాణా డీలర్ల భర్తీ కోసం ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసిందని, మండల వ్యాప్తంగా ఐదు దుకాణ డీలర్లు ఖాళీగా ఉన్నాయని, అర్హత ఉండి ఆసక్తి కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని స్థానిక తహసిల్దార్ వలిగొండ ఆంజనేయులు తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలో తుమ్మలగూడెం-2(ఎక్స్ సర్వీస్, ఓసి), కొమ్మాయిగూడం(ఓసి ఉమెన్), దుబ్బాక(బిసి డి ఉమెన్), వెల్లంకి-1(ఓసి ఉమెన్, వెల్లంకి-3(ఎస్సీ ఉమెన్) చౌక ధరల దుకాణ డీలర్ షిప్ లు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. డివిజన్ వ్యాప్తంగా 34 చౌక ధరల దుకాణాల డీలర్లు ఖాళీగా ఉన్నాయన్నారు. ఈనెల 10 నుంచి వచ్చే నెల 9 వరకు దరఖాస్తులు స్వీకరిస్తారని, పూర్తి చేసిన దరఖాస్తులు చౌటుప్పల్ రెవిన్యూ డివిజన్ కార్యాలయంలో పని దినాలలో అందజేయాలన్నారు. మరిన్ని వివరాల కోసం తహసీల్దార్ కార్యాలయంలో సంప్రదించాలని ఆయన సూచించారు.



ఆంజనేయులు కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ -భువనగిరి రూరల్

మండలంలోని పెంచికల్ పహాడ్ గ్రామంలో కరెంట్ షాక్ గురై మృతి చెందిన యువ రైతు సుబ్బురు ఆంజనేయులు కుటుంబాన్ని భువనగిరి ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డి బుధవారం పరామర్శించారు.అనంతరం గ్రామ రైతు కోఆర్డినేటర్ బల్లా రవి కుమారుని వివాహమైన సందర్భంగా ఎమ్మెల్యే ఇంటికి వెళ్లి నూతన వధూవరులను ఆశీర్వదించారు. బీఆర్ఎస్ నాయకులు సిలివేరు బిక్షపతి సతీమణి కాలు ఫ్యాక్చర్ సందర్భంగా ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ గడ్డం కొండల్ రెడ్డి, జడ్పిటిసి సుబ్బురు బీరు మల్లయ్య, జిల్లా గ్రంథాలయ చైర్మన్ జడల అమరేందర్ గౌడ్, భువనగిరి మండల పార్టీ అధ్యక్షుడు జనగాం పాండు, జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు సిలివేరు యేసు, మండల యువజన వర్కింగ్ ప్రెసిడెంట్ సిలివేరు మధు, బాల్ల రాములు, నాయకులు జనగాము మహేష్, బాల మల్లేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు గోప నరసింహ, గోప మల్లేష్, సిలివేరు బిక్షపతి, సుబ్బు రవి, సుబ్బు శ్రీశైలం, సూబ్బురు గణేష్, లు పాల్గొన్నారు.



భువనగిరి గుడిసె వాసులకు సీపీఐ(ఎం) అండ

భువనగిరి :పట్టణంలోని జూనియర్ కళాశాల ఆవరణలో 15 ఏళ్లుగా నివాసం ఉంటున్న గుడిసె వాసులకు డబల్ బెడ్ రూము ఇచ్చేవరకు ప్రస్తుతం సింగన్నగూడెంలో గుడిసెలు వేసుకోవడానికి స్థలం చూపని అక్కడ వెంటనే మౌలిక వసతులు కల్పించాలని సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ అన్నారు. బుధవారం గుడిసె వాసులను కలిసి వారు సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మాయ కృష్ణ మాట్లాడుతూ డబల్ బెడ్రూంలు లు సమస్యలు పరిష్కరించకుండా అధికారులు పోలీసుల చే బలవంతంగా గుడిసెలు ఎత్తివేశారని తెలిపారు. ప్రస్తుతానికి గుడిసెలు వేసుకొని నివాసముంటున్న నిరుపేదలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగన్నగూడెం శాఖ కార్యదర్శి చింతల శివ మహేష్, కుశంగల యాదగిరి, యాకూబ్ అక్కడ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు .

వెంకట శ్రీనివాస్‌కు ఘన సన్మానం

ఆలేరుటౌన్ : ఆలేరు ఎస్ హెచ్ ఒ,ఎస్ ఐ గా పదవీ బాధ్యతలు చేపట్టిన వెంకట శ్రీనివాసుని బుధవారం పోలీస్ స్టేషన్ ఆవరణలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పసుపునూరి వీరేశం, పట్టణ అధ్యక్షులు ఐత వెంకటేష్,సభ్యులు సముద్రాల సత్యం, సముద్రాల కుమార్,ములుగు బద్రీనాథ్,చోల్లేటి ప్రకాష్, ఎం చంద్రమౌళి ,ఎం వెంకటేష్, సిహెచ్. రాజేశ్వర్, సిహెచ్ నాగయ్య, ఐడియా శ్రీనివాస్, సముద్రాల రవి, గాంధ అంజయ్య, జి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం కప్ క్రీడా పోటీలకు దరఖాస్తు చేసుకోవాలి

ఎంపీడీఓ విజయ కుమారి

నవతెలంగాణ-పెద్దవూర

పెద్దవూర మండలంలోని అన్ని గ్రామాల యువతి, యువకులు 15ఏండ్ల నుండి 36 ఏండ్ల లోపుగల ఆసక్తి గల క్రీడాకారులు సీఎం కఫ్ క్రీడా పోటీలకు దరఖాస్తులు చేసుకోవాలని ఎంపీడీఓ విజయకుమారి బుధవారం సూచించారు. ఈ నెల 15 నుంచి 17 వతేదీవరకు మండలంలో నిర్వహించనున్న చీఫ్ మినిస్టర్స్ కప్ 2023 క్రీడల పోటీలలో భాగంగా అథ్లెటిక్స్ పురుషులు, మహిళలు, ఫుట్బాల్ పురుషుల కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలలో ఆసక్తి గల క్రీడాకారులు ఈ నెల 12 లోగా పెద్దవూర ఎంపీడీఓ కార్యాలయంలో పేరు నమోదు చేసుకోవాలని మండల ఎంపీడీఓ విజయ కుమారీ తెలిపారు. క్రీడల్లో పాల్గొనేవారు ఈ నెల 17 తేదీవరకు జెడ్పీహెచ్ఎస్ పెద్దవూర ఉన్నత పాఠశాల నందు సంప్రదించాలని తెలిపారు. ఈ నెల 15 నుండి 17 వరకు మండలకేంద్రంలో మండల స్థాయి,మే 22 నుండి మే 24 వరకు జిల్లాలో జిల్లా స్థాయి, మే 28 నుండి మే 31 వరకు రాష్ట్రములో రాష్ట్ర స్థాయిలో క్రీడా పోటీలు నిర్వహణ ఉంటుందని తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు యువతీ, యువకులు మండల స్థాయిలో ఎంపీడీఓలకు మే 12లోగా దరఖాస్తు చేయాలని కోరారు.



కంచర్ల కృష్ణారెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల పట్టణంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంచర్ల కృష్ణారెడ్డి జన్మదినం వేడుకలు బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నకిరేకల్ మాజీ శాసనసభ్యులు ఉద్దీపన చైర్మెన్ వేముల వీరేశం హాజరై శుభాకాంక్షలు తెలిపారు. కనకదుర్గ సెంటర్లో కేకులు కట్ చేసి అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సుంకరి ధనమ్మ యాదగిరి, ఉరుమడ్ల సర్పంచ్ కంచర్ల శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ పెద్దగోని సత్తయ్య, బీఆర్ఎస్ మాజీ మండల పార్టీ అధ్యక్షులు కాటం వెంకటేశం, కోఆర్డినేటర్ అద్దెల లింగారెడ్డి, వెంబావి సర్పంచ్ అద్దెల నర్సిరెడ్డి, వెలిమినేడు సర్పంచ్ దేశబోయిన మల్లమ్మ, ఏనుగు రఘుమారెడ్డి, బట్టు ఐలేష్, ఎదులపూరి కృష్ణ, ఏర్పుల పరమేష్ ,కుక్కల మోహన్, తోకల సత్తిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



అర్హులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలి

నవతెలంగాణ-మోతె

అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇవ్వాలని మండలపరిధిలోని ఉమ్మడి రావిపాడు గ్రామస్తులు డిమాండ్ చేశారు.ఈ విషయమై బుధవారం మండలకేంద్రంలో ధర్నా నిర్వహించారు.తహసీల్దార్ యాదగిరికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామంలో గ్రామసభ నిర్వహించకుండా, సమాచారం ఇవ్వకుండా రాజకీయ నాయకులు, అధికారులు ఒప్పందం చేసుకున్నారన్నారు. పెద్ద గ్రామమైన రవి పహాడ్ గ్రామానికి తక్కువ ఇండ్లు ఇచ్చి అతి చిన్న గ్రామమైన అప్పన్నగూడెం గ్రామానికి ఎక్కువ ఇండ్లు కేటాయించడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు సోమగాని మల్లయ్య,గోపయ్య,మధు, ఉప్పలయ్య, పి.అలివేలు, దేవదానం, ఉప్పుల ఎల్లమ్మ ఉప్పమ్మ,కె.ఎల్లయ్య, పి.భద్రయ్య పి.దుర్గయ్య పాల్గొన్నారు.

డిజిటల్ లావాదేవీలపై అవగాహన కలిగి ఉండాలి

నవతెలంగాణ-చివ్వెంల

డిజిటల్ లావాదేవీలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సుందరి కిరణ్‌కుమార్ అన్నారు.బుధవారం మండలంలోని చందుపట్ల గ్రామంలో అజాదీకా అమృత మహోత్సవం - 2.0 లో భాగంగా ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ లావాదేవీలపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన జిల్లా ఎల్‌డీఎం చింతలబాపూజీతో కలిసి మాట్లాడారు.బ్యాంకింగ్,ఇతర ఆర్థికసేవలు, డిజిటల్ బ్యాంకింగ్ లావాదేవీల ప్రయోజనాలు, ఓటీపీ ఇతరులకు చెప్పడం వల్ల కలిగే నష్టాలపై సంఘాల సభ్యులకు వివరించారు.ఈ కార్యక్రమంలో డీపీఎం రత్తయ్య, ఎంపీటీసీ కోడి బండ్లయ్య భీమ్లాతండా సర్పంచ్ ధరావత్ హముడా, మండల సమాఖ్య అధ్యక్షురాలు తూముల జయలక్ష్మీ ఏపీఎం రాంబాబు, సీసీ రమణ, వీఓఏ అనిత, లావణ్య, శ్రావణి, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

పదిలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రతిభ





బీబీనగర్





భూదాన్‌పోచంపల్లి

నవతెలంగాణ- బీబీనగర్

పదవ తరగతి ఫలితాల్లో మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచిన రు బట్టుగూడెం పాఠశాల చెందిన బానోతు జస్వంత్ 9.5 జిపిఏతో మండల టాపర్ గా నిలిచాడు మండల వ్యాప్తంగా 8 ప్రభుత్వ పాఠశాలలో 245 మంది విద్యార్థులు పరీక్షలు రాయిగా 198 మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనట్టు మండల విద్యాధికారి నాగవర్ధన్ రెడ్డి తెలిపారు మండల వ్యాప్తంగా 81 శాతం తీర్ణత సాధించినట్లు ఆయన అన్నారు.

బీసీ గురుకుల పాఠశాలలో వందశాతం ఉత్తీర్ణత

మండల కేంద్రంలో ఉన్న మహాత్మ జ్యోతిబాపూలే బిసి బాలికల పాఠశాలలో 76 మంది విద్యార్థులకు గాను 76 మంది పుట్టిన సాధించినట్లు వీరిలో 10 జిపిఏ ఇద్దరు సాధించగా తొమ్మిది నుంచి పది జిపిఏ 30 మంది ఏడు నుంచి తొమ్మిది జిపిఏ 44 మంది ఉత్తీర్ణత అయినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ హలిముద్దీన్ తెలిపారు. జి చందన, శ్రావ్య 10 జీపీఏ సాధించినట్లు తెలిపారు.

ప్రవేట్ పాఠశాలలో మాంట్సోస్సోరి టాప్

బుధవారం నాడు వెలవడిన పదోతరగతి పరీక్షల్లో మండలంలోని ఉన్న ప్రైవేటు పాఠశాలలో మాంటిస్సోరి పాఠశాల విద్యార్థులు 71 మంది గాను 71 మంది ఉత్తీర్ణత సాధించి మండల టాపర్ గా పాఠశాల నిలిచిందని, పది జీపీఏ ముగ్గురు విద్యార్థులు సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపల్ లహరిచంద్ర తెలిపారు 10 జిపిఏ సాధించిన విద్యార్థులు ఎం మేఘన, బి నందిని, కే సాత్వికలఅని తెలిపారు.

పదోతరగతి పబ్లిక్ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన ఆణిముత్యాలు

భూదాన్‌పోచంపల్లి : బుధవారం వెలువడిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ప్రతిభ ఘనపరిచిన ఆణిముత్యాలు టీఎస్ మోడల్ స్కూల్ కు చెందిన భూతరాజు చందన పది జీపీఏ లక్ష్మీ పూజిత 9.8 జిపిఏ గౌతమి పాఠశాలకు చెందిన రుద్ర ఐశ్వర్య 10 జీపీఏ రుద్ర శిరీష 9.8 జిపిఏ కృష్ణవేణి పాఠశాల కు చెందిన చింతకుంట్ల వర్షిని 10 జీపీఏ ప్రణీతి రెడ్డి 9.8 జిపిఏ సరస్వతి విద్యా మందిర్ పాఠశాల కు చెందిన పూర్ణ శేఖర్ 9.8 జిపిఏవిద్యార్థులు ప్రతిభ కనబరిచారు ఆయా పాఠశాల కరస్పాండెంట్లు విద్యార్థులను అభినందించారు .



క్రీడాకారులకు బహుమతుల ప్రదానం

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

స్థానిక ఎన్జి కళాశాలలో నిర్వహించిన వార్షిక క్రీడా పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు బుధవారం బహుమతుల ను అందజేశారు. అదేవిధంగా 2022 -23 విద్యా సంవత్సరంలో అంతర్జాతీయ, జాతీయస్థాయిలో అంతర్ విశ్వవిద్యాలయాల స్థాయిలో ప్రాతినిధ్యం వహించిన కళాశాల క్రీడాకారులకు నాగార్జున కళాశాల అల్లుమ్ని అసోసియేషన్ ప్రోత్సలంతో కస్తూరి ఫౌండేషన్ వారి సహకారంతో దాదాపు 60 మంది క్రీడాకారులకు 40 వేల రూపాయల విలువగల ట్రాక్ షఉట్లు బహుకరించడం జరిగింది. ఆర్థిక సహకారాన్ని అందించిన కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ శ్రీ కస్తూరి శ్రీ చరణ్ కు కళాశాల యాజమాన్యం ప్రత్యేక ధన్యవాదాలు తెలిపింది. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఘన్ శ్యామ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ విద్యావేత్త ఎంవీ. గోనా రెడ్డి లయన్ అంజి రెడ్డి, కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు సుంకరి రాజారాం, ప్రధాన కార్యదర్శి బోనగిరి దేవేందర్, కృష్ణ కౌండిన్య, అదేవిధంగా కళాశాల క్రీడా కమిటీ మెంబర్స్ వెంకట్ రెడ్డి, యాదగిరి రెడ్డి కళాశాల ఫిజికల్ డైరెక్టర్ కడారి మల్లేష్ , దుర్గాప్రసాద్, వెంకటేశం, క్రీడాకారులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శుల ధర్నాకు బీజేపీ మద్దతు

నవ తెలంగాణ భువనగిరి రూరల్

జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలని కోరుతూ బుధవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించగా, బీజేపీ రాష్ట్ర నాయకులు గూడూరు నారాయణరెడ్డి మద్దతు తెలిపిమాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఆరే రాజు, ప్రధాన కార్యదర్శి వీసం నరేందర్, వెంకటేష్, శ్రీనివాస్,శివ,స్వరూప, అలివేలు, మమత, స్వామి, మహేందర్, రామకృష్ణ, కృష్ణయ్య, సంతోష్, దాసరి పద్మా రెడ్డి, చంద్రయ్య యాదవ్, అనిల్ కుమార్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

కంటివెలుగును సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-గరిడేపల్లి

మండలంలోని రాయినిగూడెం గ్రామపంచాయతీ పరిధిలో కంటి వెలుగు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా అందరూ పాల్గొన్ని ఈ యొక్క చక్కటి అవకాశాన్ని సద్వినియోగపర్చుకోవాలని సర్పంచ్ దోసపాటి స్వరూపభిక్షం కోరారు.బుధవారం ఆమె విలేకర్లతో మాట్లాడారు.ఈ సమావేశంలో ఎంపీటీసీ బల్దూరి సందీప్, ఉప సర్పంచ్ వీరప్రసాద్, వార్డ్ మెంబర్ లు,డాక్టర్ మౌనిక, అశోక్, ఆర్థమెటిషియన్ నర్మద, గ్రామ పంచాయతీ కార్యదర్శి పోయిల సురేష్, ఆశావర్కర్లు సరిత, నాగమణి, అరుణ,రూప, గ్రామ పంచాయతీ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

చిటిక వ్యాధి నివారణకు వ్యాక్సినేషన్ అందించాలి

నవతెలంగాణ-చిట్యాలటౌన్

ప్రస్తుతం కురుస్తున్న వర్షాల కారణంగా మొలకెత్తిన గడ్డిని జంతువులు మేయటం ద్వారా ఆరోగ్యంగా ఉన్న గొర్రెలు కూడా చిటిక వ్యాధితో చనిపోయే ప్రమాదం ఉన్నదని దాని నివారణ కోసం జంతువులకు వ్యాక్సినేషన్ చేయించాలని జీఎంపీఎస్ జిల్లా కార్యదర్శి అవిశెట్టి శంకరయ్య తెలిపారు. బుధవారం చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని వెంకటాపురంలో గొర్రెలకు ఈటీ వ్యాక్సిన్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర బుర్ర సత్యనారాయణ, చిరబోయిన నరసింహ, చిరబోయిన పులేందర్, యాదయ్య శ్రీశైలం, లింగమ్మ నరసింహ, లింగస్వామి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు..



ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతా

నవతెలంగాణ-దేవరకొండ

దేవరకొండ మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతా అని దేవరకొండ శాసన సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ తెలిపారు. బుధవారం దేవరకొండ పట్టణంలోని 11వ వార్డులో రూ.10లక్షలతో చేపడుతున్న సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూపట్టణంలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని ఆయన తెలిపారు. మున్సిపాలిటీల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నర్సింహ,జడ్పీటీసీలు మారుపాకుల అరుణసురేష్ గౌడ్,కేతవత్ బాలు, వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్,స్థానిక కౌన్సిలర్ తస్కిన్ సుల్తానా, కమిషనర్ వెంకటయ్య, ఏఈ రాజు, బిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల రాజు,తౌఫిక్ ఖాద్రీ,ముడవత్ జయప్రకాష్ నారాయణ,బొడ్డుపల్లి కృష్ణ,ఇలియస్,వాజిద్ పాషా,వాడిత్య బాలు,మైబెల్లి, సోఫీ,కుంభం నరేష్ గౌడ్,కమోజీ మురళి, తదితరులు పాల్గొన్నారు.

భానుడి భగభగతో పెరిగిన ఉక్క పోత

నవతెలంగాణ -ఆలేరుటౌన్



ఆలేరు పట్టణంలో భానుడి భగభగతో గత రెండు రోజుల నుండి తీవ్రమైన ఎండలు ఉక్కపోతతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. 10 దాటిందంటే ఎండలు మండుతున్నాయి. తప్పనిసరి పరిస్థితి అయితే, తప్ప ఇంటి నుంచి బయటకు రాకూడదని డాక్టర్లు చెబుతున్నారు. నేటి నుంచి రాష్ట్రంలో ఎండ తీవ్రత మరింత పెరగనుందని వాతావరణ శాఖ తెలిపింది. బుధవారం, గురువారం ఉమ్మడి నల్లగొండ లోని నల్లగొండ, యాదాద్రి భువనగిరి ,సూర్యాపేట ల లో వచ్చే రెండు రోజుల పాటు పగటిపూట సగటున 40 నుంచి 44 డిగ్రీల మధ్య నమోదయ్యే అవకాశం ఉందని అందవలన ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలి, అవసరమైతే తప్ప బయటకు వెళ్లకూడదు అని పేర్కొంది.

ఉత్తమ ప్రతిభ కనబరిచిన జెడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులు

నవతెలంగాణ-అనంతగిరి

జెడ్పీహెచ్ పాఠశాల విద్యార్థులు ఉత్తమఫలితాలు సాధించడం అభినందనీయమని ఎంఈఓ సలీం షరీఫ్ అన్నారు.మండలంలోని ఐదు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు నూరు శాతం ఫలితాలు సాధించినట్లు బుధవారం తెలిపారు. మండలంలో ఏడు ఉన్నత పాఠశాలలు ఉండగా పాలవరం పాఠశాలలో 25/ 25 మంది, త్రిపురారం పాఠశాలలో 18 /18, వాయల సింగారం పాఠశాలలో 15/15 మంది, అమీనాబాద్ పాఠశాలలో 14 /14 మంది, అనంతగిరి పాఠశాలలో 21 /21 మంది ఉత్తీర్ణులై నూరు శాతం ఫలితాలు సాధించారని తెలిపారు. పాఠశాలలో 20/21మంది, శాంతినగర్ పాఠశాలలో30/37 మంది ఉత్తీర్ణులైనట్లు తెలిపారు. మండలంలో పాలవరం ఉన్నత పాఠశాల నుండి 9.7 గ్రేడ్‌తో పనసా వీరలక్ష్మి మండల మొదటి ర్యాంకు సాధించినట్లు తెలిపారు. మండలం మొత్తంలో 151 మంది పరీక్షలకు హాజరు కాగా 143 మంది ఉత్తీర్ణులు 95 శాతం ఫలితాలు సాధించినట్లు తెలిపారు.100 శాతం శాతం ఫలితాలు సాధించిన ప్రధానోపాధ్యాయులకు ఉపాధ్యాయులకు విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

పల్లె రవికుమార్‌కు శుభాకాంక్షలు

నవతెలంగాణ-మర్రిగూడ

తెలంగాణ రాష్ట్ర కల్లుగీత పారిశ్రామిక సహకార సంస్థ కార్పొరేషన్ చైర్మన్‌గా బుధవారం ప్రమాణ స్వీకారం చేసిన తెలంగాణ ఉద్యమకారుడు,రాష్ట్ర జర్నలిస్ట్ ఫోరం అధ్యక్షులు పల్లె రవికుమార్ గౌడ్‌ను హైదరాబాదులో మర్రిగూడ మండలానికి చెందిన పలువురు నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఆత్మీయ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దళిత బంధు జిల్లా డైరెక్టర్ లవంగి నరసింహ, బీఆర్ఎస్ జిల్లా నాయకులు చెరుకు లింగం గౌడ్,గీత పనివారాల సంఘం రాష్ట్ర నాయకులు ఎరుకల నిరంజన్ గౌడ్, నామపురం ఎంపిటిసి సరిత నగేష్, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఐతగోని వెంకటయ్య,బుర్కల లక్ష్మయ్య,బిఆర్ఎస్ మండల, జిల్లా నాయకులు,గీత కార్మిక సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నమెంట్ ప్రీమియర్ లీగ్ పోస్టర్ రిలీజ్

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నందికొండ మున్సిపాలిటీలో ఈనెల 12 తేదీ నుండి18 తేదీ వరకు ఎంసీకేఆర్ యువజన సంఘం ఆధ్వర్యంలో జరగనున్న నల్లగొండ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ పోస్టర్‌ను బుధవారం నాగార్జునసాగర్ హిల్ కాలనీలో నందికొండ మున్సిపల్ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఈర్ల రామకృష్ణ,(ఆర్.కె) నాగ శిరీష్ మోహన్ నాయక్, ఆదాస్ నాగరాణి విక్రమ్, రమావత్ మంగతా నాయక్,హీరేకర్ రమేష్ జి.అయిబ్,టోర్నమెంట్ నిర్వాహకులు సైదాచారి,భాస్కర్,శివకుమార్ వర్షిత్,సాయి,శివ,నహీద్,విజయ్ తదితరులు పాల్గొన్నారు.

పలువురిని పరామర్శించిన వీరేశం

నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని తాటికల్ గ్రామానికి చెందిన పొడుపు గంటి సరోజనమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. బుధవారం మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆమె మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మర్రూరు మాజీ ఎంపిటిసి బరిశెట్టి బాలరాజు అనారోగ్యంతో బాధపడుతుండగా ఆయనను పరామర్శించి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు.గోరెంకపల్లి గ్రామానికి చెందిన చెట్టిపల్లి వెంకన్న, జాజుల మదన్ ప్రమాదవశాత్తు గాయపడి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా వారిని పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ధర్నా

నవతెలంగాణ-నకిరేకల్

తడిసిన ధాన్యాన్ని గిట్టుబాటు ధరకు కొనుగోలు చేయాలని వైఎస్సార్ తెలంగాణ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కొమ్ము శోభ డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని తాటికల్, చందుపట్ల గ్రామాలలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అకాల వర్షాలతో కేంద్రాల వద్ద సరైన వసతులు లేక ధాన్యం తడిసి రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి తడిసిన ధాన్యానికి మద్దతు ధర చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

వీఓఏల సమ్మెకు జీపీ కార్మికుల మద్దతు

నవతెలంగాణ-నాంపల్లి

మండల కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయం ముందు జరిగే వీఓఏల నిరవధిక సమ్మె 24వ రోజు తెలంగాణ గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) మండల కమిటీ మద్దతు తెలిపింది. ఈ సందర్భంగా ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి మాట్లాడారు. ఐకెపి, వీవోఏల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యపు వైఖరిని వీడి తక్షణమే న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం చర్చలకు పిలిచి పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వీవోఏల సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కే.సైదాబేగం, ఎస్‌కే. ఫర్హానా, నాంపల్లి రోజా రాణి, వెంకటమ్మ, చంద్రకళ, సుజాత, భవాని, బిక్షపమ్మ, వసుమతి, రామలింగమ్మ, శ్రీలత, దీప, సౌమ్య, సంతోష, తెలంగాణ గ్రామ పంచాయితీ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) మండలాధ్యక్షుడు నాంపల్లి నరేష్, ఏదుళ్ళ రవితేజ, వెంకటయ్య, మరియమ్మ, తదితరులు పాల్గొన్నారు.



ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలి

● పోలీస్ స్టేషన్‌లను సందర్శించిన ఎస్పీ

నవతెలంగాణ-హాలియా

ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని ఎస్పీ అపూర్వరావు అన్నారు. బుధవారం ఆమె మిర్యాలగూడ సబ్ డివిజన్ పరిధిలోని హాలియా, నిడ్మనూర్ పోలీస్ స్టేషన్‌లను సందర్శించి పోలీస్ స్టేషన్‌లో సిబ్బంది పని తీరు గురించి తెలుసుకొని రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధికారులు, సిబ్బంది ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పైన వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా భరోసా కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ డీఎస్పీ వెంకటగిరి, హాలియ సిఐ గాంధీ నాయక్, హాలియా యస్.ఐ క్రాంతి కుమార్, నిడ్మనూర్ యస్.ఐ శోభన్ బాబు, పోలీస్ స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల విజయ దుందుభి

● అత్యుత్తమ మార్కులతో సత్తా చాటిన విద్యార్థులు

● జిల్లా రాష్ట్ర స్థాయిలో ర్యాంకుల పంట



నవతెలంగాణ-పెద్దవూర

పది, ఇంటర్మీడియట్ 2023 పరీక్ష ఫలితాలలో పెద్దవూర మండలం గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. బుధవారం ప్రకటించిన పదవ తరగతి ఫలితాలలో వంద శాతం ఫలితాలు సాధించారు.రమావత్ సాయికుమార్ 10కి 10 జీపీఏ సాధించారు.అలాగే నవీన్, పవన్ కళ్యాణ్ తరుణ్ 9.8 జీపీఏ సాధించారు. 90 కి పైగా 11 మంది విద్యార్థులు జిపిఏ సాధించారు. మంగళవారం వెలువడిన ఇంటర్ ఫలితాలలో కూడా విజయ దుందుభి మోగించి. సెకండియర్ లో 70 మంది విద్యార్థులకు 69 మంది,ఫస్ట్ ఇయర్ లో 72 మందికి 70 మంది ఉత్తీర్ణులయ్యారు. ఇంటర్ సెకండియర్ లో ఎంపిసి విభాగంలో సందీప్ 947,బైపిసి విభాగంలో బి.నవీన్ 961 మార్కులు సాధించారు. గురుకుల,కళాశాల, పాఠశాల విద్యార్థులకు అత్యుత్తమ మార్కులు సాధించి పెద్దవూర మండలానికి రాష్ట్రస్థాయిలో పేరు తీసుకొచ్చారు. వీరందరినీ ప్రిన్సిపాల్ లక్ష్మీకాంత్‌రెడ్డి, సిబ్బంది, తల్లిదండ్రులు అభినందించారు.









కంచర్ల కృష్ణారెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-చిట్యాల

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంచర్ల కృష్ణారెడ్డి జన్మదినం సందర్భంగా చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామానికి రామలింగేశ్వర స్వామి దేవస్థానం వద్ద జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఉరుమడ్ల యాదవ సంఘమునకు ఎంపీటీసీ పెద్దబోయిన సత్తయ్యయాదవ్ సమకూర్చిన వంట పాత్రలను నల్గొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి యాదవ సంఘం సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సుంకరి ధనమ్మ యాదగిరిగౌడ్, ఎంపీటీసీల ఫోరమ్ మండల అధ్యక్షులు పెద్దబోయిన సత్తయ్యయాదవ్, సర్పంచ్ కంచర్ల శ్రీనివాస్‌రెడ్డి, ఉపసర్పంచ్ ఉయ్యాల లింగయ్య, గ్రామశాఖ అధ్యక్షులు ఉయ్యాల నాగరాజు, కార్యదర్శి దోటి భిక్షం, గుత్తా అమరేందర్ రెడ్డి, సుంకరబోయిన నర్సింహ యాదవ్, సాగర్ల భిక్షం యాదవ్, ఐతరాజు వెంకన్న, ఏనాల పురుషోత్తం రెడ్డి, ఆడేపు భిక్షం, ఎరుకొండ నర్సింహ, బొడ్డు శ్రీనివాస్ యాదవ్, మర్రి సురేష్ , అనగంటి సైదులు,బెలిజ సత్యం, సాగర్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

24వ రోజుకు చేరిన వీఓఏల సమ్మె

నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదురుగా ఐకేపీ, వీఓఏలు చేపట్టిన నిరవధిక సమ్మె బుధవారం 24వ రోజుకు చేరుకుంది. సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య సమ్మెకు సంఘీభావం తెలిపి మాట్లాడారు. గత 24 రోజులుగా వీఓఏలు సమ్మె చేస్తున్న ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన రావడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రభుత్వం ఆలస్యం చేయకుండా విఓఎల సమస్యలు పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల వివోఏలు పాల్గొన్నారు.

గీతా విద్యాలయం విద్యార్థులు విజయదుందుభి

నవతెలంగాణ-చండూర్



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం వెలువరించిన పదవ తరగతి ఫలితాలలో గీతా విద్యాలయం చండూరు విద్యార్థులు మూడు 10 జిపిఏలు సాధించి చండూరు పట్టణంలో విజయదుందుభి మోగించి, మొదటి స్థానంలో నిలిచారు. కే. రేణుక ,ఆర్. దినేష్, ఎన్. రవితేజలు10 జి పి ఏ లు సాధించి విజయఢంకా మోగించారు. టీ .కీర్తన 9.8 జిపిఏ పి .బిందు. 9.5 జిపిఏ సాధించారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ప్రిన్సిపల్ పోలోజు నరసింహ చారి మాట్లాడుతూ ఇంతటి ఘనవిజయం సాధించిన విద్యార్థిని విద్యార్థులకు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు హృదయపూర్వక శుభాకాంక్షలు, ఇంతటి విజయంలో సహాయ సహకారాలు అందించిన విద్యార్థుల తల్లిదండ్రులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాములు, కిరణ్ , షౌకత్ అలీ, ఆంజనేయులు ,రాజు, శంకర్ ,ప్రదీప్ మరియు కళ్యాణ్‌లు పాల్గొన్నారు.

హృత్విక్ కుమార్‌కు అభినందనలు

నవతెలంగాణ-చండూరు



తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన పదవ తరగతి ఫలితాలలో గట్టుప్పల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివి 10/10 జిపిఏ చిలుకూరి రిత్విక్ కుమార్ సాధించారు. ఈ సందర్భంగా వారి తల్లిదండ్రులు నరేందర్ విజయలక్ష్మి దంపతులకు అభినందనలు తెలియజేస్తున్నామని బిఆర్ఎస్ గట్టుపల మండల పార్టీ కన్వీనర్ ఇడం కైలాసం తెలిపారు. అధ్యాపక బృందానికి ధన్యవాదములు తెలిపారు.

ధాన్యాన్ని దిగుమతి చేసుకోవాలి

నవతెలంగాణ-చిట్యాలటౌన్

వరి ధాన్యాన్ని దిగుమతి చేసుకోవాలని డీసీఎస్ఓ వెంకటేశ్వర్లు చిట్యాల రైస్ మిల్లర్స్‌ను ఆదేశించారు. బుధవారం చిట్యాలలోని బీఆర్ ఫంక్షన్ హాల్‌లో మిల్లర్లతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీఎస్ఓ మాట్లాడారు. జిల్లాలో ఉన్న రైస్ మిల్లర్లు 100శాతం టార్గెట్ అయిపోయినప్పటికీ కూడా 150 శాతం వరి దిగుమతిని చేసుకోవాలని కోరారు. అదేవిధంగా పీపీసీ సెంటర్ ఇన్‌చార్జిలు తక్కువగా ఉన్న మిల్లులకు కొనుగోలు చేసిన వరి ధాన్యాన్ని తరలించాలన్నారు. ఏపీఎంస్, సూపర్వైజర్లు ఆఫీసర్లు విధిగా సెంటర్లు విసిట్ చేయాలని చెప్పారు. ఈ సమావేశంలో మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

విధులకు గైహాజరైన జేపీఎస్‌లు

నవతెలంగాణ-మర్రిగూడ

గత కొన్ని రోజులుగా తమ డిమాండ్లను పరిష్కరించాలంటూ మర్రిగూడ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఎదురుగా మండల పరిధిలోని 11 మంది జూనియర్ పంచాయతీ కార్యదర్శులు నిరవధిక సమ్మెలో పాల్గొంటున్నారు. మంగళవారం ప్రభుత్వ ఆదేశానుసారం నలుగురు జూనియర్ పంచాయతీ కార్యదర్శులు విధులలో చేరారని, బుధవారం మళ్లీ ఆ నలుగురు పంచాయతీ కార్యదర్శులు విధులకు గైహాజరై సమ్మెలో పాల్గొన్నట్లు ఎంపీడీవో జే. వెంకటేశ్వర్‌రావు ఒక ప్రకటనలో తెలియజేశారు.

శుభకార్యంలో పాల్గొన్న రాజగోపాల్‌రెడ్డి

నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ మండల కేంద్రంలోని భారతి గార్డెన్‌లో బుధవారం జరిగిన బీజేపీ మాజీ మండల అధ్యక్షులు పిట్టల శ్రీనివాస్ ముదిరాజ్ కుమారుల ధోతి ఫంక్షన్ కార్యక్రమానికి మునుగోడు మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ప్రత్యేక అతిథిగా హాజరై చిన్నారుల ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రాందాస్ శ్రీనివాస్, జమ్ముల వెంకటయ్య, మాజీ జెడ్పీటీసీ మేతరి యాదయ్య, మాజీ ఎంపీటీసీ వెంకటంపేట బాలయ్య, గ్యార లింగస్వామి, జిల్లా కిషోర్, తదితరులు పాల్గొన్నారు.



అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు శుభాకాంక్షలు

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నందికొండ మున్సిపాలిటీ పరిధిలో ఇటీవల పదవ తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు నందికొండ 3వ వార్డు కౌన్సిలర్ శిరీష మోహన్ నాయక్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఇదే రకంగా కష్టపడుతూ జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని గొప్ప గొప్ప ఉద్యోగాలు చేయాలని సూచించారు.ముఖ్యంగా ఫెయిల్ అయిన విద్యార్థిని విద్యార్థులు ఆధైర్యపడవద్దని,జీవితంలో గెలుపోటములను సహజమని క్షణికావేశంలో తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దని మిమ్మల్ని కన్నా తల్లిదండ్రులను బాధ పెట్టొద్దని,ఒక నెల రోజుల్లో మళ్లీ ఎగ్జామ్స్ ఉంటాయని సూచించారు.

సన్‌షైన్ విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-చండూర్



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం వెలువరించిన పదవ తరగతి ఫలితాలలో సన్‌షైన్ విద్యార్థులు బి.నవ్య శ్రీ , ఆర్.సాయిచందనలు 10 జి పి ఏ లు సాధించి విద్యార్థులు ప్రతిభ కనపరిచారు. బుధవారం ఆ స్కూల్లో కరస్పాండెంట్ కోడి వెంకన్న, జ్ఞాపిక అందించి, శాలువతో సన్మానించి, అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సుష్మ, స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

పది ఫలితాల్లో జడ్పీ విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-కొండమల్లేపల్లి





బుధవారం వెలువడినటువంటి పదవ తరగతి పరీక్ష ఫలితాలలో కొండమల్లేపల్లి పట్టణంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలకు చెందినటువంటి విద్యార్థులు ముంగల శృతి 9.8 జిపి, గిరి ప్రణతి 9.7 జీపీలు సాధించి పాఠశాలకు మంచి గుర్తింపు తీసుకువచ్చారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంద సత్యనారాయణ తోటి ఉపాధ్యాయులు విద్యార్థులను సన్మానించి స్వీట్లు తినిపించారు ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు మాట్లాడుతూ పాఠశాలలో మొత్తం 236 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 188 మంది విద్యార్థులు పాస్ కాగా 48 మంది విద్యార్థులు ఫెయిల్ అయినట్లు వారు తెలిపారు.

ప్రతిభ కనబరిచిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

నవతెలంగాణ-మిర్యాలగూడ

పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. మిర్యాలగూడ పట్టణం, మండలంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు మొత్తం 2509 మంది పరిషత్ హాజరు కాగా,2416 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని ఎంఈఓ బాలాజీ నాయక్ తెలిపారు. ఇందులో 36 మంది విద్యార్థులు 10 జీపిఎస్ సాధించారని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన గుణాత్మక విద్య అందుతుందని ప్రభుత్వ పాఠశాలలో చదివి ఉన్నత స్థానాలు ఎదగాలని కోరారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఆయన అభినందించారు.

ట్రాక్టర్ డ్రైవర్‌కు ఆర్థిక సాయం

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండలం వెలిమినేడు గ్రామానికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ మంకాల నరేష్‌కు ట్రాక్టర్ యూనియన్ తరపున బుధవారం వారి కుటుంబానికి తమ వంతు సహాయంగా 82 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. నరేశ్ ఇటీవల సర్జరీ చేయించు కోగా ఈ సహాయం అందించారు. కార్యక్రమంలో ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షుడు బుట్టి పురుషోత్తం, కార్యదర్శి కాటం సత్తయ్య, కూరకుల కృష్ణ, కూరకుల శివ, దాసరి రాజు, కూరకుల అనిల్ పాల్గొన్నారు.



రక్తదానం చేయడి
మరొకరి ప్రాణాన్ని కాపాడండి

నవతెలంగాణ-హలియా

రక్తదానం చేయడం వల్ల మరొక ప్రాణాన్ని కాపాడమే అని ఎమ్ఎన్ఆర్ ఫౌండేషన్ చైర్మెన్ మందా నరేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయన జన్మదిన పురస్కరించుకొని స్థానిక బస్టాండ్ వద్ద ఏర్పాటుచేసిన రత్న శిబిరాన్ని ఆయన సందర్శించి మాట్లాడారు. తన జన్మదిన సందర్భంగా రక్తదానం చేసిన ప్రతి ఒక్క మిత్రునికి నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం రివర్ హాస్పిటల్ డైరెక్టర్ ఎమ్మెన్నార్ ఫౌండేషన్ లోగోను ఆవిష్కరించారు. మంద నర్సిరెడ్డి నరేందర్‌రెడ్డికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెన్నార్ ఫౌండేషన్ సేవలు ముందు ముందు ఇంకా విస్తరించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాజేష్, దేవేందర్, హరి, నర్సి, చందు, వీరు, మల్లీ, మధు, ఆనంద్ , అరవింద్, రాజేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

బస్‌పాస్‌లు పంపిణీ

నవతెలంగాణ-పెద్దవూర

మండలంలోని గర్నెకుంట గ్రామ పంచాయతీ కార్యాలయంలో బుధవారం సర్పంచ్ నడ్డి ఆహల్యామ్మ రామంజనేయులు గ్రామంలోని 25 మంది వికలాంగులకు రాయితీ బస్ పాస్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం వికలాంగుల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు ప్రవేశ పెట్టిందని, వికలాంగులు ఆ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ డిపో అధికారి సింహాద్రి, ఉప సర్పంచ్ నాగేశ్వర్‌రావు, మాజీ సర్పంచ్ నడ్డి లక్ష్మయ్య, వికలాంగులు పాల్గొన్నారు.

రోగులకు మెరుగైన వైద్యం అందించాలి

- రేడియో డయాగ్నస్టిక్ హబ్ ప్రారంభోత్సవంలో

ఎమ్మెల్యే కంచర్ల

నవతెలంగాణ-నల్లగొండ



ప్రభుత్వాస్పత్రిలో కార్పొరేట్ దీటుగా రోగులకు మెరుగైన వైద్యం అందించాలని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం కేంద్ర ప్రభుత్వాస్పత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన తెలంగాణ రేడియో డయాగ్నస్టిక్ హబ్‌ను ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. ఈ సెంటర్‌లో మహిళలకు సంబంధించిన రొమ్ము క్యాన్సర్ పరీక్షలు, గుండె, అన్ని రకాల రక్త పరీక్షలు, ఎక్రే పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. ఆరోగ్యవంతమైన మహిళలుగా తీర్చిదిద్దడమే కేసీఆర్ లక్ష్యం అన్నారు. ఈ పరీక్షలను జిల్లా వాసులు సద్వినియోగపర్చుకోవాలని సూచించారు. ఆసుపత్రిలో రోగులు నిలబడి ఇబ్బంది పడకుండా కుర్చీలను ఏర్పాటు చేయాలని ఆస్పత్రి సిబ్బందికి సూచించారు. ఎండాకాలం దృష్ట్యా రోగులకు త్రాగునీరు సౌకర్యం కల్పించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ మందడి సైదిరెడ్డి, డీఎంహెచ్ఓ కొండలరావు, ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ లచ్చునాయక్, మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ శాంతి కుమారి, నాయకులు సంధినేని జనార్దన్‌రావు, బకరం వెంకన్న, కటికం సత్తయ్యగౌడ్ పాల్గొన్నారు. అనంతరం బీఆర్ఎస్‌కేవీ రాష్ట్ర నాయకులు మాంద్ర వెంకన్న జన్మదిన వేడుకలు ఆస్పత్రి సిబ్బంది నడుమ ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆస్పత్రి సూపరింటెండెంట్ లచ్చు నాయక్ డిఎంహెచ్వో కొండలరావు, సిబ్బంది శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

ఆస్పత్రి సిబ్బందిపై వైస్ చైర్మెన్ మండిపాటు

తెలంగాణ రేడియో డయాగ్నస్టిక్ అబ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి మున్సిపల్ వైస్ చైర్మెన్ అబ్బ గొని రమేష్‌గౌడ్, స్థానిక కౌన్సిలర్‌కు ఆస్పత్రి సిబ్బంది సమాచారం ఇవ్వకుండా ప్రారంభోత్సవం చేయడంపై ఆస్పత్రి సిబ్బందిపై వైస్ చైర్మెన్ మండిపడ్డారు. ఆస్పత్రిలో ప్రభుత్వానికి సంబంధించిన ఏ కార్యక్రమానికైనా తమను ఆహ్వానించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంపై కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు.

తూతూ మంత్రంగా భవనం నిర్మాణం

సదర్ కాంట్రాక్టర్ బిల్లు కోసమే అన్ని పరికరాలు బిగించకుండానే భవనాన్ని తూతూ మంత్రంగా ఏర్పాటు చేసి ప్రారంభించారు. ఈ సెంటర్‌లో కేవలం రొమ్ము క్యాన్సర్, ఎక్రే, బిగించి ఇంకా సిటీ స్కాన్, గుండెకు సంబంధించిన పరీక్షల పరికరాలు లేకుండానే హడావుడిగా కాంట్రాక్టర్‌కు మేలు చేయడం కోసమే ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ విషయంపై ఎమ్మెల్యే అన్ని పరికరాలు బిగించిన తర్వాత మంత్రి చేత ప్రారంభిస్తే బాగుండేదని, ఇంత హడావుడి ఎందుకు అని కాంట్రాక్టర్, వైద్య ఆరోగ్య సిబ్బందిపై మండిపడ్డారు.

100శాతం ఉత్తీర్ణత
సాధించిన అభ్యాస్ స్కూల్

నవతెలంగాణ-మిర్యాలగూడ

పదో తరగతి పరీక్ష ఫలితాల్లో అభ్యాస్ టెక్నో స్కూల్ 100శాతం ఉత్తీర్ణత సాధించింది. పాఠశాలకు చెందిన కే.అనన్యరెడ్డి 10 జీపీఏ సాధించగా 9.8 జీపీఏ ఆరుగురు, 9.7 జీపీఏ 16 మంది, 9.5 జీపీఏ 21 మంది సాధించారు. మొత్తం 160 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 160 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ వంగాల నిరంజన్‌రెడ్డి బుధవారం తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఆయన అభినందించారు.

అత్యుత్తమ ఫలితాలు
సాధించిన మైనార్టీ గురుకుల పాఠశాల

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ మైనారిటీ బాలికల గురుకుల పాఠశాలలో 10 వ తరగతి ఫలితాలలో 100 శాతం ఉత్తీర్ణత సాధించినట్టు ప్రిన్సిపాల్ అరుణకుమారి తెలిపారు. బుధవారం 10వ తరగతి రిజల్ట్ విడుదల సందర్భంగా స్థానికంగా మాట్లాడారు. పాఠశాలకు చెందిన మొత్తం 63 మంది విద్యార్థినులు పరీక్షకు హాజరు కాగా 63 మంది ఉత్తీర్ణత సాధించారని పేర్కొన్నారు. ఇందకుగాను పాటశాల అధ్యాపకులకు అభినందించారు. మొదటి నుండి మిర్యాలగూడ మైనారిటీ గురుకుల పాఠశాల రాష్ట్ర స్థాయిలో ముందజలో ఉండడం మిర్యాలగూడకు గర్వ కారణం అన్నారు. మైనార్టీ గురుకుల పాఠశాల అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందకుగాను బీఆర్ఎస్ మైనార్టీ సెల్ సీనియర్ నాయకులు ఎండీ.పహీముద్దీన్, ఎండీ.హాబీబ్ హర్ష వ్యక్తం చేశారు.



కృష్ణవేణి విద్యార్థులు ప్రతిభ

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

బుధవారం వెలువడినటువంటి పదవ తరగతి పరీక్ష ఫలితాలలో కొండమల్లేపల్లి పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ పాఠశాలకు చెందినటువంటి విద్యార్థులు పి హారిక, ఆర్ హర్షవర్ధన్లు 10/10 జీపీలు సాధించి పట్టణంలోని ప్రథమ స్థానంలో నిలిచారు ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కట్ట వెంకటరెడ్డి ప్రిన్సిపల్ దామోదర్ రెడ్డి పిల్లలతల్లిదండ్రులు విద్యార్థులను శాలువాతో సన్మానించి స్వీట్లు తినిపించి అభినందనలు తెలిపారు.

గురుకుల ఉపాధ్యాయ ఉద్యోగాలకు ఉచిత శిక్షణ

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

తెలంగాణ బీసీ స్టడీ సర్కిల్, నల్లగొండ ఆధ్వర్యంలో ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన నిరుద్యోగ అభ్యర్థులకు, గురుకుల ఉపాధ్యాయులు (టీచర్లు), ఉద్యోగాలకు పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ కోసం దరఖాస్తు చేసుకోవాలని బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ కే.విజయ్‌కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు studycircle.cgg.gov.in/tsbcw లేదా tsbc-studycircle.cgg.gov.in వెబ్‌సైట్‌లో ఈ నెల 12 నుండి 25 వ తేదీ వరకు దరఖాస్తు చేసుకో వచ్చని పేర్కొన్నారు. ఇతర వివరాలకు టీఎస్ బీసీ స్టడీ సర్కిల్, నల్లగొండ లేదా 08682-220007 నందు సంప్రదించ వచ్చని తెలిపారు.

గీత కార్పొరేషన్ చైర్మన్‌ను కలిసిన సంజయ్ దాస్

నవతెలంగాణ-చిట్యాలటౌన్



హైదరాబాద్ లో తెలంగాణ రాష్ట్ర కల్లు గీత పారిశ్రామిక సహకార సంస్థ కార్పోరేషన్ ఛైర్మెన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన పల్లె రవి కూమార్‌గౌడ్‌ని బుధవారం బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కూనూరు సంజయ్‌దాస్ గౌడ్ కలిసి హార్దిక శభాకాంక్షలు తెలిపారు. చిట్యాల మండలం ఎక్సైజ్ పరిధిని చండూరు డివిజన్ నుండి నల్లగొండ డివిజన్‌కు మార్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు మరగొని ఆంజనేయులుగౌడ్, అనంత రాజశేఖర్‌గౌడ్ తదితరులు పాల్గన్నారు.

దరఖాస్తులకు ఆహ్వానం

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

కార్పొరేట్ కళాశాలలో ప్రవేశాల కోసం జిల్లాలోని అర్హత గల కళాశాలలు ఈనెల 15వ తేదీ సాయంత్రం 5 గంటలలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకొని హార్డ్ కాపీని కార్యాలయంలో అందజేయాలని సాంఘిక సంక్షేమ శాఖ డీడీ సల్మా భాను బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రెసిడెన్షియల్ వసతి కలిగి, ఉన్నత విద్యా బోధనలు, పోటీపరీక్షలలో ఎక్కువ సంఖ్యలో ఉత్తీర్ణత శాతం కలిగి ఉన్న కళాశాలలు సంబంధిత ఈపాస్ వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ఎంపికైన కళాశాలలకు కార్పొరేట్ కళాశాలల పథకం కింద ప్రవేశం పొందిన విద్యార్థులకు సంబంధించి కళాశాలలకు ప్రభుత్వం నిర్ణయించిన 35 వేల రూపాయలు, దానితోపాటు ప్యాకెట్ మనీ కింద రూ.3 వేలు చెల్లించనున్నట్టు తెలిపారు.

పదవ తరగతిలో
72శాతం ఉత్తీర్ణత

నవతెలంగాణ-మర్రిగూడ

తెలంగాణ రాష్ట్రంలో బుధవారం విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో మర్రిగూడ మండలంలోని 11 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 72.43శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు మండల విద్యాశాఖ అధికారి గురువారావు ఒక ప్రకటనలో తెలియజేశారు.మొత్తం 359 మంది విద్యార్థులు పరీక్షలు హాజరయ్యారని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా 9.7 జిపిఏ తో మండల మొదటి ర్యాంకు సాధించిన మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలకు చెందిన సిహెచ్ ప్రవళిక, ఎం, శ్రావ్య 9.5 జిపిఏతో రెండవ ర్యాంకు సాధించిన అదే పాఠశాలకు చెందిన ఆర్. మహేష్ బాబును,పాఠశాల ప్రిన్సిపల్ శివ స్వరూపరాణిని ఆయన అభినందించారు.

మొక్కలు నాటేందుకు స్థలాలను గుర్తించాలి

- 200 మందికి ఉపాధి పని కల్పించాలి
- పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలి
- జిల్లా కలెక్టం వినయ్ కృష్ణారెడ్డి

నవతెలంగాణ- నల్లగొండ కలెక్టరేట్

హరితహారం కార్యక్రమం లో ప్లాంటేషన్ చేయుటకు స్థలాలు గుర్తించి సిద్ధంగా ఉండాలని,ఇరిగేషన్ భూములు గుర్తించాలని జిల్లా కలెక్టర్ టి.వినయ్ క్రిష్ణా రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి ఇరిగేషన్ శాఖ ఇంజనీరింగ్ అధికారులు,ఎం.పి.డి. ఓ.లు,ఎం.పి. ఓ.లు,తహశీల్దార్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి హరిత హరం ప్లాంటేషన్, పల్లె ప్రగతి పనులు, ఈ.జి.యస్ లేబర్ సమీకరణ,నర్సరీ ల మొక్కల పెంపకం, తదితర అంశాలు సమీక్షించి ఆదేశాలు జారీ చేశారు. హరిత హరం కార్యక్రమం లో ప్రస్తుత సంవత్సరంలో నీటిపారుద ల శాఖ పరిధిలో అధిక శ్రద్ధ వహించి లక్ష్యాలు నెరవేర్చాలని కలెక్టర్ సూచించారు. హరితహారంలో భాగంగా ఇరిగేషన్ భూముల్లో మొక్కలు నాటేందుకు(సంపద వనాలు) వీలుగా మండలాలు, గ్రామాల్లోని భూములు అన్ని క్లియర్ గా ఉండాలని, ఎంపీడీవో, తహసిల్దార్, నీటిపారుదల శాఖ అధికారులు సంయుక్తంగా క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి జిల్లాలో నీటి ప్రాజెక్టులు, కాల్వల క్రింద సేకరించిన భూమి ప్రభుత్వ స్వాధీనంలో ఉన్న భూములు గుర్తించాలని అన్నారు. మండలాల వారీగా సంభందిత భూములను ఇరిగేషన్ అధికారులు,ఎంపీడీఓ, తహశీల్దార్లు కలిసి సంయుక్తంగా సర్వే చేసి హరితహారం ప్లాంటేషన్ చేయుటకు భూముల ఖచ్చితమైన వివరాలను అందించాలని అన్నారు. ఉపాధి హామీ పనుల

నిర్వహణ సమయంలో జాగ్రత్తలు పాటించా లని, ఉదయం, సాయంత్రం అధిక పనులు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని, గ్రామాలలో అధిక సంఖ్యలో ప్రజలకు ఉపాధి కల్పించాలని కలెక్టర్ తెలిపారు. ఉపాధి హామీ క్రింద మంజూరు చేసిన పనులు పురోగతి పకడ్బందీగా ఉండాలని, నిర్దేశించుకున్న లక్ష్యాలను సకాలంలో పూర్తి చేసే విధంగా పటిష్ట ప్రణాళికతో ముందుకు సాగాలని కలెక్టర్ సూచించారు. ప్రతి రోజు జి.పి.లో సరాసరి 200 మంది లేబర్ కు పని కల్పించాలని,272 వేతనం వచ్చేలా పనులు కల్పించాలని అన్నారు.గ్రామాల్లో ఇంకా పెండింగ్ లో నున్న స్మశాన వాటికలు,కంపోస్ట్ షెడ్ నిర్మాణం లు పూర్తి చేయాలని అన్నారు.నర్సరీ లల్లో మొక్కలు హరిత హరం కు లక్ష్యం మేరకు నిర్వహణ చేసి సిద్ధం చేయాలని అన్నారు. ఈ వి. సి.లో డి.పి. ఓ విష్ణు వర్ధన్, జిల్లా ఇరిగేషన్ అధికారి ప్రభు కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.



అవినీతికి పాల్పడిన ఎమ్మెల్యేల పేర్లలను బయటపెట్టాలి

నవతెలంగాణలి-నల్గొండ కలెక్టరేట్

తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశపెట్టిన దళిత బంధు పథకంలో అవినీతికి పాల్పడిన ఎమ్మెల్యేల పేర్లను ముఖ్యమంత్రి కేసీఆర్ వెంటనే బయటపెట్టాలని మహాజన సోషలిస్ట్ పార్టీ నల్లగొండ జిల్లా ఇంచార్జ్ అడెపు నాగార్జున మాదిగ డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఎంఎస్పి, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో బుధవారం నల్లగొండ నియోజక వర్గ మహాజన సోషలిస్ట్ పార్టీ ఇన్చార్జి బకరం శ్రీనివాస్ మాదిగ అధ్యక్షతన నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దళితుల అభివృద్ధి కోసం ఎన్నో పథకాలను ప్రవేశ పెడుతున్నాం అని అవినీతి చేస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించబోమని సీఎం కేసీఆర్ చెప్పిన విషయంలో పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. అవినీతి ఎమ్మెల్యేలను అరెస్టు చేయాలని, లేనిపక్షంలో మహాజన నేత మందకృష్ణ మాదిగ నాయకత్వంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని కేసీఆర్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జ్ బోడ సునీల్ మాదిగ, ఎం ఎస్ పి నకిరేకల్ నియోజకవర్గ ఇన్చార్జ్ మేడి శంకర్ మాదిగ, జిల్లా కో-కన్వీనర్ ఇరిగి శ్రీశైలం మాదిగ, ఎం ఎస్ పి మునుగోడు నియోజకవర్గ ఇంచార్జీ కొమిరె స్వామి మాదిగ, నాగార్జున సాగర్ నియోజకవర్గ ఇంచార్జీ మడుపు శ్రీనివాస్ మాదిగ, నల్లగొండ మండల ఇంచార్జీ బొజ్జ దేవయ్య మాదిగ, ఎంఎంఎస్ నల్లగొండ జిల్లా అధ్యక్షురాలు కురుపాటి కములమ్మ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

విద్యుద్ఘాతంతో ఆవు, ఎద్దు మృతి

నవతెలంగాణ -తిరుమలగిరి సాగర్



విద్యుత్ ఘాతంలో ఆవు ,ఎద్దు మృతి చెందిన ఘటన తిరుమలగిరి సాగర్ మండలంలోని గరకనేట్టు తండాలో చోటుచేసుకుంది. గ్రామస్తులు, పశువుల యజమానులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని గరకనెట్టు తండా గ్రామ శివారులోని వ్యవసాయ క్షేత్రంలోని ట్రాన్స్‌ఫార్మర్ వద్ద మేత మేస్తూవుండగా సపవత్ బుజ్జి అనే మహిళ రైతుకు చెందిన ఆవు విద్యుదా ఘాతానికి గురై గత 7వ తేదీ ఆదివారం మృతిచెందింది. అదేవిధంగా 9వ తేదీన మంగళవారం అదే గ్రామంలో నెలకొల్పిన ట్రాన్స్‌ఫార్మర్ వద్ద సపావత్ బిచ్య అనే రైతుకు చెందిన ఎద్దు మేత మేస్తుం డగా విద్యుత్ ఘాతానికి గురై అక్కడికక్కడే మృతిచెందింది. మూడు రోజుల వ్యవధిలో రెండు పశువులు ఆవు,ఎద్దు చనిపోవడంతో వాటి యజమానులు ఆవేదనకు గురైయ్యారు. ఈ ప్రమాదాలు జరుగ కుండా విద్యుత్ అధికారులు ట్రాన్స్ఫార్మర్ల వద్ద తగు చర్యలు తీసుకోవాలని బాధితులు బుజ్జి,బిచ్య తెలిపారు.ఆవు విలువ 60వేలు,ఎద్దు విలువ రూ.50 వేలు ఉంటుందని ప్రభుత్వం తమను ఆదుకోవాలని కోరారు.



చేనేత జోలిశాఖ సహాయ సంచాలకులు ఆకస్మిక పర్యవేక్షణ

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండల పరిధిలోని అమ్మానబోల్, పల్లె పహాడ్ బాజకుంట నెమ్మని బి వెల్లంల, నార్కట్‌పల్లి గ్రామాలలో నల్లగొండ చేనేత జోలి శాఖ సహాయ సంచాలకులు బుధవారం పర్యటించి చేనేత మగ్గాలా పర్యవేక్షణ , టెంపరరీ గా ఉన్న జియో టాగ్ నెంబర్స్‌కు పర్మెంట్ నెంబర్ ఇచ్చుటకు తనిఖీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మికులు జాతీయ చేనేత ఐక్య వేదిక నల్గొండ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పోచం వెంకటేశ్వర్లు , రాపోలు వెంకటేశ్వర్లు వనం మారకొండయ్య, దేవాలపల్లి మల్లేశం ఏలే సోమనాథం సంగిశెట్టి శ్రీనివాస్ వనం రమేష్ దేవాలపల్లి సాయి పాల్గొన్నారు.



అభివృద్ధిలో తెలంగాణ ఆదర్శం

- జడ్పీ చైర్మెన్ నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే లింగయ్య

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

సంక్షేమ పథకాలు అమలులో, గ్రామాల అభివృద్ధిలో దేశానికి తెలంగాణ ప్రభుత్వం ఆదర్శమని జెడ్పీ చైర్మెన్ బండ నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని శేరిబాయిగూడెం, కొండపాకగూడెం, చిన్న నారాయణపురం గ్రామాల్లో సుమారు రూ.1 కోటి రూపాయలతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు వారు శంకుస్థాపన చేసి మాట్లాడారు. దేశానికే ఆదర్శంగా రాష్ట్రంలో గ్రామాల అభివృద్ధి జరుగుతున్నదన్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ఉత్తమ గ్రామ పంచాయతీల అవార్డుల్లో 38 శాతం తెలంగాణకు దక్కడమే నిదర్శనమన్నారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలో చేపట్టిన పల్లె ప్రగతి, పట్టణ ప్రగతితో గ్రామాలు, పట్టణాలు రూపురేఖలే మారిపోయాయన్నారు. మిషన్ భగీరథతో తాగునీటి ఇబ్బందులు తొలిగిపోయాయన్నారు. 24 గంటల పాటు నాణ్యమైన కరెంటును అందిస్తూ వ్యవసాయానికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మెన్ రెగట్టే మల్లిఖార్జున్‌రెడ్డి, ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు బైరెడ్డి కరుణాకర్‌రెడ్డి, ఎంపీటీసీ మేకల రాజిరెడ్డి, సర్పంచులు అలుగుబెల్లి ఇందిర సత్తిరెడ్డి, మల్లేష్, కొత్త నర్సింహ, మేడి పుష్పలత శంకర్, గంట్ల నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-నల్లగొండ



నల్గొండ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి ఎస్ ఎల్ బి సి వద్ద శర వేగంతో నిర్మాణం జరుపుకుంటున్న మెడికల్ కళాశాల నిర్మాణ పనులు బుధవారం పర్యవేక్షించారు. 110 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న స్తున్న మెడికల్ కళాశాలను నిశితంగా పరిశీలించి పలు సూచనలు చేశారు . అనంతరం 36 కోట్ల వ్యయంతో. ప్రతిష్టాత్మంగా నిర్మిస్తున్న ప్రభుత్వ నాగార్జున కళాశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంజనీరింగ్ అధికారులకు పలు సూచనలు చేశారు. త్వరలో నల్గొండకు కేటీఆర్ పర్యటించబోతున్నందున నాణ్యతతో పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి,మాజీ కల్లు గీత కార్మిక అభివృద్ధి సంస్థ చైర్మన్ కటికం సత్తయ్య గౌడ్,మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ రాజేశ్వరి,సూపరిడెంట్ లచ్చు నాయక్, ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్ లు కౌన్సిలర్ ఖయ్యూమ్ బేగ్, బకరం వెంకన్న, పట్టణ పార్టీ కార్యదర్శి సంధినేని జనార్దన్ రావు, దొడ్డి రమేష్,తదితరులు పాల్గొన్నారు.



వరి ధాన్యాన్ని దిగుమతి చేసుకోవాలి

- అదనపు కలెక్టర్ భాస్కరరావు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

రైస్ మిల్లర్స్ 100శాతం టార్గెట్ అయిపోయినప్పటికీ కూడా 150 శాతం వరి దిగుమతిని చేసుకోవాలని మిల్లర్ని అదనపు కలెక్టర్ భాస్కరరావు ఆదేశించారు, బుధవారం మండల పరిధిలోని అక్కినపల్లి లోగల చెన్నకేశవ రైస్ మిల్లు తనిఖీ చేశారు. అనంతరం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో మిల్లర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. జిల్లాలో ప్రతిరోజు 200 నుంచి 800 లారీలు వరి ధాన్యం కొనుగోలు సెంటర్ ల నుంచి మిల్లర్లకి ఎగుమతి జరుగుతుందన్నారు, . 52362 రైతుల నుంచి 384913 ఎంటీ.ఎస్ వరి ధాన్యమును కొనుగోలు చేసినట్లు చెప్పారు. జిల్లాలో ఇప్పటివరకు తక్కువ, దించు కున్నటువంటి మిల్లర్లు అందరూ కూడా వరి ధాన్యమును దిగుమతి చేసుకోవాలని మిల్లర్ని ఆదేశించారు, అదేవిధంగా పిపిసి కేంద్రాల బాధ్యులు తక్కువగా ఉన్నటువంటి మిల్లులకు కొనుగోలు చేసినటువంటి వరి ధాన్యాన్ని తరలించవలసిందిగా ఆదేశించారు, జిల్లాలో వివిధ ఖాళీగా ఉన్న గోదామ్స్ గుర్తించి ధాన్యం నిలువ చేయుటకు గుర్తించినట్టు చెప్పారు. వర్షము వచ్చు సూచనలు ఉండటంవల్ల కొనుగోలు కేంద్రాల బాధ్యులు, రైతులకు కు వరి ధ్యానము తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరినారు.. ఏ పి. ఎం, సూపర్వైజర్లు ఆఫీసర్లు విధిగా సెంటర్లు విసిట్ చేయవలసిందిగా ఆదేశించినారు, ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పులి సైదులు గౌడ్, డిప్యూటీ తాసిల్దార్ మురళీమోహన్ గిర్దావర్, తరుణ్ మిల్లర్లు పాల్గొన్నారు.



ముగిసిన గడువు...

అధికారుల చర్యలపై సర్వత్ర ఆసక్తి

నవతెలంగాణ-చండూర్

స్థానిక మున్సిపల్ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముందు అక్రమంగా విగ్రహాల ఏర్పాటు చేయడంపై కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో ప్రజల్లో మున్సిపల్ అధికారులు ఈనెల మూడవ తేదీన నోటీసులు జారీ చేశారు. నోటీసులు అందించినప్పటి నుండి ఏడు రోజులు ముగిసాయి. దీంతో గడువు ముగియడంతో అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారు అని సర్వత్ర ఆసక్తి నెలకొంది. చర్యలు తీసుకుంటే విగ్రహాలు తొలగిస్తారా లేదా అని చర్చించుకుంటున్నారు.